www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

మంగళవారం 13- 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 236 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం


Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## టెస్టులకు గుడ్‌బై..

రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ క్రికెటర్

Virat

ఇంగ్లాడ్ పర్యటనకు ముందు క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. స్టార్ క్రికెటర్, మాజీ సారథి విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికాడు. కెప్టెన్ రోహిత్ శర్మ బాటలోనే అతడు కూడా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగభరిత పోస్ట్ పెట్టాడు. తాను కూడా టెస్టుల నుంచి రిటైరవ్వాలను కుంటున్నట్లు ఇటీవల బీసీసీఐకి చెప్పిన కోహ్లీ.. తాజాగా దీనిపై అధికారిక ప్రకటన చేశాడు.





2

## విరాట్.. లక్షల మందికి స్ఫూర్తి

రిటైర్మెంట్‌పై తెలుగు రాష్ట్రాల సీఎంల స్పందన

టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వీడ్కోలు పలకడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆయన నాయకత్వ లక్షణాలు లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

-హైదరాబాద్, (నినాదం)



## నర్సుల సేవలు అనన్య సామాన్యం

### రోగుల పాలిట వారు మాతృమూర్తులు

### పలువురు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్





వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



- గుంటూరు, (నినాదం)

నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమా రుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు

➤ 2వ పేజిలో..

## విద్యుత్ చార్జీలు పెంచం

### జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

### పీక్ అవర్స్‌లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం



**అమరావతి, (నినాదం):** :రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండ పడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటా నికే తమకు టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి

➤ 2వ పేజిలో..

## పోలీసు విచారణకు హాజరైన తోపుదుర్తి

తోపుదుర్తి రెచ్చగొట్టినట్లు..

భద్రతా వైఫల్యంగా చూపేందుకు యత్నించినట్లు పోలీసుల విచారణలో నిర్ధరణ



**సీకేపల్లి, (నినాదం):** వైకాపా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి శ్రీసత్యసాయి జిల్లా సీకేపల్లి పీఎస్‌లో పోలీసుల విచారణకు హాజరయ్యారు. మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా పాపిరెడ్డిపల్లెలో జరిగిన హెలికాప్టర్ ఘటన కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారు. జగన్ పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆయన హెలికాప్టర్ దిగకముందే వైకాపా కార్యకర్తలు దూసుకొచ్చారు. ఈ ఘటనలో కొంత మంది ఆ పార్టీ కార్యకర్తలు రాళ్లదాడికి పాల్పడటంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. జగన్ భద్రతపై పోలీ సులు చేసిన సూచనలను మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి పాటించలేదు. హెలిప్యాడ్ వద్ద కార్యకర్తలను తోపుదుర్తి రెచ్చగొట్టినట్లు.. భద్రతా వైఫల్యంగా చూపేందుకు యత్నించినట్లు పోలీసుల విచారణలో నిర్ధరణ అయింది. దీంతో ఆయనపై కేసు నమోదైంది.

## పెళ్లి వాహనాన్ని ఢీకొన్న ట్రక్కు

### ప్రమాదంలో 13మంది దుర్మరణం

**రాయ్‌పూర్, (నినాదం):** ఛత్తీస్‌గఢ్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఈ ఘటనలో 13 మంది మృతి చెందగా.. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. రాయ్‌పూర్ బలోద బజార్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వస్తున్న ప్యాసింజర్ వాహనాన్ని అతి వేగంగా వస్తున్న ట్రక్కు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 9 మంది మహిళలు, నలుగురు చిన్నారులు మృతి చెందారు. ప్రమాదంలో 30 మంది గాయపడ్డారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు- రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మేద్ సింగ్ వెల్లడించారు. ఓ వివాహ వేడుకకు వెళ్లి చౌతియా ఛత్తీ నుంచి రాయ్‌పూర్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మేద్ సింగ్ తెలిపారు. కాగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు- సమాచారం.



## మా ఫైటర్ జెట్ స్వల్పంగా దెబ్బతింది

### భారత్ కూల్చివేతపై పాక్ స్పందన

ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించామని, ఆ దేశ అత్యాధునిక యుద్ధ విమానాలను నేలకూల్చామని భారత సైన్యం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పాకిస్థాన్ ఆర్మీ స్పందించింది. తమ ఫైటర్ జెట్ ఒకటి ధ్వంసమైన మాట వాస్తవమేనని అంగీకరించింది. అయితే, అది స్వల్పమేనని పేర్కొనడం గమనార్హం.

- ఇస్లామాబాద్

➤ 2వ పేజిలో..



## 10 పరీక్షల హాల్‌టికెట్లు విడుదల

**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ నెల 19 నుంచి 28వ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. రెగ్యులర్, ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి విద్యార్థుల హాల్‌టికెట్లు bse.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. మన మిత్ర ద్వారా వాట్సప్‌లోనూ హాల్‌టికెట్లు పొందొచ్చని అధికారులు సూచించారు.

## నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

### కాలేయ, కిడ్నీ వ్యాధులు గుర్తింపు

నకిలీ మద్యం తయారీకి జగన్ అనుమతి

నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్ యాదవ్



**విజయవాడ, (నినాదం):** మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యా రోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపిం చారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాం డ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకో ణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంత ర్జాతీయ నర్సుల దినోత్సవం సంద ర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిం చిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమో దైతే... 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధిం చిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు చెప్పారు.

2



## పాక్‌కు అనుకూల పోస్టులు..

2

హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం

## విద్యా వ్యవస్థలో 'మార్పు' రావాలి

- ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై 5గంటల సుదీర్ఘ చర్చ
- తల్లిదండ్రులు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల అభిప్రాయాల సేకరణ
- ప్రైవేట్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు ధీటుగా సర్కార్ బడులను మార్చాలి
- 'విద్యా రంగంలో సంస్కరణలు' మంత్రి వర్గ ఉప సంఘం భేటీలో మంత్రి శ్రీధర్ బాబు

### ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చి దిద్దడంపై మేధోమథనం

**హైదరాబాద్, (నినాదం)**గత పదేళ్లలో రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థ ముఖ చిత్రాన్ని మార్చాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, మాటల్లో కాదు చేతల్లో మార్పును చూపిస్తామని స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై తల్లిదండ్రులు, సంబంధింత యాజమాన్యాల అభిప్రాయాలు సేకరించామని, త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని వివరించారు. సోమవారం ఆయన అధ్యక్షతన 'విద్యా రంగంలో సంస్కరణలు' అనే అంశంపై నియమించిన మంత్రివర్గ ఉప సంఘం సచివాలయంలో తల్లిదండ్రులు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం, విద్యా శాఖాధికారులతో సుమారు అయిదు గంటల పాటు సుదీర్ఘంగా భేటీ అయ్యింది. ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై ప్రధానంగా చర్చించారు. అలాగే.. రాబోయే రోజుల్లో తెలంగాణ విద్యా వ్యవస్థ దేశంలోనే ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఉండేందుకు తీసుకోవాల్సిన కార్యాచరణపై మంత్రి వర్గ ఉప సంఘం చర్చించింది. ఇతర రాష్ట్రాల అధికారులు మన దగ్గరికొచ్చి అధ్యయనం చేసేలా మార్పు తీసుకరావాలని సంబంధిత యంత్రాంగానికి సూచించింది. ప్రైవేట్ ఇంటర్నేషనల్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి



దిద్దాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. సర్కార్ బడులపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంపొందించి, వాటికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఇక్కడి విద్యార్థులను చిన్నతనం నుంచే ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో నిపుణులు తీర్చి దిద్దేలా కరిక్యులమ్ లో మార్పులు చేస్తున్నామన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సర్కార్ బడుల్లో పని చేసే ఉపాధ్యాయులను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దేందుకు కావాల్సిన శిక్షణపై సమావేశంలో చర్చించామన్నారు. ఇప్పటికే డీఈవోలకు మూడ్రోజుల పాటు ప్రత్యేక క్యాంప్ నిర్వహించామని, సత్ఫలితాలొచ్చాయని ఈ సందర్భంగా అధికారులు వివరించారని తెలిపారు. డీఈవో, ఎంఈవోలు క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు నిర్వహించి లోపాలను సరి చేయాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ప్రైవేట్ విద్యా సంస్థలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత ముఖ్యమని, ఆ అంశంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతిలో గ్రేడింగ్ కొనసాగిస్తారా... మార్కులు ఇస్తారా.. లేదా ఈ ఏడాది మాదిరిగానే రెండింటిని కొనసాగిస్తారా అనే అంశంపై తల్లిదండ్రులు, విద్యార్థులకు ముందు నుంచే అవగాహన కల్పించాలని విద్యా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలిచ్చే విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్(ఆర్టీఈ)ను తప్పనిసరిగా అమలు చేస్తామని, ఇందుకోసం ఎంత బడ్జెట్ అయినా కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులకు మరింత పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో కామన్ డిటెన్షన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు ప్రారంభించామన్నారు. ఒకే రకమైన ఎగ్జామ్ ఫీజును కూడా రూపొందిస్తామన్నారు. 2025-26 నుంచి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా వేయి ప్లే స్కూల్స్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించబో తున్నట్లుగా చెప్పారు. ప్రైవేట్ సంస్థలను భాగస్వామ్యం చేసి సీఎస్ఆర్

➤ 2వ పేజిలో..

## ఊహించని దెబ్బ కొట్టాం..

### సైన్యానికి సెల్యూట్: ప్రధాని మోదీ

### 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ప్రధాని ప్రసం

ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. 'న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్'కు పాల్పడితే సహించేది లేదని పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు.

- న్యూఢిల్లీ, (నినాదం)

**సైన్యం సాహసం, పరాక్రమానికి సెల్యూట్**

"గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమానికి నా సెల్యూట్. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందే కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్ర దాడులపై ప్రతి హృదయమూ జ్వలించింది"



**బెంబేలెత్తిన పాక్.. చర్చలకు పరుగెత్తుకొచ్చింది..**

"పౌరులు, పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలిచాయి. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే 'ఆపరేషన్ సిందూర్'. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు

➤ 2వ పేజిలో..

నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

## నిమిషం ఆలస్యం అయినా...

### అనుమతి లేదు

➤ 2వ పేజిలో..



**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు.

02

## జూన్ నెలాఖరుకు ఎంసెట్ కౌన్సిలింగ్

# సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణ, మరమ్మతులకు ప్రాధాన్యం



## 344కోట్లతో తోణం టెండర్ల పిలుపు: మంత్రి నిమ్మల

**అమరావతి, (నినాదం):** సాగునీటి ప్రాజెక్టల నిర్వహణ, మరమ్మతు పనులను చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలని ఆదేశించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్‌కు ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తుల కోసం రూ. 344 కోట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు విడు దల చేశారని మంత్రి నిమ్మల తెలిపారు. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లను పిలవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని అన్నారు. సోమవారం ఓ అండ్ ఎం పనులపై ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామా నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ వెంకటేశ్వరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికా రులు హాజర య్యారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. సాగునీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పను లను, మే నెలాఖరుకు పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పనులను సకాలంలో పూర్తి చేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెం డెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని ఆదే శాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదల య్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్య వసర పనులు, నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి నిమ్మల నిర్దేశించారు.

# నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు**

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఎరేజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు-ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

వైసిపి శ్రేణలపై దాడులు తప్ప

# సాధించిందేమిటి?

**మాజీమంత్రి విడుదల రజనీపై పోలీసుల తీరు దారుణం**

**మండిపడ్డ మాజీ వైకాపా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**

**కాకినాడ, (నినాదం):** వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. మాజీ మంత్రి విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడ్డ ఆయన.. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండని, వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు. విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండి. వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై దృష్టి పెట్టండి. తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ పథకాలకు చరమగీతం పలికారు' అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తూర్పుగోదావరి జిల్లాలో మాట్లాడుతూ మండిపడ్డారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ శ్రేణులను అణిచివేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజ్యాంగాన్ని చూస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్సు కూడా ఆవేదన చెందుతుంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అరెస్టుల విషయంలో పోలీసులు తమనుతాము ప్రశ్నించుకోవాలి. మాజీమంత్రి విడదల రజనీ విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రానున్న ఎన్నికలలో వైసీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జక్కంపూడి రాజా పేర్కొన్నారు.

## నర్సుల సేవలు అనన్య సామాన్యం

చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

మా ఫైటర్ జెట్


# స్వల్పంగా దెబ్బతింది

పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరి.. తమ దేశ ఎయిర్‌ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన ఓ యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైందని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సాధించిన విజయాలను మన సైన్యం ఆదివారం వెల్లడించింది. పాక్ విమానాలను నేల కూల్చామని ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి తెలిపారు. అయితే, ఆ సంఖ్య ఎంత అన్నది ఆయన చెప్పలేదు. మన సరిహద్దు లోపలికి పాక్ యుద్ధవిమానాలను రాకుండా నిరోధించాం. కాబట్టి వాటి శకలాలు మా దగ్గర లేవు. కాకపోతే కచ్చితంగా కొన్ని విమానాలను కూల్చామని తెలిపారు.

భారత్-పాక్ ప్రత్యక్ష చర్చలకు

# మా మద్దతు : అమెరికా

**వాషింగ్టన్, (నినాదం):**



భారత్, పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమని ప్రకటించిన అమెరికా.. తాజాగా ఇరుదేశాల మధ్య ప్రత్యక్ష చర్చ లకు తాము మద్దతిస్తామని ప్రకటించింది. అమెరికా విదేశాం గశాఖ మంత్రి మార్కో రుబియో భారత్-పాక్ అంశంపై యూకే విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ లామీతో మాట్లాడారు. కాల్పుల విరమణ కొనసాగించడం, రెండు దేశాల మధ్య కమ్యూనికేషన్ మార్గాలను తెరిచి ఉంచడం ఎంతో ముఖ్యమని ఈ భేటీలో ఇరువురు నేతలు అభిప్రాయపడినట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ తెలిపారు. కాల్పుల విరమణ అనంతరం ఇరుదేశాలు ప్రత్యక్షంగా చర్చలు జరపడానికి అమెరికా సాయం చేస్తుందని మార్కో రుబియో ఈసందర్భంగా పునరుద్ఘా టిం చారు. ద్వైపాక్షిక సంబంధా లను బలోపేతం చేయ డానికి కొనసా గుతున్న ప్రయత్నా లను ప్రోత్సహి స్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా విదేశాంగశాఖ స్వాగతించింది. భారత్, పాక్ సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. భారత ప్రధాని నరేంద్రమోదీ, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్, పాక్ ప్రత్యక్ష చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియోలు కోరుకుంటున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది.

విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ పై

# స్పందించిన మాజీ సీఎం

**కడప, (నినాదం):** టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడం పై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ స్పందించారు. విరాట్ భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రశంసించారు. విరాట్ ఆట చూడటం ఎల్లప్పుడు ఆసక్తికరంగా ఉంటుందన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కోసం అతని దాహం సాటిలేనిదని కొనియాడారు. విరాట్ కోహ్లీ రికార్డులు మాటల కంటే బిగ్గరగా మాట్లాడతాయని అన్నారు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ భవిష్యత్తు ప్రయత్నంలో విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

## విద్యా వ్యవస్థలో 'మార్పు' రావాలి

నిధులతో వీటిని దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామన్నారు. ఇక్కడి కరిక్యులమ్, ట్రైనింగ్ మెటీరియల్ ను ఎస్ సీఈఆర్ టీ నిపుణుల భాగస్వామ్యంతో రూపొందించిందన్నారు. సమావేశంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ ఉన్నతాధికారులు యోగితా రాణా, దేవసేన, హరిత, నర్సింహా రెడ్డి, కృష్ణాదిత్య, ట్రస్మా ప్రతినిధులు ఎస్ఎన్ రెడ్డి, మధుసూదన్, హెచ్ఎస్పీఏ నుంచి వెంకట సాయినాథ్, ఇస్మా ప్రతినిధులు సునీల్ కుమార్, వైసీ చౌదరి, ముస్లిం మైనార్టీ అసోసియేషన్ నుంచి అన్వర్ అహ్మద్, క్రిస్టియన్ అసోసియేషన్ తరఫున బాలశౌరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు..

## బయటకు రావొద్దంటూ హెచ్చరిక

**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయాన్నే భానుడు ఉగ్రరూపం దాల్చుతు న్నాడు. ఈ క్రమంలో రోజురోజుకు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఓ వైపు మండుతున్న ఎండలు, మరోవైపు తీవ్ర వడగాలులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది మే నెలలో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయి అని APSDMA వెల్లడించింది.

ఈ తరుణంలో ఏపీలో 41°%C- 43.5°C% మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఏపీలోని పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. కాకాణిలో 43.7, ఇంకొల్లులో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు, 116 ప్రాంతాల్లో 41 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు APSDMA పేర్కొంది.

అల్లూరి సీతారామరాజు-11, అనకాపల్లి జిల్లా-8 మండలాల్లో తీవ్ర వడగాలులు(19), మరో 30 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రానున్న రెండు రోజులు అల్లూరి సీతారామరాజు-8, అనకాపల్లి-16, అనంతపురం-4, అన్నమయ్య-1, చిత్తూరు జిల్లా కుప్పం మండలాల్లో(30) వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. తీవ్రమైన ఎండ ప్రభావం, వడగాలుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు.

# నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు





గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముం దన్నారు. వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపు కుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇచ్చామని చెప్పారు. ప్రతీఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు.

ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు-కువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపా రు. న్యూరలాజికల్ సమస్యలు కూడా ఎక్కు వగా వచ్చాయని చెప్పారు. 2024లో మాత్రమే 7800 న్యూరలాజికల్ కేసులు పెరిగాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు..

**తిరుమల, (నినాదం):** తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఏపీ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, అలాగే ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర వేరువేరుగా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఇవాళ(సోమవారం) ఉదయం శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి నైవేద్య విరామ సమయంలో స్వామి ఆశీస్సులు అందుకున్న వీరికి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు స్వామి వారి శేష వస్త్రం తో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు .ఆలయం వెలుపలకు వచ్చిన మినిస్టర్ కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ.. ఏపీని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి స్వామి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని శ్రీవారిని పార్థించినట్టు ఏపీ ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. నిర్మాణానికి కావాల్సిన 60 వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చుకునే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇలా ఏపీని సస్యశ్యామలంగా నిలిపేందుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ తమ సహకారాన్ని అందించాలని, అందుకు స్వామి ఆశీస్సులు కూడా నిండుగా ఉండాలని కోరినట్లు మీడియాకు తెలిపారు.



# ఊహించని దెబ్బ కొట్టాం..

గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్తాన్ కాల్పుల విరమణ కోసం ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు"

పాక్ రక్షణ వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నం..

"రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి."భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు" ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా మన దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుంది. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసింది. సాంకేతిక యుద్ధంలో భారత్ పరిణతి, ఆయుధ సంపత్తిని ప్రదర్శించంది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో.. ఎంత శక్తిమంతమైనవో చాటింది" పాకిస్థాన్ బతికి బట్టకట్టాలనుకుంటే.. మోదీ సీరియస్ వార్నింగ్" ఈ యుగం యుద్ధాలది కాదు.. ఉగ్రవాదానిది అంతకన్నా కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకూ భారత్ వెనుకాడదు. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ ఉపేక్షించదు. పాక్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానుగా తుడిచిపెట్టాలి. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకాకలంలో ఉండవు. ఉగ్రవాదం, వాణిజ్యం రెండూ ఏకాకలంలో ఉండవు. ఉగ్రవాదం, నీటి పంపిణీ రెండూ ఏకాకలంలో ఉండవు" అని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ గట్టిగా హెచ్చరికలు పంపారు.

# పాక్‌కు అనుకూల పోస్టులు'.. హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం

**అమరావతి, (నినాదం):** పహల్గం ఉగ్రదాడి ఘటనను సీరియస్‌గా తీసుకున్న భారత్.. పాకిస్తాన్ ఉగ్రమూకల స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాక్ సైనికులు చేస్తున్న డ్రోన్స్, మిసైల్ దాడులను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంది. వాటిని ఎక్కడికక్కడ ధ్వంసం చేసి శిథిలాలను స్వాధీనం చేసుకుంది.

ఈ తరుణంలో వారం రోజులుగా భారత్%-%పాక్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు తీవ్ర స్థాయిలో కొనసాగాయి. ఇండియా%-%పాక్ ఉద్రిక్తత వేళ అన్ని రాష్ట్రాల్లో భారీగా రక్షణ ఏర్పాట్లు చేపట్టారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలపై తాజాగా హోం మంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో హోం మంత్రి మాట్లాడుతూ.. పహల్గామ్ సంఘటనకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేస్తున్న చర్యలను స్వాగతించాలని పిలుపునిచ్చారు. స్త్రీని శక్తిగా గౌరవించే దేశంలో స్త్రీ ఎదురుగా కిరాతకానికి పాల్పడ్డ ఉగ్రవాదులను అంతమొందించాలి అన్నారు. పాక్ కవ్వింపు చర్యలు తిప్పికొట్టడంలో భారత దళాలు చేస్తున్న ఎదురు దాడిని ఆమె ప్రశంసించారు. ఈ క్రమంలో సైనిక నిధికి తాను ఒక నెల జీతాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే.. పాకిస్తాన్ అనుకూల పోస్టులపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పాక్‌కు మద్దతుగా పోస్టులు పెడుతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. అలాంటి పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హోం మంత్రి అనిత హెచ్చరించారు. మత ఘర్షణలకు కొందరు ప్రయత్నిస్తున్నారని.. అలాంటి వారిపై దృష్టిసారిస్తున్నాం అని ఆమె వెల్లడించారు.

# పాక్, టిబెట్‌లలో భూకంపం

**పదికిలోమీటర్ లోతులో ప్రకంపనలు**

**ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడి**

**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్థాన్, టిబెట్లలో భారీ భూకంపం సంభవించింది. పాక్‌లో రెక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది. టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ విషయాన్ని వెల్లడించింది. పాక్‌లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావంతో మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. పాకిస్తాన్‌లో భూకంపం సంభవించిన విషయాన్ని ఎన్‌సీఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'సోమవారం మధ్యాధ్నం 1.26 గంటలకు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో గుర్తించడం జరిగిందని పేర్కొంది. ప్రపంచంలోనే తరచుగా భూకంపాలు సంభవించే దేశాలలో పాకిస్థాన్ కూడా ఒకటి. ఈ దేశంలోని చాలా ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తుంటాయి. చాలా శక్తివంతమైన భూకంపాలు సంభవించే అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ బౌగోళికంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య విస్తరించి ఉంది. యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున బలూచిస్తాన్, గిరిజన ప్రాంతాలు, ఖైబర్ ఫంఖ్తున్వా, గిల్గిట్-బాల్టిస్థాన్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఇక దక్షిణాసియాలని భారత్ ప్లేట్ వాయువ్య అంచున సింధ్, పంజాబ్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఈ రెండు టెక్టోనిక్ ప్లేట్స్ ఢీకొనడం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తున్నాయని ఎన్‌సీఎస్ అధికారులు వివరించారు.

# విరాట్ లక్షల మందికి స్ఫూర్తి..

**హైదరాబాద్, (నినాదం):** టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వీడ్కోలు పలకడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆయన నాయకత్వ లక్షణాలు లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అద్భుత అధ్యాయం ముగిసింది: చంద్రబాబు

టెస్టు క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌తో భారత క్రీడా చరిత్రలో ఓ అద్భుత అధ్యాయం ముగిసిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. క్రికెట్‌లో అతడి అభిరుచి, క్రమశిక్షణ చాలా మందిలో స్ఫూర్తిని నింపాయన్నారు. విరాట్ కోహ్లీ దేశానికే గర్వకారణమని, అతడి తదుపరి ప్రయాణం.. విజయపథంలో సాగాలని ఆకాంక్షించారు.

విరాట్ పేరు చరిత్రలో నిలిచిపోతుంది: రేవంత్ రెడ్డి

భారత క్రికెట్ చరిత్రలో 'విరాట్ కోహ్లీ' ఒక గొప్ప పేరుగా నిలిచిపోతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అద్భుతమైన క్రీడా వారసత్వాన్ని కొనసాగించాడని ప్రశంసించారు. అనేక రికార్డులు సృష్టించి, అత్యంత క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. టెస్టు క్రికెట్ నుంచి వైదొలగుతున్నందున.. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఇటు సిట్.. అటు ఈడీ.. వైసీపీకి పోటు మీద పోటు: మంత్రి అనగాని ప్రసాద్



**అమరావతి, (నినాదం):** ఇటు సిట్.. అటు ఈడీ.. వైసీపీకి పోటు మీద పోటు పడుతోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అలాగే మనీ లాండరింగ్ కేసు కూడా నమోదైందని ఎద్దేవా చేశారు. అంతేకాదు నిందితుల వివరాలు ఇవ్వాలని సిట్‌కు ఈడీ లేఖ రాసిందని కూడా ఆయన గుర్తు చేశారు. ఇక డొంక కదలడమే మిగిలి ఉందని వ్యాఖ్యానించారు. మద్యం కేసులో రూ. 3200 కోట్లు చేతులు మారాయి కాబట్టి మనీలాండరింగ్ కింద కేసు నమోదు అయిందని మంత్రి అనగాని తెలిపారు.

## విద్యుత్ చార్జీలు పెంచం



రవికుమార్ చెప్పుకొచ్చారు. విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ'విద్యుత్ చార్జీలు పెంచలేదు, పెంచబోము. కూటమి ప్రభుత్వం, సీఎం కట్టుబడి ఉన్నాం. యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారు. పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారు. వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే మాకు టైం సరిపోతుంది. విద్యుత్ శాఖను జగన్ దుర్వినియోగం చేశారు. యాక్సిస్ ఎనర్జీకి 5.12రూపాయలకు పీపీ చేశారు. మేం ఆనిర్ణ యాన్ని వెనక్కు తీసుకుని 4.60 రూపాయలకు పీక్‌అవర్స్‌లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేశాం.జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను తమ ఆదాయ వనరుగా మార్చు కుంది. మేం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. రాయ లసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం. రెనేబుల్ ఎనర్జీలో దేశంలో రాయలసీమ ప్రాంతం అనుకూలం. తప్పుచేసిన వారికి రెడ్‌బుక్ వర్తిస్తుంది.అవసరం లేకుండా ఈ ప్రభు త్వం వారిని ఇబ్బంది పెట్టదు. గతంలో తప్పులు చేసి, అవసరం లేని పనులు చేశారో వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని హెచ్చరించారు.

## జూన్ నెలాఖరుకు ఎంసెట్ కౌన్సిలింగ్

**హైదరాబాద్, (నినాదం):**: రాష్ట్రంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ జూన్ నెలాఖరు లేదా జులై మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వెల్లడవుతాయి. ఆ వెంటనే ఐఐటీ-లతోపాటు- ఎన్ఐటీ-లు, ట్రిపుల్‌ఐటీ-ల్లో సీట్ల భర్తీకి జోసా కౌన్సెలింగ్ మొదలవుతుంది. కనీసం నాలుగు విడతల జోసా కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాల్సి ఉంటు-ంది. లేనిపక్షంలో ఇక్కడ చేరిన వారందరూ మళ్లీ జోసా కౌన్సెలింగ్‌లోకి వెళ్లిపోతారు. ఈక్రమంలో జూన్ నెలాఖరులో లేదా జులై మొదటి వారంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించి... ఆగస్టు మొదటి వారంలో ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభించనున్నారు. ప్రముఖ కళాశాలల్లో యాజమాన్య కోటా సీట్లపై గత నెల రోజుల నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడి కావడంతో... తమ ర్యాంకుకు తాము కోరుకున్న కళాశాలల్లో కన్వీనర్ కోటా సీటు- రాదని భావించేవారు... యాజమాన్య కోటా సీట్ల కోసం పోటీ- పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

# విపత్తు సమయంలో సమయస్ఫూర్తి ముఖ్యం

**భయపడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలి**

**బమాక్ డ్రిల్ నిర్వహణలో అధికారులకు అవగాహన**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, (నినాదం):** ఎలాంటి విపత్తు సంభవించినా భయాందోళనలకు గురికాకుండా.. సమయస్ఫూర్తితో వ్యవహరించి సరైన నిర్ణయాలు తీసుకొని తమను తాము రక్షించుకుంటూ ఇతరులకు ఆపన్నహస్తం అందించడం ముఖ్యమని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈనేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపై ప్రజలతో పాటు అధికారులకు అవగాహన కల్పించేందుకు సమన్వయ శాఖల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్‌కు ఎదురుగా అగ్ని ప్రమాదం సంభవించింది మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకొని ప్రమాదంలో చిక్కుకున్న వారిని కిందకు తీసుకొచ్చి, తక్షణ వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక వాహనం ద్వారా నీటితో మంటలను ఆపడం వరకు మాక్ డ్రిల్ చేశారు. అదేవిధంగా ఇంట్లో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలువస్తే ఎలా నియంత్రించాలనే అంశాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. వంట నూనె ఉన్న బాండీలో మంటలు వ్యాపిస్తే భయపడకుండా వెంటనే ఆ మంటలనుఎలా నియంత్రించాలనే విషయాన్ని కూడా వివరించారు. తడి బట్ట, ప్లాస్టిక్ బకెట్, పిండి వం టివాటితో మంటలను ఆర్పే పద్ధతులను వివరిం చారు. రోడ్డు ప్రమాదాల సమయంలో రెండు వాహ నాలు ఢీకొని వాటి మధ్య చిక్కుకున్న వారిని ప్రత్యేక పరికరాలు ఉపయోగించి బయటకు తీసే విధానాన్ని ప్రదర్శించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్, స్ట్రెచ్చర్ వినియోగం, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, భూ కంపాలు, వరదలు వంటి విపత్తుల సమయంలో ఒక అధికారిగా సామాజిక బాధ్యతతో తనను తాను కాపాడుకుంటూ ప్రజలను రక్షించడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో విపత్తును చూసి భీతి చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎలా ప్రజల ప్రాణాలు కాపాడొచ్చనే దానిపై మాక్ మాక్ డ్రిల్ నిర్వహించి, అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించినట్లు- తెలిపారు. విపత్తు స్పందన, అగ్ని మాపక శాఖ అధికారులకు ఎలాగూ అవగాహన ఉంటుందని.. ఇదే విధంగా వ్యవసాయం, ఉద్యాన, పరిశ్రమలు వంటి శాఖల అధికారులు కూడా సరైన అవగాహన కలిగి యుండాలనే ఉద్దేశంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు- తెలిపారు. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల భాగస్వామ్యంతో మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నామని, డివిజన్లలోనూ ఇలాంటి కార్యక్ర మాలు ఏర్పాటుచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీన రసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, AT : MALKAJGIRI, KUSHAIGUDA**
**O.S.No. 372 OF 2025**
Between:
**1.Smt.Surya Kumari Karra,** W/o. Subrahmanya Sarma Karra, Aged about 59 years, Occ: Housewife, R/o. 30-1603/1-192, Chandragiri Colony, Opp. Krupa Complex, R.K.Puram, Malkajgiri, Medchal-Malkajgiri District.
**2. Arun Karthikeyan Karra,** S/o. Subrahmanya Sarma Karra, Aged about 38 years, Occ: Software Employee, R/o. 30-1603/1-192, Chandragiri Colony, Opp. Krupa Complex, R.K.Puram, Malkajgiri, Medchal-Malkajgiri District.
**3.Pradeep Phani Kumar Karra,** S/o. Subrahmanya Sarma Karra, Aged about 35 years, Occ: Software Employee, R/o. 30-1603/1-192, Chandragiri Colony, Opp. Krupa Complex, R.K.Puram, Malkajgiri, Medchal-Malkajgiri District. ...Plaintiffs
AND
**1.The Mandal Revenue Officer,** Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
**2. The All Concerned** ...Defendants
To,
**Whom so ever it may All Concerned**
Please take notice that the above-named Plaintiffs had filed a suit against the Defendants to declare the Plaintiffs are the legal heirs of Late Mr.Subrahmanya Sarma Karra as LEGAL HEIRS who is missing from on 24-04-2015. The said suit OS.No.372 of 2025 is posted on **09-06-2025** for appearance. If any person(s) is/are having any claim, interest, right, title or objection/s, what so ever, in respect of said matter are hereby noticed to appear either in person or through an advocate with your defense at 10.30 a.m., on the said date i.e., on **09/06/2025** before the Hon'ble II Addl Junior Civil Judge : At: Malkajgiri : Kushaiguda failing which the Suit will be heard and determined ex-parte.
( By order of the Hon'ble Court )
**V. Basava Raju,** TS 112/07
**S. Keshava Rao,**
**G. Bhuvaneshwari, A. Nirosha,**
**G.Aditya,** Advocates,
**Counsel for Plaintiffs**
Address for Service: Plot No.1, SCB No. 6-R3-007, Sikh Road, Secunderabad-500009.
**Cell: 9989144441**

# రేషన్ డీలర్ అవినీతి బాగోతం

- లెక్కల్లో చూపించని చనిపోయిన వ్యక్తుల బియ్యం
- గత రెండు ఏండ్లుగా చనిపోయిన వ్యక్తులకు బియ్యం ఇస్తున్నట్లుగానే రికార్డులు
- లబ్ధిదారులు నిలదీయడంతో బయటపడ్డ బాగోతం

**కోదాడ (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ వారి కళ్ళల్లో ఆనందం చూస్తుంది.కోట్ల రూపాయలు భారం పడుతున్నప్పటికీ ఎక్కడ వెనకడుగు వేయకుండా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తుంది.ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అనుకుంటున్నప్పటికీ కొంతమంది డీలర్లు చేస్తున్న పని వల్ల అప్రతిష్ట మూటగట్టుకోవాల్సి వస్తుంది.దొడ్డు బియ్యం పంపిణీతో అక్రమాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు పేదవాడికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుంది ప్రభుత్వం.. ...దీంతో అక్రమ బియ్యం రవాణాకు అడ్డుకట్ట పడుతుంది అని అనుకున్నప్పటికీ కొన్నిచోట్ల మాత్రం దందా ఆగటం లేదు.ఈ దందాలకు కొన్నిచోట్ల డీలర్లే సూత్రధారులుగా కనిపిస్తున్నారు. మరి కొన్నిచోట్ల డీలర్లు తమ తెలివి ఉపయోగించి అధికారులకు తెలియకుండా బియ్యాన్ని బుక్కుతున్నారు .

**ఖానాపురంలో బయటపడ్డ బియ్యం అవినీతి?!**

వివరాల్లోకి వెళితే అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ప్రతినెల లబ్ధిదారులకు ప్రభుత్వం డీలర్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తుంది.అంత సక్రమంగా నడిస్తే మనం ఎందుకు మాట్లాడుకుంటాం అసలు కిటుకు అక్కడే ఉంది.గత రెండు మూడు సంవత్సరాలుగా గ్రామంలో కొంతమంది అనారోగ్యంతో ఇతర కారణాలతో మృతి చెందారు.మృతిచెందిన వ్యక్తులకు సంబంధించి రేషన్ కార్డులో పేర్లు తొలగలేదు. దీంతో వారికి ప్రతినెల బియ్యం సివిల్ సప్లై నుండి వస్తున్నాయి.చనిపోయిన వ్యక్తులు లిస్టును తప్పనిసరిగా ఉన్నతాధికారులకు పంపించి వారికి వస్తున్నటువంటి బియ్యాన్ని తిరిగి సివిల్ సప్లై రిటర్న్ చేయాల్సి ఉంటుంది.కానీ ఇక్కడే రేషన్ డీలర్ తన తెలివి ఉపయోగించి వారికి వస్తున్న బియ్యం తిరిగి పంపించకుండా ఆ బియ్యం కుటుంబ సభ్యులు తీసుకుంటున్నట్లుగా రికార్డులు చూపిస్తూ ఆ బియ్యాన్ని వారికి ఇవ్వకుండా తిరిగి పంపకుండా గత రెండు మూడు సంవత్సరాలుగా బియ్యాన్ని బుక్కుతున్నాడు. సోమవారం గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్త చనిపోవడంతో తన ఇద్దరు పిల్లలకు తనకు కలిపి 18 కేజీల బియ్యం రావాల్సి ఉందని తెలిపింది.ప్రతి నెల కూలి పనికి వెళుతూ ఉండడంతో తమ పిల్లల్ని బియ్యానికి పంపించే దానినని,అలా పంపిస్తున్న క్రమంలో 24 కేజీలకు తూకం ఇస్తూ 6 కేజీలు తీసి 18 కేజీల మాత్రమే మాకు ఇస్తున్నారని తెలిపారు.ఈ విషయం పిల్లలు నాకు చెప్పడంతో సోమవారం నేరుగా నేనే రేషన్ కార్డు తీసుకుని రేషన్ దుకాణానికి వెళ్లానని,డీలర్ 24 కేజీలకు తూకం వేసి 6 కేజీలు తీసి పక్కకు పెట్టాడని ఎందుకు పక్కకు పెడుతున్నారని సదరు డీలర్ ను ప్రశ్నించాగా, మీ ఆయన చనిపోయాడు కాబట్టి ఆ బియ్యం మీకు రావని డీలర్ చెప్పాడన్నారు. మరి ఆ బియ్యం ఏం చేస్తున్నారంటే పైకి పంపిస్తాం లేకపోతే ఏదో చేస్తాం నీకు అవసరం లేదంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని ఆమె వాపోయింది.ఇద్దరికీ మధ్య వాదన రావడంతో ఇది గమనించిన మరో గ్రామ మహిళ సైతం నా భర్త కూడా చనిపోయాడు కదా మరి నాకు కూడా ప్రతి నెల బియ్యం తీసి పక్కకు పెడుతున్నావు ఏంటని ప్రశ్నించడంతో ఆమెకు తిరిగి చనిపోయిన భర్తతో పాటు మొత్తం బియ్యం ఇచ్చాడని తెలిపారు.అంటే ప్రతి నెల చనిపోయిన వ్యక్తుల యొక్క బియ్యం పైకి పంపించకుండా తానే అక్రమంగా అమ్ముకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు.ఇలా ఒక్కరు కాదు ఇద్దరు కాదు గ్రామంలో గత గడిచిన రెండు సంవత్సరాల చాలామంది చనిపోయారని చనిపోయిన ప్రతి ఒక్కరి యొక్క బియ్యం డీలర్ తిరిగి పంపించకుండా అక్రమంగా వినియోగిస్తున్నారని వారు ఆరోపణలు చేస్తున్నారు.ఈ విషయం ఆ నోట ఈ నోట పడి గ్రామం మొత్తం పాకడంతో గ్రామస్తులు ముక్కును వేలేసుకున్నారు.ఇంత జరుగుతున్న మరి అధికారులకు తెలియదా అంటూ గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**మండలం మొత్తం అంతేనా..!**

ఒక ఖానాపురం గ్రామంలోనే కాకుండా అనంతగిరి మండల వ్యాప్తంగా రేషన్ షాపులలో ఇదే తంతు నడుస్తుందని మండల వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.అధికారులు పట్టించుకోకపోవడం చనిపోయిన వారిని లిస్ట్ తెప్పించుకోవడంలో పూర్తిస్థాయిలో సివిల్ సప్లై అధికారుల విఫలమయ్యారని తెలుస్తుంది.గతంలో కూడా గొండ్రియాల గ్రామంలో సైతం రేషన్ డీలర్ బియ్యాన్ని అక్రమంగా డబ్బులకు అమ్ముతుండగా నేరుగా సివిల్ సప్లై అధికారులు పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి డీలర్ షిప్ ను వేరొకరికి అప్పగించిన సంగతి



తెలిసిందే..ఇదే తరహాలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి సదరు డీలర్ పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఖానాపురం విషయం దృష్టికి వచ్చింది విచారణ చేపట్టాం..**
**- అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు**



ఖానాపురం గ్రామంలో చనిపోయిన వ్యక్తుల బియ్యం తిరిగి పంపించకుండా సదురు డీలర్ వినియోగించుకుంటున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది.విచారణ చేపట్టి నివేదికను సంబంధిత ఉన్నత అధికారులకు పంపించాం.వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం.

**BRANCH SHIFTING**
మా విలువైన కస్టమర్ల కోసం, మా
**NALGONDA - RAVINDRA NAGAR COLONY**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **13.08.2025** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground Floor, Building Ward No. 6,
Block No. 9, Survey No 1475,
Hyderabad Main Road, Raghavendra Colony,
Nalgonda Mandal & District,
Telangana State, Pin – 508001.
Phone No - 9188902823.
Email id - - mgnal2362@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

**Protium**
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్షన్ 13(4) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా అనుబంధం- IV ప్రకారం)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (SARFAESI చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 22 ఫిబ్రవరి, 2025తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: శ్రీ లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ రమ రామగిరి భర్త యాదగిరి & సహ-రుణగ్రహీత: 1. రమ రామగిరి భర్త యాదగిరి, 2. యాదగిరి రామగిరి తండ్రి సత్తయ్య రామగిరి** వారికి చెందిన **రుణ ఖాతా నెం. GS035EEL2173047** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది: 17 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 21,19,352.7/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పంతొమ్మిది వేల మూడు వందల యాభై రెండు మరియు పైసలు ఏడు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడుతూ చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది : 09 మే, 2025న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది: 17 ఫిబ్రవరి, 2025 నాటికి రూ. 21,19,352.7/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పంతొమ్మిది వేల మూడు వందల యాభై రెండు మరియు పైసలు ఏడు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
**స్థిరాస్తి వివరణ:**
ఎ) స్థిరాస్తులు: (గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు సబ్ రిజిస్ట్రార్ వరంగల్ అధికార పరిధిలో వరంగల్ అర్బన్ జిల్లా (ప్రస్తుత హన్మకొండ జిల్లా) హన్మకొండ, కుమార్‌పల్లి వద్ద సర్వే నెం. 19లో విడగొట్టగా 19/ఎలో 116.66 చ.గ.లు లేదా తత్సమానమైన 97.53 చ.మీ.ల విస్తీర్ణములో ఇ.నెం. 54-2-212/ఎ/1తో ఓపెన్ ప్లాట్ నెం. 5 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** ఎన్. కొమురయ్య భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 4, దక్షిణం: ప్లాట్ నెం. 6.
**స్వాధీనతా తేది: 09 మే, 2025** — సం/- అధీకృత అధికారి
**స్వాధీనతా ప్రదేశము: గుండ్ల సింగారం, తెలంగాణ** — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు

- పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని, స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ తీసుకురావడం జరిగినది. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానార్ సీసీపీ శ్రీనివాస్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, లింక్ రోడ్డుల అభివృద్ధి పై చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్లకు, రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని కోరారు. రోడ్డు విస్తరణ పనుల పురోగతిపై, అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినదని అన్నారు. దీనికి సీసీపీ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారని, వెంటనే పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**
ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362 266
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, ఎంహెచ్.

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో (ది రూల్స్)తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద**

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం కారణంగా, 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ - అహ్మదాబాద్ 24.03.2025న జారీ చేసిన ఉత్తర్వులో తగువిధముగా నమోదు చేయబడింది, తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభించిన అన్ని SARFAESI చర్యలు విలీనం చేయబడిన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడ్డాయి.
**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ABCL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీస్‌ను నివారిస్తున్నారని దిగువ సంతకందారుకు తెలిసింది. అందువలన రూల్స్ ప్రకారం నోటీసు సర్వీస్‌ను అతికించడం జరిగింది మరియు పత్రికలో ప్రచురించడమైనది. డిమాండ్ నోటీసు(ల) యొక్క అంశాలు దిగువ తెలుపబడియున్నవి.
పైన తెలిపిన దానికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని ఇతర డాక్యుమెంట్లు/ రైటింగ్స్ మరియు రుణ ఒప్పందంతో చదువబడుతూ కాలం (డి)లో దిగువ తెలిపిన సంబంధిత తేదీల నుండి చెల్లింపు మరియు/ లేదా వసూలయ్యే తేది వరకు దిగువ వివరించబడిన విధంగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా పేర్కొన్న మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేది నుండి 60 రోజులలోగా **ABCL**కు చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత(లు)/ చట్టబద్ధవారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల)కు మరోసారి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణము తిరిగి చెల్లింపునకు సెక్యూరిటీగా సదరు రుణగ్రహీతలచే **ABCL**కు దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు) తనఖా పెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల) పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేది / రావల్సిన బకాయి మొత్తం | స్థిరాస్తి యొక్క వివరణ |
|---|---|---|---|
| 1. | **1. మెస్సర్స్ ఎస్ ఆర్ లాజిస్టిక్స్,** మరియు ప్రొప్రైటర్ శ్రీ పట్టాబి సత్యనారాయణ, ఇంటి నం. 1-8-501/6, వికార్ నగర్, పాటిగడ్డ, సికింద్రాబాద్, హైదరాబాద్-500003. **చిరునామా:** మెస్సర్స్. ఎస్ ఆర్ లాజిస్టిక్స్, మరియు ప్రొప్రైటర్ శ్రీ పట్టాబి సత్యనారాయణ, 10-199, మల్కాజ్‌గిరి వెనుక షావలేష్ కంపెనీ, వసంతపురి, హనుమాన్‌పేట్, రంగారెడ్డి, హైదరాబాద్- 500047. **2. శ్రీ పట్టాబి సత్యనారాయణ (తండ్రి నాగయ్య పట్టాబి),** 10-199, మల్కాజ్‌గిరి వెనుక షావలేష్ కంపెనీ, వసంతపురి, హనుమాన్‌పేట్, రంగారెడ్డి, హైదరాబాద్- 500047. సంప్రదించు నెం.: 8125643710. ఇమెయిల్: Raju.srlogistics113@gmail.com **3. శ్రీమతి మాధవి పట్టాబి, (భర్త పట్టాబి సత్యనారాయణ)** 10-199, మల్కాజ్‌గిరి వెనుక షావలేష్ కంపెనీ, వసంతపురి, హనుమాన్‌పేట్, రంగారెడ్డి, హైదరాబాద్- 500047. సంప్రదించు నెం.: 9121325999. **ఇమెయిల్:** Madhavi.p@gmail.com **రుణ ఖాతా నెం. ABHYDSTS000000529373 & ABHYD-STS000000665036** | **09.05.2025 & 06.05.2025** / రావల్సిన బకాయి మొత్తం: తేది 08.05.2025 నాటికి రూ. 78,33,903.96 | మల్కాజ్‌గిరి మునిసిపాలిటీ మరియు రంగారెడ్డి జిల్లా మండల పరిధిలోని వసంతపురి కాలనీ మల్కాజ్‌గిరి వద్ద ఉన్న 100 చదరపు అడుగుల ఎసిసి రూఫ్ బ్రిక్ వాల్ ప్లింత్ ఏరియాతో 314.44 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 24 చ.గ.ల విస్తీర్ణము గల కామన్ ప్యాసేజ్‌తో కలుపుకొని 178.44 చదరపు గజాలు లేదా 149.17 చదరపు మీటర్ల విస్తీర్ణం గల భూమి, సర్వే నంబర్లు 708, 709 మరియు 710 లోని ప్లాట్ నంబర్ 1 లో 10-199 గల నివాస గృహం యొక్క పశ్చిమ భాగం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భవనం, **దక్షిణం:** ప్లాట్ నంబర్ 2, **తూర్పు:** ప్లాట్ నంబర్ 1, **పశ్చిమం:** పొరుగువారి ప్రహరీ గోడ. |

పైన తెలిపిన తేదీ గల సంబంధిత డిమాండ్ నోటీసులో మరింత వివరముగా తెలిపిన విధంగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో పాటు చెల్లింపు తేది మరియు/ లేదా వసూలయ్యే తేది వరకు అయిన ఖర్చుచేసిన అనుషంగిక వ్యయములు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో చెల్లించవలెను. పై తెలిపిన విధంగా రుణగ్రహీత **ABCL** కు చెల్లించడంలో విఫలమైతే, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించు రూల్స్ క్రింద సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధవారుసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల) యొక్క వ్యయములు మరియు పరిణామముల నష్టపూచికి లోబడి పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(ల) పై **ABCL** ముందుకు సాగుతుంది.
**ABCL** ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకము, లీజు ద్వారా, ఇతర విధంగా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(ల) బదిలీ చేయకుండా సదరు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల)ను నిషేధించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2) క్రింద ఇది తుది నోటీసుగా గమనించవలెను. రుణగ్రహీత(ల) యొక్క నష్టపూచి, బాధ్యత & వ్యయాలపై పైన తెలిపిన హక్కులలో దేనినైన లేదా అన్నింటిని వినియోగించుకునే హక్కు **ABCL** కలిగి ఉందని చెప్పనవసరం లేదు.
సం/-
ప్రదేశం: రంగారెడ్డి, హైదరాబాద్ — అధీకృత అధికారి
తేది: 13.05.2025 — ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Syndicate
ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్- 500003
E-MAIL:cb7619@canarabank.com

**Ref: 7619-GJS-REDEMPTION NOTICE-2025** — **Date:09.05.2025**

**విడిపించుకొను హక్కు**

తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారుకు: మెస్సర్స్ జిజెఎస్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ & రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం 852 & 853, అయ్యప్ప సొసైటీ రోడ్ నెం 45, హైటెక్ సిటీ, మాదాపూర్ హైదరాబాద్-500081. శ్రీ జంగం గోపి తండ్రి పోశన్న, ఫ్లాట్ నెం 51008, బ్లాక్ 5, ఇందు ఫార్ట్యూన్ ఫీల్డ్, 7వ ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ -500072. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ జంగం విశ్వనాథ్ తండ్రి జంగం కాంతయ్య, ఇం.నెం. 2-26 జంకం పేట, బిసి వాడ, వేల్పూర మండలం, నిజామాబాద్-504001. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కన్నపు రాజమ్మ వేణుగోపాలరావు తండ్రి కన్నపు బీసయ్య, ఇం.నెం. 8-2-674/బి/2/6/ఎ, మౌంట్ బంజారా, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు). శ్రీ అభినవ్ రావ్ కూచిపూడి తండ్రి కూచిపూడి బాబురావు, విల్లా నెం 14, అపర్ణ కౌంటీ, మాతృశ్రీ నగర్, మియాపూర్, హైదరాబాద్-500050. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ బొబ్బిలి చిన్న గంగారాం తండ్రి రావులు ఇం.నెం.1-19/26/సి, చేపూర్, ఆర్మూర్ (మం) నిజామాబాద్ 504001 (వ్యక్తిగత హామీదారు/ తనఖాదారు) శ్రీ చుక్కపల్లి రామ్మోహన్ రావు తండ్రి చుక్కపల్లి శ్రీనివాస రావు, ఇం.నెం. 8-3-191/583, ఫ్లాట్ నెం. 24/సి, వెంగళ్‌రావు నగర్, హైదరాబాద్- 500038 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కల్లెడ రాజన్న తండ్రి శ్రీ కల్లెడ పోషయ్య యొక్క చట్టపరమైన వారసులు ఇం.నం. 6-27, పడగల్ (గ్రా), వేల్పూర్ (మం), నిజామాబాద్-504001 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు). శ్రీమతి ఎలిజబెత్ జి భర్త శ్రీ వర ప్రసాద్ రాజు జి యొక్క చట్టపరమైన వారసులు, నివాసం 4-7-146,17, రాఘవేంద్ర నగర్ కాలనీ, హయతనగర్, రంగారెడ్డి 501 505 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కెంసారాం సత్తయ్య తండ్రి లేట్ కెంసారాం పోచయ్య, ఇం.నెం. 8-1-137, షేక్ పెట్, గోల్కొండ, హైదరాబాద్ 500008. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీమతి కె ప్రణిత భర్త కెంసారాం సత్తయ్య, ఇం.నెం. 8-1-137, షేక్ పెట్ గోల్కొండ, హైదరాబాద్ 500008 (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు).
కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదువబడు చట్టములోని సెక్షన్ 13(8) క్రింద మీ అందరికీ ఈ నోటీస్ జారీ చేయుటకు చట్టము క్రింద నియమించబడినారు. సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తం రూ. 125,33,51,736.85 (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించమని రుణగ్రహీత/సంస్థ అయిన మెస్సర్స్ జిజెఎస్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారికి చట్టములోని సెక్షన్ 13(2) క్రింద కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ వారి అధీకృత అధికారి 06.10.2022న డిమాండ్ నోటీస్ జారీచేయడమైనదని మీ అందరికి విదితమే. కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున, అధీకృత అధికారి సెక్షన్ 13(4) క్రింద హైదరాబాద్ వద్ద ఉన్న ఆస్తులను తేది: 15.04.2023, 17.04.2023 & 19.04.2023 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొన్నారు మరియు మైసూర్ వద్ద ఉన్న ఫ్లాట్లను 18.05.2023న స్వాధీనము చేసుకున్నారు. సదరు లాంఛనప్రాయము/భౌతిక స్వాధీనత గురించిన దిగువ వార్తా పత్రికలు అనగా 1. బిజినెస్ స్టాండర్డ్ ఎడిషన్ తేది: 21.04.2023, 2. ది న్యూ సండే ఎక్స్‌ప్రెస్ మైసూర్ ఎడిషన్ తేది: 21.05.2023, 3. మైసూర్ సమ్ముఖ తేది: 21.05.2023, 4. నవతెలంగాణ తేది: 21.04.2023న తగువిధముగా ప్రచురించినారు.
SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6) తో చదవబడు SARFAESI చట్టములోని నిబంధనలను అనుసరించి ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం 04.10.2022 నాటికి రూ. 125,33,51,736.85 (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా స్వాధీనము చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించుటకు చట్టం క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును
ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయమంలోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును. సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంకుకు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
**తేది: 09.05.2025, ప్రదేశం: హైదరాబాద్** — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి




**హైదరాబాద్, మే 12 (నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను స్వీకరించడంలో భాగంగా, అందిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం కోసం అధికారులు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ గారు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు



**భీమదేవరపల్లి, మే 12 (నినాదం న్యూస్):** గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన స్థానికంగా చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముల్కనూర్ నుండి నరహరి తండా కు వెళ్లే దారిలో పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ముల్కనూర్, కోటగడ్డ ప్రాంతానికి చెందిన మాడుగుల ప్రజ్వల్, (లడ్డు) అనే యువకుడు గత కొంతకాలంగా గంజాయి తాగుతున్నాడు తనకు గంజాయి కావాలి అని అనుకున్నప్పుడు హుజురాబాద్ కు చెందిన పంజాల సిద్దార్థ అను వ్యక్తి నుండి తీసుకుని వచ్చి ఇంట్లో పెట్టుకుని తాగుతున్నాడని నమ్మదగిన సమాచారంతో ముల్కనూర్ ఎస్సై తన సిబ్బందితో కలిసి,నరహరి తండ వెళ్లే రోడ్డు వద్దకు వెళ్ళగా, గంజాయితో ఉన్న వ్యక్తి పట్టుబడ్డాడు. గంజాయి తో పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్టు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు.

# నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధికి 75 లక్షల నిధులు

- శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**సత్తుపల్లి, మే 12 (నినాదం న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ నందు రూ.75 లక్షల రూపాయల వ్యయంతో బోటింగ్, లైబ్రరీ, ఆర్.ఓ ప్లాంట్, నిఫ్ మిషన్, చైన్ లింక్ పెన్సింగ్, యోగ భవన నిర్మాణానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, భీమా నాయక్, సిద్ధార్థ విక్రమ్ సింగ్, మంజుల, ఖమ్మం సత్తుపల్లి అటవీ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు, ఎం.పీ.డీ.ఓ, మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి సింగరేణి పీ.ఓ, కిష్టారం ఓ.సీ పీ.ఓ, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116, టిఎన్.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని నిబంధనల క్రింద. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇంతకముందు ఫుల్లర్‌టన్ ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకమీదట ఎస్ఎంహెచ్ఎఫ్‌సిగా రిఫెర్ చేయబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు అందువలన నోటీసును రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు కేసుకు సంబంధించి ఆస్తి హోల్డర్ల పేరు: | సెక్యూర్డ్ ఆస్తులు/ తనఖా పెట్టిన ఆస్తి వివరణ : | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | **LAN : 605607510572748** 1) కొదిరిపాక ఉపేందర్ 2) కొదిరిపాక అరుణ, చిరునామా : ఇం.నెం.2-4-993/1, గోకుల్ నగర్, హన్మకొండ, బస్ డిపో దగ్గర, వరంగల్, తెలంగాణ- 506001 **మరియు** కార్ హెడ్ క్వార్టర్స్, హన్మకొండ, వరంగల్-506001. | 149.62 చ.గ.లు లేదా 1346.62 చ.మీ.లలో నిర్మించిన ఆర్‌సిసి ఇంటి భూమితో మరియు 56'-03" రన్నింగ్ ఫీట్స్‌తో ప్రహరీగోడ 200 చ.గ.లు లేదా 167.226 చ.మీ.ల భూమి మొత్తం విస్తీర్ణంలో నెం.5-25 గల ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : 30 అడుగుల గ్రామపంచాయతీ రోడ్, పడమర : కొదిరిపాక దుర్గయ్య ఇల్లు, ఖాళీ భూమి, కొదిరిపాక భాస్కర్ ఇల్లు మరియు ఖాళీ భూమి, దక్షిణం : 30 అడుగుల గ్రామపంచాయతీ రోడ్. | తేది : 17-04-2025, 15.04.2025 నాటికి రూ.22,11,780.28 (రూపాయలు ఇరవై రెండు లక్షల పదకొండు వేల ఏడు వందల ఎనభై మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.04.2025 |
| 2 | **LAN : 605639510761254** 1) రావనబోయిన ఐలయ్య 2) రావనబోయిన మాధవి, చిరునామా : ఇం.నెం.17-2-351/1/ఎ, ఎస్ఆర్ఆర్ తోట, టోయోటా షోరూమ్ ఎదురుగా, వరంగల్, తెలంగాణ-506002 మరియు కృష్ణవేణి కెమికల్స్ & లెదర్స్ భాగస్వామి, డి.నెం.8-7-197, హెడ్ పోస్టాఫీస్ దగ్గర, వరంగల్, తెలంగాణ-506002 | వరంగల్, సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ అధికార పరిధిలో వరంగల్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ జిల్లా మరియు సిటీ ఎస్ఆర్ఆర్ తోట వద్ద గల 96.72 చ.మీ.లకు సమానమైన 115.69 చ.గ.ల విస్తీర్ణానికి మున్సిపల్ ఇం.నెం.17-2-351/1/ఎ గల ఖాళీ స్థలంతో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : 15'-0" రోడ్, పడమర : కె. మనోహర్ ఇల్లు, ఉత్తరం : జి.సంపత్ ఖాళీ ప్లాట్, దక్షిణం : ఎ. రాజమౌళి ఇంటి నెం.17-2-351/1. | తేది : 17-04-2025, 15.04.2025 నాటికి రూ.19,46,015.65 (రూపాయలు పంతొమ్మిది లక్షల నలభై ఆరు వేల పదిహేను మరియు పైసలు అరవై ఐదు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.04.2025 |
| 3 | **LAN : 606107510155882** 1) కొయ్యాడ రమేష్ 2) కె. ఈలయ్య, చిరునామా : ఇం.నెం.12-14-272/2/2, వినోభా నగరం, లాలాపేట్, రామ్ థియేటర్ వెనుక, హైదరాబాద్, తెలంగాణ-500017 **మరియు** రిలేషన్ షిప్ మేనేజర్, నెక్సా (ఎసర్ మోటర్స్) సర్వే నెం.163, హైదర్‌నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్ మెట్రో స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్ ఎదురుగా, హైదరాబాద్- 500072. | సర్వే నెం.195 & 196లలో ప్లాట్ నెం.3 వద్ద 225.8 చ.గ.లు లేదా 188.76 చ.మీ.ల విస్తీర్ణం ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.2, దక్షిణం : ప్లాట్ నెం.4, తూర్పు : 30 అడుగుల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.10. | తేది : 17-04-2025, 15.04.2025 నాటికి రూ.8,31,616.26 (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల పదహారు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.04.2025 |
| 4 | **LAN : 606139511582975** 1) శారదా బానోత్ 2) వెంకటేష్ నాయక్ బానోత్ 3) మెక్స్ మార్క్ ఇంజనీర్స్, యజమాని : శారదా బానోత్, చిరునామా : భర్త వెంకటేష్ నాయక్ బానోత్, ప్లాట్ నెం.125, ఆర్ఎన్ఎస్ కాలనీ, బోడుప్పల్, డ్రీమ్ హోమ్స్ దగ్గర, మల్కాజిగిరి, హైదరాబాద్- 500092. **మరియు** ఫ్లాట్ నెం.202 బి, రాజశేఖర అపార్ట్‌మెంట్స్, రాజశేఖర కాలనీ, స్ట్రీట్ నెం.1, ఓల్డ్ నారాయణ కాలేజ్ దగ్గర, బోడుప్పల్, మేడిపల్లి, హైదరాబాద్, తెలంగాణ- 500039. | **భూమి కొరకు షెడ్యూల్ ఆస్తి :** (గతంలో రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ జి.పి., మియాపూర్ గ్రామం) మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపాలిటీ, మియాపూర్ గ్రామంలో గల సర్వే నం.6లో ప్లాట్ నెం.లు : 49, 50, 51, 52 & 53లలో 882 చ.గ.లు లేదా 737 చ.మీ.ల విస్తీర్ణం గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : 25 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు : ప్లాట్ నెం.54, పడమర : 30 అడుగుల వెడల్పు రోడ్. **ఫ్లాట్ కొరకు షెడ్యూల్ ఆస్తి :** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, మియాపూర్ గ్రామంలో గల సర్వే నెం.6లో ప్లాట్ నెం.లు : 49, 50, 51, 52 & 53లపై నిర్మించిన 882 చ.గ.ల మొత్తం విస్తీర్ణంలో 12 చ.గ.లు లేదా 10.03 చ.మీ.ల విస్తీర్ణం అవిభాజ్యవాటాతో పాటు 750 చ.అ.ల ప్లింత్ (కామన్ ఏరియా మరియు ద్విచక్ర వాహనము పార్కింగ్‌తో కలిపి) ఏరియాతో కలిగి సాన్వి ఎలైట్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇం.నెం.8-2/2/2, పిటిఐఎన్ నెం.1000008681, నివాసిత ఫ్లాట్ నెం.ఎ5 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 6' వెడల్పు కారిడార్, దక్షిణం : 25 అడుగుల వెడల్పు రోడ్ మరియు ఖాళీ ప్రదేశం, తూర్పు : ఫ్లాట్ నెం.ఎ6, పడమర : ఫ్లాట్ నెం.ఎ4. | తేది : 21-04-2025, 16.04.2025 నాటికి రూ.18,78,340.25 (రూపాయలు పద్దెనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల నలభై మరియు పైసలు ఇరవై ఐదు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.03.2025 |
| 5 | **LAN : 606139210851284 & 606139510891046** 1) సైదులు నిమ్మన్నగోట్టి 2) నిమ్మన్నగోట్టి భాగ్య చిరునామా : ఇం.నెం.3-125/బి6/122, గ్రీన్ సిటీ కాలనీ, మేడిపల్లి, బోడుప్పల్ ఫిష్ బిల్డింగ్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ- 500092 | ఎస్ఆర్‌వో ఉప్పల్ క్రింద రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, బోడుప్పల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీలో గల 133 చ.గ.లు లేదా 111 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం.86లో ప్లాట్ నెం.22 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.123, దక్షిణం : ప్లాట్ నెం.122 భాగము, తూర్పు : ప్లాట్ నెం.115, పడమర : 25'-0" వెడల్పు రోడ్. | తేది : 21-04-2025, 15.04.2025 నాటికి రూ.13,51,194.76 (రూపాయలు పదమూడు లక్షల యాభై ఒక్క వేల ఒక వంద తొంభై నాలుగు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 07.04.2025 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) **SMHFC** వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు)గా ఉన్న స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరు. ఒక వేళ నిర్ణీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో **SMHFC** సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ఏదేని ఇతర విడిపించుకొను హక్కు ద్వారా మరియు చెల్లింపు చెల్లించుట ద్వారా లేదా అమ్మకం ద్వారా వాటిని బదిలీ చేయుటకు అనర్హులు. **SMHFC** అమ్మకం లేదా బదిలీ చేయు హక్కు అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/లేదా సీలు చేయుటకు అధికారం కలదు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ **SMHFC** వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు **SMHFC కు** హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద **SMHFC కి** లభించు అన్ని ఇతర రెమిడిలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద **SMHFC** వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.
సం/-
ప్రదేశం: వరంగల్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, తెలంగాణ — అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
తేది : 17.04.2025/ 21.04.2025

## ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

సంపాదకీయం

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివరాణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ ఆపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వంసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది.

## మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలకు అంతం లేదా

.ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలు శృతి మించి పోతున్నాయి గతంలో పలువురు పేద మహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రో ఫైనాన్సలు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారి పాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్సలను ఉమ్మడి ఆంధ్రప్రదేశలో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజు కున్న మైక్రో ఫైనాన్సలు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీ వారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్సల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాల లో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళ లు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్సలను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థిక క్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్సల ఆగడాలను ప్రారంభం లోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణ వాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు, రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్సలు విజృంభిస్తున్నా యి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రో రుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్సల ఏజెంట్లు పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిల్లు తిరుగుతున్నారు.

# రిశాట్-1బి : అంతరిక్షంలో భారత అకుంఠిత నేత్రం



**- ఒక ఉత్కంఠభరిత ప్రస్థానం:**

.ఒకప్పుడు దట్టమైన మేఘాలు కమ్మేసినా, చిమ్మచీకట్లు అలుముకున్నా భూమిని చూడలేని నిస్సహాయత. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన పుడు, సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు స్పష్టమైన సమాచారం కోసం ఎదురుచూపులు. కానీ ఇప్పుడు కాలం మారింది.

**.నింగిలోకి ప్రస్థానం:**ఒక చారిత్రక ఘట్టం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అలుపెరగని కృషితో రూపుదిద్దుకున్న ఒక అద్భుత సాంకేతిక చక్షువు మన జాతికి అండగా నిలవడానికి సిద్ధమవుతోంది. అదే 'రిశాట్-1బి' %-% రాడార్ ఇమేజింగ్ శాటిలైట్. దీనికి ఇఒఎస్-09 గా కూడా పిలుస్తారు. మే 18, 2025 ఆ రోజు కోసం ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ఆ రోజు ఉదయం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి భారత కాలమానం ప్రకారం ఉదయం 6.59 గంటలకు జరగనుంది. ఇస్రో నమ్మకమైన వాహక నౌక పిఎస్ఎల్‌వి-సి61, రిశాట్-1బిని గుండెల్లో పెట్టుకుని గగనసీమ వైపు దూసుకెళ్లనుంది. ఆ క్షణం ప్రతి భారతీయుడి గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. శాస్త్ర సాంకేతిక రంగంలో మన దేశం సాధిస్తున్న ప్రగతికి అది నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత కొన్ని రోజులకే వస్తున్న ఈ ప్రయోగం చాలా ప్రాముఖ్యతను సంతరించుకుందని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇది పాకిస్తాన్, చైనా వెంట భారతదేశ సున్నితమైన సరిహద్దులను పర్యవేక్షించడంలో, దేశంలోని విస్తారమైన తీరప్రాంతాలను కాపాడటంలో రక్షణ దళాలకు కీలకమైన శక్తిని ఇస్తుంది. ఇది భవిష్యత్ పథంలో ఒక దిక్సూచి అవుతుంది. కక్ష్యలోకి చేరిన తర్వాత రిశాట్-1బి సుమారు పదేళ్లపాటు మనకు సేవలందిస్తుందని అంచనా. ఇది అందించే సమాచారం, చిత్రాలు మన దేశ భవిష్యత్ ప్రణాళికలకు దిక్సూచిగా మారతాయి. ఇస్రో ఇప్పటికే నాసాతో కలిసి 'నిసార్' అనే మరో అత్యాధునిక రాడార్ ఉపగ్రహాన్ని రూపొందిస్తోంది. రిశాట్-1బి విజయం ఆ భవిష్యత్ ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూరుస్తుంది.

**.ఆద్యంతం ఒక అన్వేషణ:** రిశాట్ ప్రస్థానం ఒక్క రోజులో మొదలైంది కాదు. దశాబ్దాల శాస్త్రవేత్తల మేధోమథనం, అలుపెరగని పరిశోధనల ఫలం ఇది. సాధారణ ఉపగ్రహ కెమెరాలకు కొన్ని పరిమితులున్నాయి. అవి సూర్యరశ్మి ఉన్నప్పుడు, ఆకాశం నిర్మలంగా ఉన్నప్పుడు మాత్రమే భూమిని స్పష్టంగా చూడగలవు. కానీ దేశ రక్షణ, విపత్తు నిర్వహణ వంటి కీలక సమయాల్లో ప్రతిక్షణం సమాచారం అవసరం. ఈ అవసరాన్ని గుర్తించిన ఇస్రో, రాడార్ సాంకేతికత వైపు అడుగులు వేసింది. రాడార్ తరంగాలు మేఘాలను, చీకటిని ఛేదించుకుని ప్రయాణించి భూమిని స్పష్టంగా చిత్రీకరించగలవు %-% ఇదే రిశాట్ శ్రేణికి పునాది. 2008 ముంబై దాడుల తర్వాత, దేశ భద్రతకు నిరంతర నిఘా ఎంత అవసరమో యావత్ జాతికి తెలిసొచ్చింది. తక్షణ అవసరాల రీత్యా, 2009లో 'రిశాట్-2' (ఇజ్రాయెల్ సహకారంతో) అంతరిక్షంలోకి వెళ్లింది. అది ఎక్స్-బ్యాండ్ రాడార్‌తో మన సరిహద్దులకు ఒక కవచంలా నిలిచింది. ఆ తర్వాత పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సి-బ్యాండ్ రాడార్‌తో 'రిశాట్-1'ను 2012లో ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఇది ప్రధానంగా వ్యవసాయం, అటవీ సంపద, వరదల అంచనా వంటి పౌర సేవలకు అంకితమై, అన్నదాతలకు, ప్రకృతి పరిరక్షకులకు నేస్తమైంది. ఈ విజయాల స్ఫూర్తితో మరింత ఆధునిక పరిజ్ఞానంతో రిశాట్-2బి, రిశాట్-2బిఆర్1 వంటి ఉపగ్రహాలు మన రక్షణ, పర్యవేక్షణ సామర్థ్యాన్ని ఇనుమడింపజేశాయి.

**నవశకపు నేత్రం - రిశాట్-1బి ప్రత్యేకతలు :** ఈ అద్భుత పరంపరలో మరో కలికితురా యిగా మును పటి ఉపగ్రహాల అనుభవాన్ని ఆధునిక సాంకేతికతను రంగరించి 'రిశాట్-1బి' రూపుదిద్దుకుంది. ఇది కేవలం ఒక ఉపగ్రహం కాదు, అంతరిక్షంలో మన జాతికి అదనపు నేత్రం. దీనిలో అమర్చిన అత్యాధునిక సి-బ్యాండ్ సింథటిక్ అపెర్చర్ రాడార్ దీని ప్రత్యేకత. ఈ రాడార్‌కు ఒక విశిష్ట శక్తి ఉంది %-% అది పగలు-రాత్రి, ఎండా-వాన, మంచు-పొగమంచు తేడా లేకుండా భూమిని అత్యంత స్పష్టంగా చూడగలదు. ఒకప్పుడు సైనికుడు సరిహద్దులో చిన్న కదలికను పసిగట్టాలన్నా, విపత్తు సమయంలో సహాయక బృందం మారుమూల గ్రామానికి దారి కనుక్కోవాలన్నా ఎన్నో సవాళ్లు. కానీ రిశాట్-1బి తన ఐదు విభిన్న ఇమేజింగ్ మోడ్‌లతో ఈ సవాళ్లను అధిగమించనుంది. ఒకవైపు అత్యంత సూక్ష్మమైన వస్తువులను కూడా గుర్తించగల 'సూపర్ ఫైన్' చిత్రాలను అందిస్తూనే మరోవైపు విశాలమైన ప్రాంతాలను వేగంగా స్కాన్ చేసి పరిస్థితిని అంచనా వేయగలదు. సుమారు 1710 కిలోల బరువుతో భూమికి 529 కిలోమీటర్ల ఎత్తులో తన కక్ష్యలో పరిభ్రమిస్తూ, నిరంతరాయంగా మన భూభాగాన్ని కాపలా కాయనుంది.

**.జాతికి అండ - బహుముఖ ప్రయోజనాలు:** రిశాట్-1బి కేవలం ఒక సాంకేతిక అద్భుతమే కాదు, అది మన జాతి ప్రగతికి, భద్రతకు ఒక రక్షా కవచం. దేశ రక్షణలో అభేద్యమైన కోటగా ఉండబోతుంది. మన సరిహద్దుల వెంబడి జరిగే అనుమానాస్పద కదలికలను, శత్రువుల కుయుక్తులను ఇది క్షణాల్లో పసిగట్టగలదు. ఉగ్రవాద శిబిరాలపై డేగ కన్ను వేసి, మన భద్రతా దళాలకు అమూల్యమైన సమాచారాన్ని అందించి, వారి ప్రాణాలను కాపాడటంలో సహాయపడుతుంది. సముద్ర తీరంలో అక్రమ చొరబాట్లను, స్మగ్లింగ్‌ను అరికట్టడంలో దీని పాత్ర కీలకం. విపత్తుల సమయంలో ఆపద్బాంధవుడు అవుతుంది. వరదలు ముంచెత్తినప్పుడు, తుఫానులు విరుచుకుపడినప్పుడు, కొండచరియలు విరిగిపడినప్పుడు, దట్టమైన మేఘాల చాటున ఏం జరుగుతుందో తెలియక సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుంది. అప్పుడు రిశాట్-1బి తన రాడార్ చూపుతో ఆ చీకట్లను చీల్చి ప్రభావిత ప్రాంతాలను స్పష్టంగా చూపిస్తుంది. ఎక్కడ ఎంత నష్టం జరిగిందో ఎక్కడ ప్రజలు చిక్కుకుపోయారో కచ్చితంగా చెప్పి, సహాయక బృందాలు వేగంగా స్పందించడానికి మార్గం సుగమం చేస్తుంది. వ్యవసాయంలో కూడా రిశాట్-1బిది కీలక పాత్ర. ఏ పంట ఎంత విస్తీర్ణంలో ఉందో, పంటల ఆరోగ్యం ఎలా ఉందో, భూమిలో తేమ శాతం ఎంత ఉందో ఇది కచ్చితంగా అంచనా వేస్తుంది. దీనివల్ల ప్రభుత్వాలు ఆహార భద్రతకు ప్రణాళికలు రచించుకోవచ్చు, రైతులకు సరైన సలహాలు అందించి, అధిక దిగుబడులు సాధించడానికి తోడ్పడవచ్చు. ఈ విధంగా అన్నదాతకు ఆప్తమిత్రుడు కాబోతుంది. ప్రకృతి పరిరక్షణలో భాగస్వామిగా అడవుల నరికివేతను, కార్చిచ్చులను పసిగట్టడంలో మన అటవీ సంపదను కాపాడుకోవడంలో ఇది సహాయపడుతుంది. పట్టణ ప్రణాళికలో, జలవనరుల నిర్వహణలో దీని సేవలు అమూల్యం.

**.అంతరిక్షంలో అకుంఠిత నేత్రం:**

రిశాట్-1బి ప్రయోగం కేవలం ఒక సాంకేతిక విజయం మాత్రమే కాదు. అది స్వావలంబన దిశగా భారతదేశం వేస్తున్న మరో దృఢమైన అడుగు. మన శాస్త్రవేత్తల ప్రతిభకు, మన దేశపు ఆకాంక్షలకు అది నిదర్శనం. అంతరిక్షంలో మన అకుంఠిత నేత్రంగా మారి, ఈ దేశాన్ని సదా కాపాడుతూ, ప్రగతి పథంలో నడిపించాలని ఆశిద్దాం. ఈ ప్రస్థానం, భావి తరాలకు స్ఫూర్తినిస్తూ భారతదేశ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేయడం ఖాయం. జై భారత్ !



-డి జె మోహన రావు
యం.యస్సీ ( ఫిజిక్స్ )
8247045230

# తొలి వార్తా హరుడు .... ఆదర్శ పాత్రికేయుడు నారదుడు




**వైశాఖ కృష్ణ పాడ్యమి నారద జయంతి**

.నారదుడు దేవర్షి, సంగీతజ్ఞుడు. నిరంతరం లోక సంచారి. చేతుల్లో చిరుతలు, మహతి అనే వీణా ధారియై, హరి నామ సంకీర్తన చేస్తూ, నిరంతరం తిరుగాడడమే ఆయన పని. ఆయా ప్రాంతాల విశేషాలను అందరికీ తెలుపు తుంటాడు. ఆయన ఒక "ఆదర్శ పాత్రికేయుడు". మంచి చెడుల మధ్య జరిగే యుద్ధంలో ఆయనది ఎప్పుడూ ధర్మ పక్షమే. కృత, త్రేతా, ద్వాపర యుగాలన్నిటిలోనూ ఆయన ఉంటాడు. నారదుడి పేరు ప్రస్తావించని హిందూ పురాణం లేదు. అష్టాదశ పురాణాలు, రామాయణ, మహాభారతాల్లోనూ నారదుడు పాత్ర గురించి వివరించారు. నారదుని జన్మతిధి వైశాఖ బహుళ పాడ్యమి. ఈ తిధినాడే నారద జయంతిని జరుపు కునే సాంప్రదాయం ఉంది. నారదుడు మూడు లోకాల్లోను సంచరిస్తూ భక్తి మార్గాన్ని ప్రచారం చేస్తుంటాడు. ఎంతోమంది సాత్వికులకు అయన మోక్ష మార్గాన్ని చూపించాడు. ధర్మానికి అధర్మానికి జరిగే పోరాటంలో ఆయన తనదైన పాత్ర పోషిస్తుంటాడు. అయితే కొంతమంది మేధావులు, రచయితలు మాత్రం ఆయన్ను "కలహ భోజనుడు" గా "కలహ ప్రియుడు" గా అభివర్ణించారు. వాస్తవానికి, నిజం మాట్లాడే వారికి ఎప్పుడు కష్టాలే. "యదార్థవాది లోక విరోధి". ఆధునిక కాలంలో కూడా సత్యాన్ని ధర్మాన్ని పాటించే వారంటే చిన్నచూపు. వారిని లోక విరోధులుగానే చూస్తారు. అనేక కష్టాలకు గురి చేస్తారు. నారద మహర్షి కూడా లోక కళ్యాణం కొరకు నిరంతరం తపించేవాడు. ముల్లోకాలలోనూ సంచరిస్తూ దేవ, మానవ, దానవులకు సందర్భాను సారంగా కర్తవ్య బోధ చేస్తుంటాడు. అయితే నారదుడిది ఒకటే లక్ష్యం. ధర్మం గెలవాలి. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు. తెలుగు సాహిత్యం లోనూ, తెలుగు సినిమాల లోనూ నారదుని కలహ ప్రియత్వం, వాక్చతురత తరచు ప్రస్తావించ బడుతాయి. ఉపనిషత్తులు, పురాణములు, ఇతిహాసములలో నారదుని కథలు బహుళంగా వస్తాయి. నారదుని పాత్ర చాలా పురాణాలలో కనిపిస్తుంది. భాగవతం, ప్రథమ స్కంధంలో నారదుడు వేద వ్యాసునికి భాగవతం రచింపమని బోధిస్తాడు. ఈ సందర్భంలోనే నారదుడు తన పూర్వ గాథను వ్యాసునకు వివరిస్తాడు. రామాయణం, బాలకాండలో నారదుడు వాల్మీకికి ఉత్తమ పురుషుడైన శ్రీరాముని గురించి చెప్పి రామాయణం వ్రాయమనీ, అది ఆచంద్రార్కం నిలిచి ఉంటుందనీ ఆనతిస్తాడు. అలా చెప్పిన భాగమే సంక్షిప్త రామాయణంగా చెప్పబడుతుంది.మహా భాగవతం మొదటి స్కంధంలో నారదుడు తన గాథను స్వయంగా వేద వ్యాసునికి తెలిపాడు. తాను పూర్వ జన్మ పుణ్య కారణంగా హరికథా గానం చేస్తూ ముల్లోకాలలో సంచరింప గలుగుతున్నానని చెప్పాడు.పూర్వ కల్పంలో నారదుడు వేదవిదులైన వారింట పని చేసే ఒక దాసికి కుమారుడు. ఒకమారు అతడు చాతుర్మాస్య వ్రతం ఆచరించే కొందరు యోగులకు శ్రద్ధగా పరిచర్యలు చేశాడు. వారు సంతోషించి ఆ బాలునికి విష్ణుతత్వం ఉపదేశించారు. వారి దయవలన ఆ బాలుడు వాసుదేవుని అమేయ మాయా భావాన్ని తెలుసు కొన్నాడు. ప్రణవంతో కలిపి వాసుదేవ, ప్రద్యుమ్న, సంకర్షణ, అనిరుద్ధ మూర్తులను స్మరించి నమస్కరించి నట్లయితే సమ్యక్ దర్శనుడు అవుతాడని గ్రహించాడు. ఆయన తల్లి ఒకనాడు పాము కాటువల్ల మరణించింది. అప్పుడు నారదుడు అన్ని బంధముల నుండి విముక్తుడై అడవికి పోయి భగవత్స్వరూపాన్ని ధ్యానించడంలో నిమగ్నమై ఉంటాడు. ఏకాగ్ర ధ్యాన సమయంలో అతని మనస్సులో భగవత్స్వరూపం గోచరించింది. కాని మరుక్షణమే అంతర్ధానమైంది. చింతాక్రాంతుడై నారదుడు అడవిలో తిరుగుతుండగా అతనికి దివ్యవాణి ఇలా ఆదేశమిచ్చింది - ఈ జన్మలో నీవు నన్ను పొందలేవు. కాని నా దర్శనం వల్ల నీ సందేహాలు తొలగి అచంచలమైన భక్తి చేకూరింది. ఈ శరీరం త్యజించిన పిమ్మట నా పార్శ్వదుడవై నన్ను పొంద గలవు. - నారదుడు సంతుష్టుడై నిరంతరం హరి నామ జపం చేస్తూ కాలం గడిపి, అంతిమ సమయం ఆసన్నమైనపుడు తన దేహాన్ని త్యజించాడు.అనంతరం ప్రళయ కాలం సమీపించగా, ఒక సముద్రంలా ఉన్న ఆ జలరాశి మధ్యలో, నిద్రకు ఉపక్రమించిన బ్రహ్మ శ్వాసలో ప్రవేశించి, ఆయనలో లీనమయ్యాడు. వేయి యుగాల కాలం తరువాత బ్రహ్మ లేచి లోకాలను సృష్టించడం ఆరంభించినపుడు, బ్రహ్మ ప్రాణముల నుండి మరీచి మొదలైన మునులతోబాటు నారదుడు కూడా జన్మించాడు. కనుకనే నారదుని బ్రహ్మ మానస పుత్రుడయ్యాడు. అలా నారదుడు అఖండ దీక్షాపరుడై విష్ణువు అనుగ్రహం వలన నిరాటంకంగా సంచరించ గలుగు తుంటాడు. తాను స్మరించగానే నారాయణుని రూపం అతని మనసులో సాక్షాత్కరిస్తుంది...ఇలా తన కథ చెప్పి హరికథా గానంతో నిండి వున్న భాగవతాన్ని రచించమని నారదుడు వేద వ్యాసునికి ఉపదేశించాడు.మహా భారతం సభాపర్వంలో నారదుని గురించి ... వేదోపనిషత్తులను, పురాణాలను బాగా తెలిసినవాడు. దేవతలచే పూజితుడు. కల్పాతీత విశేషాల నెఱిగినవాడు. న్యాయ ధర్మ తత్వజ్ఞుడు. శిక్షా కల్ప వ్యాకరణాలు తెలిసిన వారిలో శ్రేష్టుడు. పరస్పర విరుద్ధములైన వివిధ విధి వాక్యాలను సమన్వయ పరచగల నీతిజ్ఞుడు. గొప్ప వక్త, మేధావి. జ్ఞాని, కవి, మంచి చెడులను వేరు వేరుగా గుర్తించుటలో నిపుణుడు. ప్రమాణముల ద్వారా వస్తు తత్వమును నిర్ణయించుటలో శక్తిశాలి. న్యాయ వాక్యముల గుణదోషముల నెఱిగినవాడు. బృహస్పతి వంటి విద్వాంసుల సందేహములు కూడా తీర్చగల ప్రతిభాశాలి. ధర్మార్థ కామ మోక్షముల యథార్ధ తత్వము నెరిగినవాడు. సమస్త బ్రహ్మాండముల యందును, ముల్లోకముల యందును జరుగు సంఘటనలను తన యోగబలముచే దర్శింప గలడు. సాంఖ్యయోగ విభాగములు తెలిసినవాడు. దేవ దానవులకు వైరాగ్యమును ఉపదేశించుటలో చతురుడు. సంధి విగ్రహ తత్వములు తెలిసినవాడు. కర్తవ్య, అకర్తవ్య విభాగము చేయగల దక్షుడు. రాజనీతికి సంబంధించిన ఆరు గుణములలో కుశలుడు. సకల శాస్త్ర ప్రవీణుడు. యుద్ధ విద్యా నిపుణుడు. సంగీత విశారదుడు. భగవద్భక్తుడు. విద్యాగుణనిధి. సదాచారములకు ఆధారమైనవాడు. లోక హితకారి.వ్యాసుడు రచించిన అష్టాదశ పురాణములలో నారద పురాణం ఒకటి. ఈ పురాణంలో 25,000 శ్లోకాలు ఉన్నాయి. నారద పురాణాన్ని నారదీయ పురాణం అని కూడా పిలుస్తారు. నారద పురాణంలో పూర్వార్ధం, ఉత్తరార్ధం అని రెండు భాగాలు ఉన్నాయి. పుర్వార్థం సంభాషణ సనక మహర్షికి నారదుడుకి మధ్య జరుగుతుంది. రెండవ భాగం అయిన ఉత్తరార్ధంలో వశిష్ఠ మహర్షి వక్త, మాంధాత శ్రోత. ఈ పురాణంలో వేద వేదాంగాల గురించి, మంత్రముల గూర్చి, వివిధ దేవతా కవచాల గురించి చెప్ప బడింది. ఉత్తర భాగంలో మోహిని రుక్మాంగద చరితం ఉంది. ఈ రుక్మాంగద చరితానికి బృహన్నారదీయం అని నామాంతరం ఉంది.నారద పురాణంలో విశేషంగా జ్యోతిఃశాస్త్ర విశేషాలు, మంత్రశాస్త్ర విశేషాలు చెప్పబడ్డాయి. నారద పురాణాన్ని మంత్రశాస్త్ర సంగ్రహం అని చెబుతారు. ఇందులో ఆదిత్య, అంబిక, విష్ణు, శివ, గణపతి, నవగ్రహ మంత్రములు, కార్తవీర్య మంత్రం, హయగ్రీవ మంత్రోపాసన, హనుమాన్ మంత్రం సంగ్రహించ బడ్డాయి. ఉత్తర భాగంలో వివిధ పుణ్యక్షేత్రాల గూర్చి చెప్పబడింది. కాశి, గయ, ప్రయాగ, పురుషోత్తమ క్షేత్ర, పుష్కర క్షేత్రం, గోకర్ణ క్షేత్రం, రామ సేతు, అవంతి తీర్థం, ద్వాదశి, ఏకాదశి వ్రత విధానం గురించి చెప్ప బడింది. బ్రహ్మ మానస పుత్రుడు, త్రిలోక సంచారి, నారాయణ భక్తుడు, ముక్తుడు అయిన నారదుడు విశ్వ హితుడు.నారం అంటే జ్ఞానం. జ్ఞానం నిరంతర ప్రవాహితం. దేవలోకంలో ఉన్న అన్ని విద్యలు, విజ్ఞానమంతా మానవులకు చేరడానికి మాధ్యమం నారదుడే. ధ్రువుడు, ప్రహ్లాదుడు ఆదిగా ఎందరికో జ్ఞాన బోధ చేసి లోక కళ్యాణం వైపు నడిపించిందే ఆయనే. అసలు విష్ణుమూర్తి అవతారాల కారకుడు ఆయనే. ప్రస్తుత కాలంలో పాత్రికేయులు నారదుని ఆదర్శంగా గైకొని, జ్ఞాన పిపాసులై, తాము సముపార్జించిన విజ్ఞానాన్ని అందరికీ అందించే ప్రయత్నం చేయాలి. ధర్మం, న్యాయం, సత్యం ఆచరణకు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలి. ఆ మార్గంలో పాత్రికేయులకు మహర్షి నారదుని జీవితం పరమ ఆదర్శం.

-రామ కిష్టయ్య సంగనభట్ల
9440595494

## భారత ధీర వనితలు : వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషి

.07 మే 2025 రాత్రి 1:28 నిమిషాలకు ప్రారంభమై, 24 వైమానిక దాడులతో, 23 నిమిషాల్లో 09 పాకిస్థానీ/పిఓకె ఉగ్రవాద స్థావరాలను "ఆపరేషన్ సింధూర్" పేరుతో మట్టుపెట్టి, 80కి పైగా ఉగ్ర మూరు?ల ప్రాణాలు తీసి విజేతలుగా నిలిచిన భారత త్రివిధ దళాలను, నరేంద్ర మోదీ నేతృత్వ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రపంచ మానవాళి జేజేలు పలుకుతున్నది. 22 ఏప్రిల్‌న పహల్గామ్ పచ్చిక బయల్లను రక్తసిక్తం చేసిన పాకిస్థానీ ఉగ్రోన్మాదుల పాశవిక దాడిలో 25 హిందూ మహిళలు తమ నుదుట సింధూరాన్ని కోల్పోయారు. నాటి అమానవీయ ఘటనతో భరతమాత 144 కోట్ల బిడ్డలు కన్నీరు పెట్టుకున్నారు, పశుత్వ పాక్‌కు బుద్ధి చెప్పాలని కన్నెర్ర చేశారు. ఆ ఘటన తర్వాత 15 రోజులకు 07 మే రోజున అత్యంత ఖచ్చిత త్వంతో జరిగిన "ఆపరేషన్ సింధూర్"ను నిర్వహించి 09 స్థావరాలను నేలమట్టం చేయడం, 80కి పైగా ఉగ్ర మూరు?ల ప్రాణాలు తీయడం జరిగిపోయింది. భారత త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వివరాలను కేంద్ర రక్షణశాఖ కార్యదర్శితో పాటు ఇండియన్ ఏయిర్ ఫోర్స్ ఉన్నతాధికారిని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, ఇండియన్ ఆర్మీ ఉన్నతాధికారిని కల్నల్ సోఫియా ఖురేషీ నాయకత్వంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం, భారత మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన అరుదైన సందర్భంగా విశ్లేషించబజుతున్నది.



భారత త్రివిధ దళాల చరిత్రలో తొలిసారి ఇద్దరు సాయుధ దళాలకు చెందిన మహిళా అధికారులతో మీడియా సమావేశం నిర్వహించ డం ఓ చరిత్ర, ఓ అద్భుత ప్రేరణ. ఈ ఇద్దరు అధికారిణి లు ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనడమే కాకుండా మీడియా సమావేశంలో శౌర్య ప్రతాపాలను చూపుతూ ఆపరేషన్ వివరాలను ధైర్యంగా, నిబ్బరంగా, సగర్వంగా వివరించడం ప్రపంచ యువతకు ప్రేరణగా నిలిచింది.

**వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ :** భారత ఏయిర్ ఫోర్స్‌లో హెలికాప్టర్ పైలెట్‌గా 2,500 గంటల వైమానిక అనుభవాన్ని కలిగి, ఆపరేషన్ సింధూర్‌లో ముందుండి పోరాడిన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఎత్తైన పర్వత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసిన ట్రెయిల్ బ్లేజర్ మన ధీర వనిత వ్యోమికా. పేరు 'వ్యోమికా' అంటేనే 'ఆకాశ కుమార్తె లేదా ఆకాశంలో నివసించేది' అని అర్థం. చిన్నతనం నుంచే పైలెట్ కావాలనే కోరికతో ఎన్‌సిసి కెడెట్‌గా శిక్షణ తీసుకుంది మన వ్యోమికా. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన వ్యోమికా సింగ్ 18 డిసెంబర్ 2019లో ఇండియన్ ఏయిర్ ఫోర్స్‌లో హెలికాప్టర్ పైలెట్‌గా శాశ్వత కమీషన్ పొంది, వైమానిక దళ అధికారిణిగా ఉద్యోగపర్వం ప్రారంభించింది. అత్యంత ప్రతికూల జె అండ్ కె పర్వత ప్రాంతాల్లో చెతక్, చీతా లాంటి అత్యాధునిక మిలటరీ హెలీకాప్టర్లను సునాయాసంగా నడిపిన పైలెట్‌గా సత్తా చాటుకున్నారు. ఉద్యోగపర్వంలో భాగంగా అనేక రిస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్స్ విజయవంతంగా నిర్విహించిన వ్యోమికా సింగ్ త్రివిధ దళాల మహిళా ఆఫీసర్స్‌తో కూడిన సాహసో పేతమైన 21,650 అడుగుల ఎత్తైన "మౌంట్ మినిరంగ్ పర్వతారోహణ సాహస యాత్ర"లో సభ్యురాలిగా చురుకైన పాత్రను నిర్వహించారు. భారత వైమానిక దళ అధికారిణి వ్యోమికా సింగ్ చూపిన చొరవ, ధైర్యసాహసాలు, ఉద్యోగంలో నిబద్ధత, అపరిమిత దేశభక్తిని గుర్తించిన ఇండియన్ ఏయిర్ ఫోర్స్ వ్యోమికాను ఛీఫ్ ఆఫ్ ఏయిర్ స్టాఫ్/ఏయిర్ ఆఫీసర్ కమాండ్ ఇన్ ఛీఫ్ నుంచి శౌర్య పతకాలను పొందారు. ఒక కౌమార ఎన్‌సిసి కెడెట్ నుంచి ఒక విజయవంతమైన ఏయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఎదిగిన క్రమం, చూపిన చొరవ, ప్రదర్శించిన అచంచల ఆత్మవిశ్వాసం నేటి భారతీయ యువతకు మారిగనిర్దేశం చేయాలి, యువత శక్తికి ఇంధనంగా మారాలి.

**.కల్నల్ సోఫియా ఖురేషీ:** 1981లో జన్మించింది సోఫియా. తాత ఇండియన్ ఆర్మీలో రిలిజియస్ టీచర్‌గా విశేష సేవలు అందించడంతో ఆర్మీ పట్ల చిన్నపాటి నుంచే ఆసక్తి కనబర్చేది. అలాంటి ఆర్మీ చరిత్ర కలిగిన కుటుంబం నుంచి ఎదిగిన సోఫియా ఖురే షీ 1999లో భారతీయ ఆర్మీలోకి సిగ్నల్ విభాగంలో అధికారిణిగా చేరి, 2016లో నిర్వహించిన వివిధ దేశాల తో కూడిన అంతర్జాతీయ మిలటరీ ఆపరేషన్‌కు నాయక త్వం వహించి ధీశాలి మన కల్నల్ సోఫియా. 'ఫోర్స్ 18' పేరుతో ఐరాస చేపట్టిన 'ఏషియన్ ప్లస్ మల్టీనేషనల్ ఫీల్డ్ ట్రేనింగ్ మిలటరీ ఎక్సర్‌సైజ్'లోని 18 మంది వివిధ దేశా ల సభ్యుల జట్టుకు ఏకైక మహిళగా నాయకత్వం వహించ డం ఆవిడ ప్రత్యేకం. గుజరాత్ వడోదరలో జన్మించిన సో ఫియా ఎం ఎస్ యూనివర్సిటీ నుంచి 1997లో బయో కెమిస్ట్రీ పీజీ పూర్తి చేశారు. 2001 భారత పార్లమెంట్ మీద జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత ఆర్మీ చేప ట్టిన ఆపరేషన్ పరాక్రమ్‌తో పాటు పంజాబ్ సరిహద్దుల్లో కల్నల్ సోఫియా చూపిన తెగువకు అధికారులనుంచి పలు పతకాలను పొందారు.

- కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
ఎన్‌సిసి కంపెనీ కమాండర్ (రి)
9949700037

## మంగళకరమైన మాసం వైశాఖం

.సంవత్సరంలో రెండవ మాసమైన వైశాఖానికి ప్రత్యేకత ఉంది. వైశాఖ మాస ప్రాతఃకాల స్నానాచరణకాక, ఈ మాసంలో ఎన్నో జయంతులు జరపడం సనాతన సాంప్రదాయంగా వస్తున్నది. వైశాఖ శుద్ధ తదియ బలరామ జయంతి, పంచమి శంకర భగవత్పాదుల జయంతి, షష్టి రామానుజా చార్యుల జయంతి, ద్వాదశి పరశురామ జయంతి, చతుర్దశి నరసింహ జయంతి, వైశాఖ పూర్ణిమ బుద్ధ జయంతి, శరభ జయంతి, కూర్మ జయంతి, వైశాఖ బహుళ విదియ నాడు నారద జయంతిలు జరుపు కోవడం జరుగుతున్నది. వైశాఖ శుద్ధ పాడ్యమి మొదలుకుని నెల రోజుల పాటు ప్రాత:కాల స్నానం, నెల రోజుల పాటు రావి చెట్టుకు నీరు పోసి ప్రదక్షిణలు ఆచరించడం పరిపాటి. శుక్ల పక్ష తృతీయ ఆక్ష తదియగా సుపరిచితమైనది. ఆరోజే సింహాచలపతికి చందనోత్సవం నిర్వహిస్తారు. విష్ణుపూజ, త్రిలోచన గౌరీ పూజలు తృతీయ నాడే చేయడాన్ని పురుషార్ధ చింతా మణి వివరిసున్నది. అక్ష తృతీయ నాడే నూట తొంభై ఆరు వేల మానవ సంవత్సరాల త్రేతాయుగ ప్రారంభ దినమని అమాదేర్ జ్యోతిష గ్రంథం తెలుపు తున్నది. గంగానది జహ్నుముని చెవినుండి సప్తమి నాడు పుట్టినట్లు చతుర్వర్గ చింతామణి కథనం. శుద్ధ ఏకాదశి మోహిన్యేకాదశిగా, బహుళ ఏకాదశి ఆపర ఏకాదశి గా చెప్ప బడింది. బహుళ చతుర్దశి శివపూజ, సావిత్రీ వ్రతాచారణ గావిస్తారు. ఈ మాసంలోనే నరసింహ నవరా త్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే అక్ష తృతీయ నాడు ఆంధ్ర కర్షకులు తాటి చెట్టును కేతనంపై నిలుపు కుని, ప్రధాన సాధనమైన నాగలిని ఆయుధంగా కలిగినన బలరాముని జయంతి రోజున తమ పొలాలలో, గృహస్థులు తమ ఇళ్ళలోని పెరళ్ళలో కూర పాదులు పాతడాన్ని ఆచరిస్తారు. అవి యథా కాలాన మెలకెత్తి, భరణి, కృతిక కార్తెలలో ఎండలను తట్టుకుంటూ నెమ్మదిగా ఎదుగుతూ ముంగిళ్ళు చల్ల బడడంతో ఏపుగా ఎదిగి ఆకర్షణీయంగా కాస్తాయి.కార్తీక మాఘమాసాల తర్వాత అంతటి మహత్యాన్ని కలిగి ఉన్న పుణ్యప్రద మాసం వైశాఖం. పూర్ణిమ తిథినాడు విశాఖ నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసానికి వైశాఖ మాసం అనే పేరు ఏర్పడింది.

# నర్సుల సేవలు అనన్య సామాన్యం

- రోగుల పాలిట వారు మాతృమూర్తులు
- పలువురు నర్సులను సత్కరించిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్





**గుంటూరు, మే12(నినాదం న్యూస్):** వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణ, మరమ్మతులకు ప్రాధాన్యం

- 344కోట్లతో తోణం టెండర్ల పిలుపు
- మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణ, మరమ్మతు పనులను చేపట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 2025 ఖరీఫ్ ప్రారంభానికి ముందు నీటిపారుదల వ్యవస్థలను సాధారణ స్థితికి తీసుకురావాలని ఆదేశించారు. గేట్లు, షట్టర్లు, వంటి మెకానికల్ పనులను తప్పనిసరిగా అసిస్టెంట్ ఇంజనీర్ పరిశీలించి, సక్రమంగా పనిచేసే స్థితిలో ఉన్నాయనే ధ్రువీకరణ పత్రాన్ని, చీఫ్ ఇంజనీర్‌కు ఇవ్వాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇరిగేషన్ పనులు, నిర్వహణ, మరమ్మత్తుల కోసం రూ. 344 కోట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారని మంత్రి నిమ్మల తెలిపారు. అవసరమైన చోట్ల 7 రోజుల వ్యవధితో షార్ట్ టెండర్లను పిలవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని అన్నారు. సోమవారం ఓ అండ్ ఎం పనులపై ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, కడా కమిషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ వెంకటేశ్వరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. సాగు నీటి సంఘాలు ఆధ్వర్యంలో, వారి పరిధిలోని పనులను, మే నెలాఖరుకు పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. పనులను సకాలంలో పూర్తిచేయడానికి చీఫ్ ఇంజనీర్లు, సూపరిం-టె-ండెంట్ ఇంజనీర్లు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పనులూ, సీజన్ మొదలయ్యే నాటికి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గతంలో మాదిరిగా కాకుండా మే చివరి నాటికి, అన్ని అత్యవసర పనులు, నాణ్యతతో పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు నిర్దేశించారు.

## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు..

- బయటకు రావొద్దంటూ హెచ్చరిక



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయాన్నే భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ క్రమంలో రోజురోజుకు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఓ వైపు మండుతున్న ఎండలు, మరోవైపు తీవ్ర వడగాలులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది మే నెలలో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయి అని APSDMA వెల్లడించింది. ఈ తరుణంలో ఏపీలో 41- 43.5 మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఏపీలోని పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. కాకాణిలో 43.7, ఇంకొల్లులో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు, 116 ప్రాంతాల్లో 41 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు APS-DMA పేర్కొంది. అల్లూరి సీతారామరాజు-11, అనకాపల్లి జిల్లా-8 మండలాల్లో తీవ్ర వడగాలులు(19), మరో 30 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రానున్న రెండు రోజులు అల్లూరి సీతారామరాజు-8, అనకాపల్లి-16, అనంతపురం-4, అన్నమయ్య-1, చిత్తూరు జిల్లా కుప్పం మండలాల్లో(30) వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. తీవ్రమైన ఎండ ప్రభావం, వడగాలుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు.

## వైసిపి శ్రేణులపై దాడులు తప్పా సాధించిందేమిటి?

- మాజీమంత్రి విడుదల రజనీపై పోలీసుల తీరు దారుణం
- మండిపడ్డ మాజీ వైకాపా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**కాకినాడ, మే12 (నినాదం న్యూస్):** వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. మాజీ మంత్రి విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడ్డ ఆయన.. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండని, వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు. విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండి. వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై దృష్టి పెట్టండి. తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ పథకాలకు చరమగీతం పలికారు' అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తూర్పుగోదావరి జిల్లాలో మాట్లాడుతూ మండిపడ్డారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ శ్రేణులను అణిచివేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజ్యాంగాన్ని చూస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్సు కూడా ఆవేదన చెందుతుంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అరెస్టుల విషయంలో పోలీసులు తమనుతాము ప్రశ్నించుకోవాలి. మాజీమంత్రి విడదల రజనీ విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రానున్న ఎన్నికలలో వైసీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జక్కంపూడి రాజా పేర్కొన్నారు.

## విపత్తు సమయంలో సమయస్ఫూర్తి ముఖ్యం





- భయపడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలి
- మాక్ డ్రిల్ నిర్వహణలో అధికారులకు అవగాహన
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, మే12(నినాదం న్యూస్):** ఎలాంటి విపత్తు సంభవించినా భయాందోళనలకు గురికాకుండా.. సమయస్ఫూర్తితో వ్యవహరించి సరైన నిర్ణయాలు తీసుకొని తమను తాము రక్షించుకుంటూ ఇతరులకు ఆపన్నహస్తం అందించడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ తెలిపారు... ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపై ప్రజలతో పాటు అధికారులకు అవగాహన కల్పించేందుకు సమన్వయ శాఖల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మిశ తెలిపారు.సోమవారం విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్‌కు ఎదురుగా అగ్ని ప్రమాదం సంభవించింది మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకొని ప్రమాదంలో చిక్కుకున్న వారిని కిందకు తీసుకొచ్చి, తక్షణ వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక వాహనం ద్వారా నీటితో మంటలను ఆపడం వరకు మాక్ డ్రిల్ చేశారు. అదేవిధంగా ఇంట్లో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వస్తే ఎలా నియంత్రించాలనే అంశాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. వంట నూనె ఉన్న బాండీలో మంటలు వ్యాపిస్తే భయపడకుండా వెంటనే ఆ మంటలను ఎలా నియంత్రించాలనే విషయాన్ని కూడా వివరించారు. తడి బట్ట, ప్లాస్టిక్ బకెట్, పిండి వంటివాటితో మంటలను ఆర్పే పద్ధతులను వివరించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో రెండు వాహనాలు ఢీకొని వాటి మధ్య చిక్కుకున్న వారిని ప్రత్యేక పరికరాలు ఉపయోగించి బయటకు తీసే విధానాన్ని ప్రదర్శించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్, స్ట్రెచర్ వినియోగం, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, భూ కంపాలు, వరదలు వంటి విపత్తుల సమయంలో ఒక అధికారిగా సామాజిక బాధ్యతతో తనను తాను కాపాడుకుంటూ ప్రజలను రక్షించడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో విపత్తును చూసి భీతి చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎలా ప్రజల ప్రాణాలు కాపాడొచ్చనే దానిపై మాక్ మాక్ డ్రిల్ నిర్వహించి, అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించినట్లు- తెలిపారు. విపత్తు స్పందన, అగ్ని మాపక శాఖ అధికారులకు ఎలాగూ అవగాహన ఉంటుందని.. ఇదే విధంగా వ్యవసాయం, ఉద్యాన, పరిశ్రమలు వంటి శాఖల అధికారులు కూడా సరైన అవగాహన కలిగియుండాలనే ఉద్దేశంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు.

విజయవాడలో వరదల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారని.. ఆ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం విశేష సేవలందించిందని, ఇప్పుడు విపత్తు స్పందనలో వారిలో నైపుణ్యాలు పెంచేందుకు మాక్ డ్రిల్ ఉపయోగపడుతుందన్నారు. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు- ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీ-ర్ల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని, డివిజన్లలోనూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు-చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మినరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్‌వో) ఏవీ శంకరరావు, సహాయ డీఎఫ్‌వో కె.వినయ్, ఎస్ఎఫ్‌వో కె.నరేష్, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్‌సీసీ కోఆర్డినేటర్ డా. డి.యుగంధర్, వివిధ శాఖల అధికారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం

- జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే తమకు -టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పుకొచ్చారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... 'విద్యుత్ చార్జీలు పెంచలేదు, పెంచబోము. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు కట్టు-బడి ఉన్నాం. యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారు. పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారు. వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే మాకు టైం సరిపోతుంది. విద్యుత్ శాఖను జగన్ దుర్వినియోగం చేశారు. యాక్సిస్ ఎనర్జీకి 5.12 రూపాయలకు పీపీ చేశారు. మేం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని 4.60 రూపాయలకు పీక్ అవర్స్ లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేశాం. జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను తమ ఆదాయ వనరుగా మార్చుకుంది. మేం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం. రెనేబుల్ ఎనర్జీలో దేశంలో రాయలసీమ ప్రాంతం అనుకూలం. తప్పుచేసిన వారికి రెడ్ బుక్ వర్తిస్తుంది. అవసరం లేకుండా ఈ ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టదు. గతంలో తప్పులు చేసి, అవసరం లేని పనులు చేశారో వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని హెచ్చరించారు.

## నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

- కాలేయ, కిడ్నీ వ్యాధులు గుర్తింపు
- నకిలీ మద్యం తయారీకి జగన్ అనుమతి
- నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్



**విజయవాడ, మే12(నినాదం న్యూస్):** మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విద్దూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు. వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు- పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇచ్చామని చెప్పారు. ప్రతీఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు-కువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపారు. న్యూరలాజికల్ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయని చెప్పారు. 2024లో మాత్రమే 7800 న్యూరలాజికల్ కేసులు పెరిగాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అలర్ట్..

- హాల్‌టికెట్లు విడుదల



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థులకు కీలక అప్‌డేట్ వచ్చింది. ఏపీ టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ హాల్ టికెట్లను ఇవాళ(మే 12) బోర్డు విడుదల చేసింది. ఈ క్రమంలో పదో తరగతి విద్యార్థులు తమ జిల్లా, స్కూల్ పేరు, తమ పేరు, పుట్టిన తేదీ ఎంటర్ చేసి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాదు 'మనమిత్ర' యాప్ ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ లో 9552300009 నంబర్‌కు HI అని మెసెజ్ చేసి హాల్ టికెట్లు పొందవచ్చు. హాల్‌టికెట్ల కోసం అధికారిక వెబ్‌సైట్ https://www.bse.ap.gov.in ని సందర్శించండి ఇదిలా ఉండగా.. ఈ నెల(మే) 19 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో 2025) 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. వారిలో 4,98,585 మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

## ఉఫాది ఫీల్డ్ అసిస్టెంట్‌కు అవమానం

- సెల్ఫీ వీడియోతో ఆత్మహత్య చేసుకున్న యువతి

**విజయవాడ, మే12(నినాదం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో అబ్బూరి మాధురీ అనే మహిళ ఆత్మహత్య కలకలం రేపుతోంది.. సూసైడ్ కు ముందు సెల్ఫీ వీడియో రికార్డు చేసి మాధురి.. తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు వెల్లడించింది.. చందర్లపాడు మండలం సంగళ్లపాలెంలో అబ్బూరి మాధురి.. తన కుటుంబంతో కలిసి ఉంటుంది.. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లగా ఫీల్డ్ అసిస్టెంట్ మైలా రవితేజ అవమానించటంతో మనస్తాపంతో సూసైడ్ చేసుకుంటున్నానని.. తన సూసైడ్ కు రవితేజ కారణమని.. అతడిపై చర్యలు తీసుకోవాలని.. స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను తన సెల్ఫీ వీడియోలో మాధురి కోరింది.. ఆ తర్వాత పురుగుల మందు తాగటంతో మాధురి మృతి చెందింది. సూసైడ్ కు ముందు మాధురి మాట్లాడిన సెల్ఫీ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.

## రాయలసీమను జగన్ నిర్లక్ష్యం చేసాడు

- హంద్రీనీవా పనులను పక్కనపడేశారు
- దీనిపై దమ్ముంటే చర్చకు రావాలి
- ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**అనంతపురం, మే12 (నినాదం న్యూస్):** హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిలో ఏ ప్రభుత్వ పాత్ర ఎంతో నిగ్గుతేల్చడానికి బహిరంగ చర్చకు రావాలని వైకాపా నేతలకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సవాల్ విసిరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

రాయలసీమకు అత్యంత ప్రాధాన్యత ఉన్నఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి.. ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులుగా జిల్లాలో అనేక పదవులు చేపట్టి, నీటిపారుదలపై అవగాహన ఉన్న వైకాపా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, శివరామిరెడ్డిలు వారి పాలనలో ఏం చేశారో చెప్పగలరా? 2014 నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు- ఖర్చు పెట్టారు? జరిగిన అభివృద్ధి ఎంత అనే విషయంపై బహిరంగ చర్చలో వివరించడానికి మేం సిద్ధం. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమకు రావాల్సిన నీటిని పూర్తిగా ఇవ్వకుండా ప్రజలను నిలువునా ముంచేశారు. అనంతపురం జిల్లా భవిష్యత్తును సర్వనాశనం చేసిన వైకాపా నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోయారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గత వైకాపా పాలనలో ఆగిన పనులు మళ్లీ వేగం అందుకున్నాయి. రాయలసీమ దత్తపుత్రుడు దివంగత ఎన్టీఆర్ ఆలోచన నుంచే హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు పుట్టుకొచ్చాయి. రాయలసీమకు శాశ్వత ప్రాతిపదికన కృష్ణ జలాలు తరలించడానికి ఆ రోజుల్లో ఆయన చేసిన కృషితోనే ఆ రెండు ప్రాజెక్టులు కార్యరూపం దాల్చాయి. ఆయన స్ఫూర్తితోనే సీఎం చంద్రబాబు మాల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 216 కి.మీ వరకున్న కాలువ ద్వారా 3,850 క్యూసెక్కుల నీటి సరఫరాకు అనుగుణంగా కాలువ పనులు చేపట్టారు. ఇటీ-వల ఉరవకొండ పర్యటనలోనే సీఎం జులై 10నాటికి నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. తొలిదశలో భాగంగా చేపట్టిన పనుల ద్వారా జిల్లాలోని ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగు, లక్షల మందికి తాగు నీరు అందుతుంది. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువల పరిధిలో దాదాపు 35వేల ఎకరాలతోపాటు బీటీపీకి కృష్ణా జలాల తరలింపుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని శ్రీనివాసులు తెలిపారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న హోంమంత్రి అనిత



**అమరావతి, మే12(నినాదం న్యూస్):** రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నకు మొక్కు తీర్చుకున్నారు. సోమవారం హోం మంత్రి అనిత సింహాద్రి అప్పన్న స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆమెకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు వేద పండితులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో హోం మంత్రి అనిత మెట్లెక్కి కొండకు వెళ్లి సింహాచలేశుని దర్శనం చేసుకున్నారు. తొలిపాంచా వద్ద ఆలయ అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ధ్వజ స్తంభం వద్ద అర్చక పెద్దలతో కలిసి ఈవో సంప్రదాయంగా స్వాగతం చెప్పారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకున్న మంత్రి మనసులోని కోరికలు స్వామివారికి నివేదించుకున్నారు. అంతరాలయంలో అర్చకులు మంత్రి పేరు అష్టోత్తర శతనామార్చన చేశారు. బేడా మండపంలో మంత్రిని ఆశీనులను చేసి నాదస్వర వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు ఆశీర్వాదం చేశారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం తో సత్కరించారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

# ప్రణాళికాబద్ధంగా భూ సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలి

- మున్నేరు నదీ భూ సేకరణ, ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**ఖమ్మం, మే12(నినాదం న్యూస్):** సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ప్రణాళికాబద్ధంగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం, మున్నేరు నదీ భూ సేకరణ, ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధిపై జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన మొత్తం భూమి, వీటిలో అసైన్డ్ ప్రభుత్వ పట్టా ఎంత ఉంది, ప్రైవేట్ పట్టా భూమి ఎంత సేకరించాలో స్పష్టమైన సమాచారంతో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ భూమి ఎంత సేకరించాలో వివరాలు అందిస్తే ప్రత్యామ్నాయ భూములలో అటవీ పెంపకం చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో మండలాల వారీగా సేకరించాల్సిన అటవీ భూమి, అసైన్డ్ ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూముల వివరాలతో నివేదిక శుక్రవారం నాటికి అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ సేకరణలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల సేకరణ సర్వే నిమిత్తం డిజిపిఐ ఆధునిక సర్వే యంత్రాలతో సర్వేయర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి జూన్ 12 నాటికి వివిధ కేటగిరీల వారీగా భూ సేకరణకు సంబంధించిన తుది నివేదిక తయారు చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి 11 విద్యుత్ స్తంభాలు, నాలుగు టవర్ లు షిఫ్టింగ్ కు సంబంధించిన ప్రతిపాదనలు అందించాలని, దీనికి అవసరమైన చెల్లింపులు విద్యుత్ శాఖకు వారం రోజులలో చేపట్టాలని, సంబంధిత పనులు రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అన్నారు. మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మే 25 నాటికి ప్రజలను క్షేత్ర స్థాయిలో తీసుకుని వెళ్లి లేఔట్ చూపించాలని అన్నారు. రాబోయే వర్షా కాలం లోపు నిర్ణీత పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎటువంటి గ్యాప్స్ ఉండటానికి వీలు లేదని, మున్నేరు నది రిటైనింగ్ వాల్ 17 కిలో మీటర్ల స్ట్రెచ్ లో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించాలని అన్నారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణం, ప్రత్యామ్నాయ లేఔట్ భూ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని దశల వారీగా అవసరమైన నిధుల వివరాలు త్వరగా చెల్లింపులు అయ్యేలా చూస్తామని అన్నారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇర్రిగేషన్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల అభివృద్ధికి నిధుల మంజూరు



**ఖమ్మం, మే12( నినాదం న్యూస్):** మసీదుల అభివృద్ధి, మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని మంత్రి నివాసంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గల 18 మసీదుల అభివృద్ధి, మరమ్మత్తుల కోసం ఒక్కో మస్జిద్ కు లక్ష చొప్పున 18 లక్షల రూపాయల చెక్కులను మంత్రి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పంపిణీ చేశారు. రంజాన్ నెలలో మసీదుల అభివృద్ధి, మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చిన ప్రకారం నిధులు ఇచ్చినట్లు, పాలేరు నియోజకవర్గంలోని మిగతా మండలాల మసీదులకు త్వరలో నిధులు అందజేయనున్నట్లు మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న నిధులను మసీదుల అభివృద్ధి, మరమ్మత్తులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి పనికి సంబంధించి బిల్లులు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మైనార్టీ కార్యాలయ సిబ్బంది మహమ్మద్ యాకూబ్ పాషా, షేక్ సైదులు, మసీదుల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు సహాయం



**ఆళ్లపల్లి, మే 12 నినాదం న్యూస్ :** సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వారి తండ్రి ఎస్.కె సాహెబ్ హుస్సేన్ జ్ఞాపకార్థంగా పదవ తరగతిలో ఆళ్లపల్లి మండల ఫస్ట్ ర్యాంకు సాధించిన కందిమల్ల రాజేష్ కూతురు హర్షిత కు 10000, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో జిల్లా ర్యాంకు సాధించిన నరెడ్ల రాంబాబు కుమారుడు విశ్వంత్ కు 5000 సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వీరి ఇరువురికి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆళ్లపల్లి మండలంలో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి మా తండ్రిగారు ఎస్.కె సాహెబ్ హుస్సేన్ జ్ఞాపకార్థంగా గత సంవత్సరం నుండి ప్రతి ఏటా విద్యార్థికి సహాయం అందజేస్తున్నామని వారు తెలిపారు. విద్యార్థులు చదువుల చదువుల పట్ల ఆసక్తి చూపించి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ముస్తాక్, ముక్తియర్ పాషా, జాహేద్,వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాహిద్, సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు కొమరం హనుమంతరావు, నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, మాజీ జెడ్పిటిసి గొగ్గల లక్ష్మి, మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం, వార్డు సభ్యులు రేసు సురేందర్, ఏఐటియుసి మండల అధ్యక్షులు సహదేవ్ మండల నాయకులు దీకొండ మల్లేష్, సతీష్, రాజేష్,యూనిస్, లాజర్, కసనబోయిన నరేష్, మద్దెల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వనజీవిపై కవితకు అపూర్వ స్పందన

- మొహిద్దిన్‌కు శ్రీశ్రీ కళావేదిక ప్రతిభా పురస్కారం



**ఖమ్మం, మే 12 (నినాదం న్యూస్):** వనజీవి రామయ్య కోటి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు చేసిన నిస్వార్థ సేవను ప్రతిబింబించేలా, 'వనాల వెతుకులాట' అనే శీర్షికను రచించి, చదివిన కవితకు మంచి స్పందన లభించింది. కవిత గానం పూర్తి కాగానే నిర్వాహకులు, కవుల నుంచి ఆయన వనజీవి కాదు ధన్యజీవి ఆయన మార్గం అందరూ అనుసరించాలి అనే కామెంట్స్ వినిపించాయి. ఈ కవిత గానం చేసిన జర్నలిస్టు, కవి మొహిద్దిన్ కు శ్రీశ్రీ కళావేదిక ప్రతిభా పురస్కారం లభించింది. ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు శ్రీ శ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలు శని, ఆదివారం లలో 48 గంటల పాటు ఏలూరులో జరిగాయి. ఈ మహోత్సవంలో ఆయన వనజీవి రామయ్య పై వనాల వెతుకులాట శీర్షికతో రాసిన కవితను చదివి వినిపించారు . కోటి మొక్కలకు పైగా నాటిన నిస్వార్థ జీవి వనజీవి పై , కవిత రాసి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజల్ శ్రీనివాస్ హాజరు కాగా శ్రీశ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి పార్థసారథి, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరి భూషణం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

## కార్మిక చట్టాలను రద్దుచేయడం దుర్మార్గం

- సిఐటీయు జాతీయ కోశాధికారి సాయిబాబు



**ఖమ్మం,మే 12( వినోదం న్యూస్):** దశాబ్దాల పాటు కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించటం దుర్మార్గమైన చర్య అని ఆ నాలుగు కోడులు అమల్లోకి వస్తే కార్మికులకు ఉరితాళ్ళ బిగించినట్లేనని సిఐటియు జాతీయ కోశాధికారి ఎం సాయిబాబు ఆరోపించారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక చెన్నై షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న కార్మికుల జనరల్ బాడీ సమావేశం బండారు యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సాయిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడుల సమస్య నేడు కార్మికులకు జీవన్మరణ సమస్యగా తయారైందని ఈ జీవన్మరణ పోరాటంలో కార్మికుల తప్పక విజయం సాధిస్తారని, ఈ విజయం అనేది మే 20వ తారీకున జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం పై ఆధారపడి ఉంటుందని సాయిబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. 2021 వ సంవత్సరం కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలు లేకుండా ఏకపక్షంగా నాలుగు లేబర్ కోడులను పార్లమెంట్లో ఆమోదింప చేసుకున్నదని ఆ కోడులను ఇప్పుడు అమలు చేయటానికి పూనుకుంటుందని, లేబర్ కోడ్ లు అమలయితే కార్మిక హక్కులు హరించబడతాయని సంఘాలు పెట్టుకునే స్వేచ్ఛ ఉండదని, కార్మికుల తమ హక్కుల కోసం పోరాడే అవకాశాలను కోల్పోతున్నారని, కార్మికులకు రావాల్సిన కనీస వేతనాలు గానీ, ఉద్యోగ భద్రత గాని, సామాజిక భద్రత గాని ఉండవని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడానికి దేశవ్యాప్తంగా ఉన్న ట్రేడ్ యూనియన్లు , స్వతంత్ర సంఘాలు, అందరూ ఏకమై మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పిన్నింటి రమ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండారు యాకయ్య,జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు, నాయకులు గాలి వెంకటాద్రి, మాచర్ల గోపాల్, పిన్నింటి శ్రీనివాస్, మార్గాన పూర్ణచంద్రరావు, మూర్తి, చంద్రకళ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత యువత అన్నిరంగాల్లో ముందుండాలి

- ఇల్లందు డిఎస్పి చంద్రబాను



**ఆళ్లపల్లి మే 12 నినాదం న్యూస్ :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా గుండాలలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి చంద్రబాను హాజరయ్యారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లోగుండాల,ఆళ్లపల్లి,కొమరారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 40 జట్లు పాల్గొన్నాయి. ఈ 40 జట్లలో ఫైనల్ కు దామరతోగు, చిన్న వెంకటాపురం జట్లు చేరుకున్నాయి. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ నందు రెండు జట్లు హెూరాహెూరీగా పోరాడినాయి. రెండు జట్లలో దామతోగు జట్టు విజేతగా నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన దామరతోగుకు జట్టుకు బహుమతిగా 15000/- చిన్న వెంకటాపురం జట్టుకు ద్వితీయ బహుమతిగా 10,000/- మామకన్ను జట్టుకు తృతీయ బహుమతిగా 6000/-ల రూపాయలు పలువురు జట్లకు షీల్డ్ ను అందజేశారు. తదనంతరం ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి చంద్రబాను మాట్లాడుతూ... ఏజెన్సీ యువత చెడు మార్గాల జోలికి పోకుండా చదువు,క్రీడలపై దృష్టి పెట్టాలి అని తెలిపారు. అసాంఘిక శక్తులకు సహకరించవద్దని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని పోలీసు వారు తమ వంతు భాద్యతగా క్రీడా పోటీలు,మెడికల్ క్యాంపులు,రోడ్డులు,కమ్యూనిటీ హాళ్లు,క్రీడాస్థలాల ఏర్పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించిన గుండాల సీఐ రవీందర్, ఎస్సై రవూఫ్, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## భారజల కర్మాగారంలో మాక్‌డ్రిల్



- ఉగ్రదాడిని ఎదుర్కొనేందుకు సిఐఎస్ఎఫ్, స్థానిక పోలీసుల ట్రయల్ రన్

**మణుగూరు, మే 12 (నినాదం న్యూస్):** దేశానికే తలమానికంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు భారజల కర్మాగారం లో భద్రత చర్యలు కట్టుదిట్టం చేశారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధమేఘాల సమయంలో అణువిద్యుత్ కేంద్రాలపై రాకెట్ లాంచర్ , భారీ విస్ఫోటంతో కూడిన బాంబర్స్ వేసే ఉగ్రవాది చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు సోమవారం భారజల కర్మాగారంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మార్క్ డ్రిల్ కార్యక్రమంలో రక్షణగా ఉన్న సిఐఎస్ఎఫ్ స్థానిక పోలీసులు మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రక్షణ చర్యలను పర్యవేక్షించారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధ సమయంలో దేశానికి రక్షణ కవచంగా ఉన్న అణు విద్యుత్ కేంద్రాలపై ఉగ్రదాడి జరిగే ప్రమాదం ఉండటంతో ముందుగానే రక్షణ చర్యలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి సంబంధిత పోలీసులు మార్క్ డ్రిల్ లో పాల్గొన్నారు. భారజల కర్మాగారానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉగ్రవాదులు చొర పడకుండా ఉండేందుకు నిగ ఏర్పాటు చేశారు. అలాగే కర్మాగారం పై భాగంలో రాకెట్ లాంచర్స్ లాంటి దాడులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిఐఎస్ఎఫ్ మార్క్ డ్రిల్ నిర్వహించి స్థానిక పోలీసులకు డెమో చూపించారు. దేశంలోనే అతిపెద్ద మూడవ అను విద్యుత్ కేంద్రంగా మణుగూరు ప్రాంతంలో 1982లో ఈ భారజల కర్మగారాన్ని నిర్మించారు. దాయాది దేశం పాకిస్తాన్ ఇండియా పై దాడులు చేసే క్రమంలో అణు విద్యుత్ కేంద్రాల పై దాడులు చేసే అవకాశం ఉండటంతో ముందస్తు చర్యలో భాగంగా రక్షణ చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా సిఐఎస్ఎఫ్ పోలీసులు ఉగ్రవాదులు కర్మగారంలోకి ప్రవేశించే ప్రవేశ ద్వారం నుంచి వారిని ఎదుర్కొనే చర్యలను మార్క్ డ్రిల్ లో చూపించారు. అలాగే ఎయిర్ లైన్ దాడులను సైతం సమర్థం వంతంగా ఎదుర్కొనేందుకు అన్ని రక్షణ చర్యలు ముందుగానే చేపట్టారు. ఈ సందర్భంగా మణుగూరు డిఎస్పి రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాది చర్యలను అరికట్టేందుకు సిఐఎస్ఎఫ్ పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అత్యవసర సమయంలో టెర్రరిస్టులు కర్మాగారంలో ప్రవేశిస్తే ఏ విధంగా ఎదుర్కొనే చర్యలను స్థానిక పోలీసులకు సిఐఎస్ఎఫ్ దళాలు వివరించాయి. శత్రువుఆకస్మికంగా ప్రవేశించినప్పుడు అలారాలను మోగించి శత్రువులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిఐఎస్ఎఫ్ తోడు స్థానిక పోలీసులు కూడా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నట్లు డిఎస్పి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి ఎస్ఐలు సిఐలు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





**నిజామాబాద్ ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా నగరం అంత సేవ కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలు తమ ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని నగరంలో ఆలయాలలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు,పెద్దఎత్తున నిర్వహించారు. శ్రీవాసవి కన్యాకాపరమేశ్వారి ఆలయం, నీలకంఠేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. నీలకంఠేశ్వర ఆలయంలో అన్నదానం, దుబ్బ అరుంధతి నగర్ లో అన్నదానం,నాగారం 80 క్వార్టర్స్ లో అన్నదానం, PLMS పెట్రోల్ బంక్ దగ్గర అన్నదానం,కొత్త గంజ్ లోని అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం, మార్వాడి గల్లీ డిఎస్ఎన్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో దాదాపు వందమంది రక్తదానం చేసారు. ఖలీల్ వాడి లోని పలు చోట్ల మొక్కలు నాటడం జరిగింది. వర్ని చౌరస్తాలో మజ్జిక పంపిణి వంటి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ తన మీద ప్రేమ అభిమానాలతో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సేవ కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపారు. తనను ఆదరించే బిజెపి నాయకులు, శ్రేయోభిలాషులకు రుణపడి ఉంటానని తెలిపారు.

## మిట్టాపల్లిలో 8 కుటుంబాల సాంఘిక బహిష్కరణ

- అదనపు కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలంలోని మిట్టాపల్లికి చెందిన 8 కుటుంబాలను గ్రామాబివృద్ధి కమిటీ అకారణంగా సాంఘిక బహిష్కరణ చేసినట్లు బాధిత కుటుంబాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అంకిత్ కు ఫిర్యాదు చేశారు. తమ కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేసిన గ్రామాబివృద్ధి కమిటీ సభ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. గత యేడాది సెంబర్ 15న గణేష్ నిమజ్జనం సందర్భంగా తంగేళ్ళ కిషన్, మాసిపెద్ది శ్రీనివాస్ ల మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకుంది. తర్వాత మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకుడు మిట్టాపల్లి గ్రామానికి చెందిన కంచెట్టి గంగాధర్ అండతో వీడీసీ సభ్యులు మున్నూరు కాపు కులానికి సంబంధించిన 8 కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేశారని వాపోయారు. మా కుటుంబాల్లో జరిగే ఎలాంటి కార్యక్రమాలకు గ్రామంలోని ఇతర కులాల వారు హాజరుకావద్దని, ఎలాంటి సహకారం అందించవద్దని నిర్ణయించారన్నారు. ఈ మేరకు అన్ని కులాల వారికి వీడీసీ తరపున తీర్మాణాన్ని అందించారని బాధితులు తెలిపారు. దీంతో మేము గత పది నెలలుగా అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై డిచ్‌పల్లి సిఐ మల్లేష్, ఎస్సై షరీఫ్‌ను సంప్రదించినా వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషర్‌లు తమకు న్యాయం చేయాలని కోరారు. సాంఘిక బహిష్కరణకు గురైన బాధితులు తేలు గణేష్ (మాజీ సర్పంచ్), మాసిపెద్ది శ్రీనివాస్, తేలు గంగాధర్, మాసిపెద్ది రవి, ఒడ్డం నర్సయ్య, రాజేశ్వర్, చిత్తపేట నడిపి గంగారాం, గోపు చరణ్ ఉన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం,మే 12(నినాదం న్యూస్):** ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన జయమ్మ ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ముందు తన పేరు వచ్చిందని, తర్వాత తొలగించారని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నాగులవంచ రెవెన్యూ గ్రామానికి చెందిన జి. రాములు తనకు సర్వే నెంబర్ 279ఆ/1/1 లో ఎకరం 10 గుంటల భూమి ఉందని, నాగులవంచ చొప్పకట్లపాలెం రోడ్డు 4 అడుగుల ఎత్తులో వేస్తున్నారని, దీనివల్ల తన భూమితో పాటు 100 ఎకరాలకు పైగా పంట నష్టం జరుగుతుందని, పంట పొలాలు వర్షపు నీరుకు మునిగిపోకుండా తూములు వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన రామారావు తాను దివ్యాంగ నిరు పేదనని ఎంఏ, బీఈడి పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**ఆళ్లపల్లి మే 12 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని ఉడుముల గుట్ట లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం అర్చకులు లక్ష్మణాచారి, ఆలయ అర్చకులు చింతకాయల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం వీక్షించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు అబ్బు నాగేశ్వరరావు, గ్రామస్తులు తెలగాని పురుషోత్తం, తెలగాని శ్రీనివాసరావు, సత్యనారాయణ, శ్రీను, సురేష్, గణేష్, మల్లేష్, ముత్తి లింగం, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేని కోచింగ్ సెంటర్ లను మూసివేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (ఎఐఎస్ఎ, యుఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో లక్షల్లోచ వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ కనీస అర్హతలు లేకుండా ఎలాంటి రక్షణ లేకుండా అధికారుల అనుమతులు లేకుండా ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా ఐఐటీ, నీట్, జేఈఈ, అడ్వాన్స్ 8,9,10 క్లాస్ లకు, నవోదయ, గురుకుల, గ్రూప్ కోచింగ్ లంటు, అడ్వాన్స్ ఇంటర్మీడియట్ లకు 45000 50,000 నుండి 1,20,000 వరకు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. అలాగే నిజామాబాద్ నగరంలో ముఖ్యంగా వినాయకనగర్, కంటేశ్వర్, అర్సపల్లి ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కనీస వసతులు లేకుండా 200 పైగా ఈ కోచింగ్ సెంటర్స్ యదేచ్చగా నడిపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా విద్యార్థి సంఘాలుగా అనేక సందర్భాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తీరుమారడం లేదన్నారు. అలాగే కొన్ని సందర్భాలలో జిల్లా విద్యాశాఖ అధికారులకు తమకేమీ సంబంధం లేదన్నట్టు ఉంటున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతులు లేని కోచింగ్ సెంటర్లను చర్యలు తీసుకోవాలని లేనియెడల విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి కిరణ్, జిల్లా కార్యదర్శి జ్వాల, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యూసఫ్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మహాదేవపూర్ మే 12 (నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలో ని పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవారం పరామర్శించారు. మండలంలోని పంకెన గ్రామానికి చెందిన పాగె మధుకర్, టేకుల నాగమ్మలు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటాననిభరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలుమెల మండల పార్టీ అధ్యక్షుడు జవాజి తిరుపతి, జక్కు రాకేష్, తో పాటు పలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలపై కళాజాత



**ములుగు ప్రతినిధి, (నినాదం):** వేసవికాలంలో ఎండ తీవ్రత పెరిగిపోయిన నేపథ్యంలో వడదెబ్బబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాత నిర్వహించారు. సోమవారం మల్లంపల్లి మండలం భూపాల్‌నగర్‌లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం,భూ భారతి, గృహ జ్యోతి, రైతు భరోసా పథకాలతో పాటు వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కోఆర్డినేటర్ ఈర్ల సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కళాజాతలో కళాబృందం సభ్యులు ఎండి రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్ గోల్కొండ బుచ్చన్న అమ్మ పాట తిరుపతి బోడా కిషన్ కనకం రాజేందర్ రామంచ సురేష్ రేల కుమార్ భాస్కర్ నరేష్ దీపక్ శ్రీలత శోభ, రాము తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో పోలీసుల చర్యలు భేష్

- తలెత్తని ట్రాఫిక్ సమస్య
- సంతోషం వ్యక్తం చేస్తున్న భక్తులు



**మంగపేట, మే 12 ( నినాదం న్యూస్ ) :** రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన శ్రీహేమాచల క్షేత్రంపై సోమవారం జరిగిన శ్రీలక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణం సందర్భంగా ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ పర్యవేక్షణలో మంగపేట ఎస్సై టీవీఆర్.సూరి ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు. మంగపేట ఎస్సై టీవీఆర్.సూరి ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్, మంగపేట రెండవ ఎస్సై సురేష్ టీంలుగా ఏర్పడి మల్లూరు గ్రామంలోని ఆర్చీ నుండి హేమాచల క్షేత్రంపై ఉన్న ఆర్చీ వరకు, జాతర ప్రాంగణంలో, కళ్యాణ మండపం వద్ద బందోబస్తు నిర్వహించారు. ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీవీఆర్.సూరి సివిల్, సీఆర్పీయఫ్ సిబ్బందితో కలిసి మల్లూరు గ్రామం నుండి హేమాచల క్షేత్రం వరకు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ను పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా వాహనాల పార్కింగ్. వాహనాల డైవర్షన్ కోసం పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పాయింట్లు ఏర్పాటు చేయడంతో జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తలేదు. కళ్యాణం సందర్భంగా పోలీసులు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవడంపై జాతరకు వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా గత జాతరలో ట్రాఫిక్ జామ్ కావడం, ఆటో అద్దాలను పోలీసులు పగలగొట్టడం తెలిసిందే. ఈ ఏడాది అలాంటి సంఘటనలు జరగకుండా ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీవీఆర్.సూరిల ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టడంతో వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదు. కళ్యాణం సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకపోవడంతో పోలీసులు సంతోషంగా ఉన్నారు.

## స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన సూర్య



**మంగపేట, మే 12 (నినాదం న్యూస్):** రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని శ్రీహేమాచల క్షేత్రంపై సోమవారం జరిగిన శ్రీలక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణంకు మంత్రి సీతక్క కుమారుడు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దనసరి సూర్య సతీ సమేతంగా హాజరయ్యారు. సోమవారం ఉదయం మంత్రి సీతక్క కుటుంబ సమేతంగా శ్రీలక్ష్మీ నృసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన స్వామి వారి కళ్యాణంకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మంత్రి సీతక్క కుమారుడు దనసరి సూర్య సతీ సమేతంగా హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణంను దనసరి సూర్య కుసుమాంజలి దంపతులు ఆద్యంతం భక్తిశ్రద్దలతో తిలకించారు. ఈ సందర్భంగా దనసరి సూర్య మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని , పంటలు మంచిగా పండి రైతన్నలకు లాభాలు రావాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేలా చూడాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.

## పెద్దమ్మతల్లి ఆలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, మే 12(నినాదం):** నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆలయాన్ని సందర్శించిన పెద్ది స్థలదాత సురబోయిన రాంబాబు ని సన్మానించి, గ్రామ ముదిరాజ్ కులస్తులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మండల క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటీసీ, మాజీ సర్పంచ్, మండల గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వర క్షేత్రం అద్భుత ఘట్టానికి వేదిక కాబోతోంది

- అంగరంగ వైభవంగా పుష్కరాల ఏర్పాట్లు
- దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం
- కలెక్టర్ రాహుల్‌శర్మ





**మహాదేవపూర్ మే 12,(నినాదం న్యూస్):** ఈనెల 15 నుండి జరిగే సరస్వతి పుష్కరాల అద్భుత ఘట్టానికి కాళేశ్వర క్షేత్రం వేదిక కాబోతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పుష్కరాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో జరిగే పుష్కరాల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం దేశంలో రెండో ప్రాంతమైన కాళేశ్వరం క్షేత్రం అద్భుత ఘట్టానికి వేదిక కాబోతుందని సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. ప్రతిరోజు కాశి పీఠాధిపతులచే నదిహారతి కార్యక్రమాలు జరుగుతాయని, అలాగే ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతోపాటు గోదావరి హారతి త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని వివరించారు. ప్రపంచంలో యముడు శివుడు లింగాకారంలో వెలసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండటం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకత అని, తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని వివరించారు. కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం అంతా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజులపాటు భక్తులకు సేవలందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రానున్న రోజుల్లో అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు చేస్తాం

- మంత్రి సీతక్క



**మంగపేట, మే 12 (నినాదం న్యూస్):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గుట్ట ( హేమాచల క్షేత్రం ) లో కొలువుదీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద రానున్న రోజులలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. నిత్యం భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) చీమలపాటి మహేందర్ జీ, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీ ఓ బి. భద్రు, ఇంచార్జ్ ఎంపీఓ కే.కిషోర్ కుమార్, ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాల్లో సామాన్యులకు సౌకర్యాలు అవసరం లేదా..

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహదేవపూర్ మే 12, ( నినాదం న్యూస్):** ఈనెల 15 నుండి పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలకు వచ్చే సామాన్య భక్తులకు సౌకర్యాలు కల్పించరా ఒక విఐపి లకు మాత్రమే సకల సౌకర్యాలు కల్పిస్తారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అసహనం వ్యక్తం చేశారు.. సోమవారం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల కోసం జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సరస్వతి పుష్కరాలు ప్రారంభం కానుండగా ఎక్కడ కూడా పనులు పూర్తి కాలేదని స్థానిక ఎమ్మెల్యే దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సరస్వతి పుష్కరాలను నిర్వీర్యం చేసిండ్లని ఆరోపించారు. గోదారి ఒడ్డున ఏర్పాటుచేసిన సరస్వతి అమ్మవారి మండపాన్ని చూస్తే పుష్కరాల పనులు ఏ విధంగా చేస్తున్నారో అర్థమవుతుందని, గతంలో పుష్కరాలు రాజమండ్రిలో మాత్రమే జరిగేవని తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ డిమాండ్ మేరకు గోదావరి పుష్కరాలు జరుపుకునే అవకాశం వచ్చిందని 2013 సరస్వతి పుష్కరాలను ఘనంగా జరుపుకున్నామని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరుపుకునే సరస్వతి పుష్కరాలపై మంథని ఎమ్మెల్యే పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. పుష్కరాల నిర్వాహనపై ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ గత ఏడాది సెప్టెంబర్ లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించగా మంథని ఎమ్మెల్యే ఈ ఏడాది జనవరిలో రివ్యూ మీటింగ్ నిర్వహించారని పలుమార్లు రివ్యూ మీటింగ్ నిర్వహించిన పనులు పూర్తి కాకపోవడం విడ్డూరంగా ఉందని పుష్కరాలకు లక్షలాదిగా తరలివచ్చే సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం గమనార్హం అని అన్నారు. టాయిలెట్లు, అపక్రమ మండపం పూర్తి చేయలేదని కేవలం విఐపి లకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేశారని ఈ పుష్కరాలకు సామాన్యులకు అనుమతి ఇస్తారా లేదా అనే అనుమానాలు ఉన్నాయని సరస్వతి అమ్మవారు ఆవిర్భవించిన చోటునే పుష్కరాలు ప్రారంభమవుతాయని చెప్తున్నారని అక్కడ మాత్రం వీఐపీలకు సకల సౌకర్యాలు కల్పించాలని ఆయన వివరించారు. పుష్కరాల పనులను ఎలాంటి నైపుణ్యం లేని వారికి అప్పగించారని ప్రస్తుతం ఇక్కడ పనులు ఏర్పాట్లను చూస్తే ప్రజలు మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. పలుమార్లు రివ్యూ మీటింగులు కమిషన్ల కోసమే పెట్టారని అందుకే నాణ్యతలేని పనులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సరస్వతి పుష్కరాల పనులకు క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు నిర్వహించాలని సమగ్ర విచారణ జరిపించడంతోపాటు పనులకు సంబంధించిన నిధులు పనులు, టెండర్ల జారి ప్రక్రియ పై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పుష్కరాలకు వచ్చే సామాన్య భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్,పలిమెల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, జవ్వాజి తిరుపతి, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల మహిళా పార్టీ అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, పిఎసిఎస్ డైరెక్టర్ మాధవరావు,నాయకులు జక్కు రాకేష్,మోహన్ రెడ్డి, అలీమ్ ఖాన్, శ్రీహరి, వంశి వర్దన్ రావు, సమ్మయ్య, వెంకటస్వామితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా చెరువు నీరు తరలింపు

- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు

**కోదాడ (అనంతగిరి), మే 12 (నినాదం న్యూస్) :** నీటి వనరులను ఎంతగా రక్షించుకుంటే అంతా ప్రయోజనం అని ప్రభుత్వ అధికారులు పదేపదే చెబుతున్నారు. అందుకు అనుగుణంగా నీటి వనరులైన చెరువులు కుంటల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోంది. నీటిని నిలువ ఉంచేలా చూడాలని సూచిస్తోంది. కానీ అనంతగిరి మండలం పాలవరం గ్రామ చెరువులో నీటిని కొందరు చాపల గుత్తేదారులు లూటి చేస్తున్నారు. చెరువులో గత వర్షాకాలంలో కురిసిన వానలకు నీరు నిండింది. ప్రస్తుతం ఆ చెరువులో నీరు నిల్వ ఉండడంతో ఆ సమీపంలో బోర్లు అధికంగా నీరు పోసే వి చేపలు పోసిన గుత్తేదారులు సొంత లాభాల కోసం సమయం సందర్భం లేకుండా తూముల ద్వారా నీరుని వృధా చేయడమేంటని గ్రామస్తులు వాపోతు న్నారు. అసలే ఎండలు మండుతున్న తరుణంలో అసలే బోర్లలో నీరు రాక ఇబ్బందులు పడుతున్న సమయంలో చెరువులోకి నీరు రావడం ఆనందంగా ఉందని కానీ అలా వచ్చిన నీరు వృధా అవుతుంటే బాధగా ఉందని వాపోతు న్నారు. వెంటనే అధికారులు స్పందించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఘనంగా గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణోత్సవం



**హుజూర్‌నగర్, మే 12 (నినాదం న్యూస్):** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి భక్తుల పాలిట కొంగు బంగారమైన శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకను సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధి దద్దనాల చెరువులో ఆతుకూరి వెంకటప్పయ్య పొలములో వెలసి ఉన్న శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకను మేళతాళాలతో డప్పుల మోతలతో ఘనంగా నిర్వహించినట్లు పురోహితులు ఆతుకూరి సందీప్, గోపి తెలిపారు. మొక్కితే వరాలిచ్చే గోపయ్య సమేత తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకను భక్తులు అమ్మవారి అనుగ్రహం లభించే ఒక గొప్ప అవకాశంగా భావిస్తారు. సుమారు 1000 మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చావా ప్రసాద్, జక్కుల శంబయ్య, దండు ప్రసాద్, జక్కుల లింగయ్య, రాజమల్లు, తండు శీను, ఆతుకూరి మల్లయ్య, ఆతుకూరి వెంకటేష్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



**హుజూర్‌నగర్(గరిడేపల్లి)మే12 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలో ఉన్న నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పంపిణి చేయాలి అని భారతీయ జనతా పార్టీ యూత్ అధ్యక్షుడు నర్సింగ్ వినయ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినయ్ మాట్లాడుతూ వివిధ గ్రామాలలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారు వాళ్ళు ఇల్లు కట్టుకునే స్తోమత లేక వాళ్ళు పూరి గుడిసెలో నివసిస్తున్నారు. వర్షాలు పడుతున్నపుడు పై కప్పు మీద పట్టాలు కప్పుకొని జీవనం కొనసాగిస్తున్నారు.ఇల్లు లేని వాళ్లు అద్దెలకు ఉంటూ కూలి పని చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. నిరుపేద మహిళలు భర్తను కోల్పోయి వితంతులుగా మిగిలిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఇండ్ల స్థలం ఉండి కూడా ఇండ్లు కట్టుకొని నిరుపేదలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసింది ప్రతి మండలానికి 600 నుండి 700 వరకు ఇండ్లను మంజూరు చేస్తుంది, ప్రతి గ్రామానికి 20 నుండి 30 వరకు మంజూరు కానున్నాయి.ఇందులో భాగంగా ఆస్తులు, ఇండ్లు ఉండి ఇతర స్థలాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. నీరుపేదలకు ఇండ్లు అందకుండా గ్రామాలలో కొందరు వ్యక్తులు పలుకుబడిని ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను కోరుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ జి.సంపత్ రావు



**ములుగు ప్రతినిధి,(నినాదం):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీచేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నర్సంపేట, మే 12(నినాదం):** నర్సంపేట పట్టణం సర్వపురంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సోమవారం మహాయాగంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆంజనేయ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి,కొల్లూరి మధుకర్, పంబీ వంశీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పంబీ వంశీ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి




**హుజూర్‌నగర్ (గరిడేపల్లి) మే 12 (నినాదం న్యూస్):** సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ హుజూర్ నగర్ డివిజన్ ప్రజాసంఘాల సమావేశం గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో నాగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని, పాత అప్పులు రద్దు చేయాలని, రైతులకు నష్టం చేసే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ పని రోజులు 200 పెంచాలని రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తదితర డిమాండ్లతో మే 20 జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ కు పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వీ నరసింహారావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామల శ్రీను, నాగయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, సీనియర్ నాయకులు అంజయ్య, పివైఎల్ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండారి రాజిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన కేటీఆర్



నాచారం, మే 12 ( నినాదం న్యూస్ ) : కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రులు దయాకర్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే కెపి వివేకనంద గౌడ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాశోజు శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తుల ఉమ, గెల్లు శ్రీనివాస్ యాదవ్,చిరుమల్ల రాకేష్, గజ్జెల నాగేష్, వాసుదేవా రెడ్డి పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, మే 12 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద సమస్యలతో వచ్చిన ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్ప డుతానన్నారు.నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్క రించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు...

## పేదలకు బియ్యం పంపిణీ



అల్వాల్, మే12 (నినాదం న్యూస్) : భీమ్రావు అంబేద్కర్ వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎం ఆర్ కృష్ణ 21వ వర్ధంతి సందర్భంగా స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బియ్యం పంపిణీ చేసిన ట్రస్ట్. సాయిబాబా మందిరం టెంపుల్ అల్వాల్ లో పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఎం ఆర్ కృష్ణ పేద బలహీన వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, బిఎస్ గిల్ ,కే వేణు( బబ్లు)సురేందర్ రెడ్డి ,శంకర్, రాకేష్, జార్జ్, ప్రేమ కుమార్, యాదగిరి గౌడ్, సాజిత్, అనిల్ రాజు పాల్గొన్నారు.

## బాలనగర్ ఏసీపీగా పింగళి నరేష్ రెడ్డి నియామకం

- డీసీపీ సురేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీ నరేష్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మే 12 (నినాదం న్యూస్) : బాలు నగర్ ఏసీపీగా పింగళి నరేష్ రెడ్డి నియామకం కావడంతో బాధ్యతలు స్వీకరించా రు. సోమవారం బాల్ నగర్ డిసిపి సురేష్ కుమార్ ను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా బాలానగర్ డిసిపి సురేష్ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి కి శుభాకాంక్షలు, శుభఆశీస్సులు అందజేశారు. ఏసిపి పింగళి నరేష్ రెడ్డి 1991 బ్యాచ్ లో డైరెక్టు సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగంలో చేరి తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించి, వివిధ హోదాల్లో పనిచేసి ఇక్కడ రావడానికి ముందు ఇంటెలిజెన్స్ డిఎస్పీగా పని చేయడం జరిగింది. హైదరాబాద్లోని బేగంపేట్ రాచకొండ లోని మల్కాజిగిరిలో ఏసిపి గా విధులు నిర్వహించారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



కీసర ప్రతినిధి, మే 12, (నినాదం న్యూస్) : మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఓయూ కాలనీలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు దొరగొల్ల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఆలయంలో ప్రతి పౌర్ణమికి అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులందరి సహకారంతో గత రెండున్నర సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్క భక్తుడికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభం, శివలింగం, ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు మల్లేష్ యాదవ్ వెల్లడించారు. వాటికి సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం ప్రదర్శించవద్దు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష



జిన్నారం/ పటాన్ చెరు మే 12 (నినాదం న్యూస్) : బల్దియా పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.. సోమవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి పరిధిలోని రామచంద్రపురం, భారతి నగర్, పటాన్చెరు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు డివిజన్ల పరిధిలో శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న పనులపై అధికారులు రోజు వారి తనిఖీలు చేపట్టాలన్నారు. నిధులకు సంబంధించిన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అభివృద్ధి పనులు నిర్లక్ష్యం వహి స్తే ఇబ్బందులు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా సర్కిల్ 22 ఈఈ సురేష్, డిఈ లు నరేందర్, దేవదేందర్, ఏఈ లు శివ కుమార్, దివ్య తేజ లు పాల్గొన్నారు.

## అసోసియేషన్ సభ్యుల ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్
- ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎలైట్ కౌంటీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు



కుత్బుల్లాపూర్, మే 12 (నినాదం న్యూస్) : కాలనీల అసోసియేషన్ సభ్యుల ఐకమత్యతతోనే అభివృద్ధి సాధ్యమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే పి వివేకానంద్ తెలిపారు. సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను షాపూర్ నగర్ టీఎస్ఐఐసీ"ఎలైట్ కౌంటీ" అపార్ట్ మెంట్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గానికి నా అభినందనలు. అపార్ట్మెంట్ వాసులు కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికై కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నూతన అధ్యక్షులు మహమ్మద్ సిద్దిక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రెటరీ పిల్లి శంకర్, కోశాధికారి నరేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రషీదుల్లా ఖాన్, సతీష్, రవీంద్రనాథ్, నాగ తేజ, ఎం.ఎస్.రాజు పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణికి 60 ఫిర్యాదులు

- చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు
- అదనపు కలెక్టర్ హరిప్రియ ఆదేశాలు



మేడ్చల్ మల్కాజిగిరి,మే12,(నినాదం న్యూస్): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (60) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి అదనపు కలెక్టరు మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్క రించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం వేగవంతం

- 50 వేల నుండి 1లక్ష వరకు సిబిల్ స్కోర్‌తో పనిలేదు
- సమీక్ష సమావేశంలో డిఆర్‌డీఓ సాంబశివరావు




మేడ్చల్ మల్కాజిగిరి,మే12,(నినాదం న్యూస్): రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి అర్హులను ఎంపిక చేసిన జాబితాలను సంబంధిత శాఖల అధికారుల లాగిన్ లోకి పంపాలని రాజీవ్ యువ వికాస కమిటీ కన్వీనర్, డిఆర్డిఓ సాంబ శివరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ విసి హాల్ లోరాజీవ్ యువ వికాస పథకం అమలు పై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలను కన్వీనర్ అందించారు. ఆన్ లైన్ లోని ఎక్సెల్ స్ప్రెడ్ షీట్ లో ఏరోజుకారోజు వెరిఫికేషన్, పెండింగ్ వివరాలు అప్ డేట్ చేయాలన్నారు. 50 వేల నుండి లక్ష వరకు దరఖాస్తు దారులకు సిబిల్ వెరిఫికేషన్ అవసరం లేనందున ముందుగా వాటిని పరిశీలించి బ్యాంక్ ల ద్వారా సెలెక్ట్ లిస్టును తెప్పించుకొని, కార్పొరేషన్ లాగిన్ లోకి పంపాలన్నారు. దరఖాస్తు దారుల ఎంపిక విషయంలో సంబంధిత అధికారుల మానిటరింగ్ తప్పనిసరి అని అన్నారు. ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ దరఖాస్తుదారులను ఆర్థికంగా ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం వెంకటేశ్వరరావు, ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మి, జిల్లా ఉపాధిశాఖాధికారి రాధిక, మత్స శాఖాధికారి, తదితరులు పాల్గొన్నారు.

## బాహ్య శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 12 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ లోని "నక్షిణ్ బుద్ధ విహార్" దేవాలయంలో నిర్వహించిన బుద్ధ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోపంతో కాకుండా శాంతి, సహనంతో ప్రపంచాన్ని జయించవచ్చని, బాహ్య శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయమన్నారు. సమస్త మానవాళికి దిశానిర్దేశం చేసిన గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు అని బుద్ధుని బోధనలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బుద్ధ దేవాలయం కమిటీ అధ్యక్షులు యశ్వంత్ జోస్డేల్, ఉపాధ్యక్షులు భీమ్ రావు కాండే, ప్రధాన కార్యదర్శి దిలీప్, జే. గౌతమ్, డబ్ల్యూ. దమ్మానం, కె. బాలాజీ, నాయకులు పెద్ద వెంకట స్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, కావలి రవి, వల్లీ భాయ్, జాంగీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోడంగల్,మే 12 (నినాదం న్యూస్) : దౌల్తాబాద్ మండలం బాలం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో ఒక్కటై కలుసుకున్నారు, తదితర ప్రాం తాల్లో స్థిరపడిన దాదాపు 35 మంది పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు, దాదాపు 25 సంవత్సరాల క్రితం విడిపోయి మళ్లీ కలుసుకోవడంతో స్నేహితులు, ఉపాధ్యా యులు పరస్పరం పలకరింపులతో ఆనందానికి అవధులు లేకుండా పోయా యి, ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని సంబరప డ్డారు, తమతోటి మిత్రుల ఉన్నతికి పులకించిపోయారు, అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు, పోటాపోటీగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు, అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులైన లింగప్ప, హెచ్. భాను ప్రకాష్, ప్రహ్లాద రావు, సత్యనారాయణ లను ఘనంగా పూలమాల, శాలువా, మెమొంటోలతో సత్కరించి పాదాభివందనం చేశారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉపాధ్యా యులు విద్యార్థులకు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, ప్రపంచంలో అన్నిటికన్నా మానవ సంబంధాలు గొప్పవని, వాటిలో స్నేహం అనేది వెలకట్టలేనిదని పేర్కొన్నారు, పూర్వపు విద్యార్థులు ఇలాంటి వేదికను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు, పూర్వపు విద్యార్థులు జి. రామకృష్ణారెడ్డి, మోహన్. ఎ. వెంకట్, భీమయ్య, ఎం.భీమ్ రెడ్డి,వీరప్ప, శ్యామ్ సుందర్ లు మాట్లా డుతూ గురువులు చూపిన మంచి మార్గంలో పయనించడం వల్ల నేడు జీవితంలో స్థిరపడ్డామని చెప్పుకొచ్చారు, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్. రఫీ. వేణు. జంబులప్ప. నాగేష్. శరణమ్మ. అరుణ జ్యోతి. నర్సమ్మ. పద్మమ్మ పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌ను విమర్శించే అర్హత జగ్గారెడ్డికి లేదు

- బీజేవైఎం చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు తెలుగు క్రిష్ణమోహన్



చేవెళ్ల మే 12(నినాదం న్యూస్): మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు బీజేపీ నేత ఈటెల రాజేందర్ ను విమర్శించి అర్హత జగ్గారెడ్డికి లేదని బీజేవైఎం చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు తెలుగు క్రిష్ణమోహన్ అన్నారు.సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం పాత్రికేయులతో మాట్లాడుతూ ఈటెల రాజేందర్ ప్రజల మనిషి, ఆయనంటే పార్టీలకతీతంగా చాలా మంది మేధా వులు, రాజకీయ నాయకులకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. అలాంటి నిజాయితీ గల ప్రజా నాయకుడిని అగౌరవంగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి నాలుకకు ఎంతొస్తే అంత మాట్లాడితే కబ ర్దార్ అని హెచ్చరించారు. నీ రాజకీయ జీవితం ఏంటో రాష్ట్ర ప్రజానికానికి తెలుసని ఎద్దేవ చేశారు. ఈటెల ఎంతో మేధస్సు కలిగిన రాజకీయ నాయ కులన్నారు. ఆయన అనుభవంలో జగ్గారెడికి ఆవగింజంత మంచితనం, అనుభవం లేదని తేల్చి చెప్పారు. ఇలాంటి మాటలు మాట్లాడే జగ్గారెడ్డి లాంటి వ్యక్తికి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఒకరి గురించి మాట్లాడే ముందు అనవసర ప్రగల్భాలు మాట్లాడే ముందు ఒకసారి నీ జీవి తాన్ని తిరగేసుకుని గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈటెల రాజేందర్ గురించి మాట్లాడన మాటలకు జగ్గారెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే బీజేపీ కార్యకర్త ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



మహేశ్వరం, మే 12 (నినాదం న్యూస్) : మైసిగండి గ్రామపంచాయతీ కి చెందిన గ్రామానికి చెందిన గిరిజన నాయకుడు విస్లావత్ శేషు నాయక్ కడ్తాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి నేనున్నానని భరోసా కల్పిస్తూ కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించిన మైసిగండి మాజీ వార్డు సభ్యులు బిజెపి నాయకులు సభావట్ రాందాస్ నాయక్ స్థానిక నాయకులు తో కలిసి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామావత్ రాజు నాయక్, విస్లావత్ దశరథ్, ఇస్లావత్ బన్సీనాయక్, రామావత్ శివకుమార్, విస్లావత్ శ్రీను నాయక్, రాజు నాయక్, కళ్యాణ్ నాయక్, రాకేష్ నాయక్ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు అభిమానులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



అల్వాల్, మే12 (నినాదం న్యూస్) : మచ్చ బొల్లారం డివిజన్లోని పలు కాలనీ అభివృద్ధి గాను నిధులు మంజూరు చేయాలని డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు కలిసి వినతి అందజేశారు. జోనల్ కమిషనర్ స్పందిస్తూ నిధులు త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాల్ రెడ్డి కాలనీ, కృష్ణానగర్, ఎం హెచ్ ఆర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ప్రజావాణిలో జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



అల్వాల్, మే12 (నినాదం న్యూస్) : గౌతమ్ నగర్ పరిధిలో పలు కాలనీలలో పెండింగులో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు సోమవారం జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం జూనియర్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ రవి కిరణ్ ను కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి సర్కిల్ తో పాటు గౌతమ్ నగర్ డివిజన్లో పలు కాలనీలలో రోడ్లు డ్రైనేజీ తోపాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ రవికిరణ్ కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధులు మంజూరుకు చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, మేకల రాము యాదవ్ వంశీ ముదిరాజ్, రాజశేఖర్, ప్రభాకర్ తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం

## -జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి



**.జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై గోప్యత పాటించకుండా మీడియా ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అంతర్గత ఆర్థిక వ్యవస్థను బహిరంగంగా వ్యాఖ్యానించడం రాజ్యాంగ విరుద్ధమేనని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు.సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం దివాలా తీసిందని నన్ను చంపుకుంటారా ? కోసుకుంటారా? అని ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడడం ఓట్లు వేసిన ప్రజలను అవమానించడమేనని ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా ఇలాంటి మాటలను మాట్లాడడం హాస్యాస్పదమని తీవ్రంగా విమర్శించారు.ప్రజలను పరిపాలించడం ముఖ్యమంత్రికి ఇబ్బందిగా ఉంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సమర్థవంతమైన నాయకునికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి పదవిని అప్పగించి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ప్రజల పక్షాన వాసు వడ్లూరి కోరారు.

# డివైడర్ల మధ్యలో పూల మొక్కల పెంపకానికి శ్రీకారం

## -పట్టణ ప్రజలకు కనువిందు చేయనున్న పూల మొక్కలు



**.జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్):** జమ్మికుంట నుండి హుజురాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారి మధ్యన ఉన్న డివైడర్ల మధ్యన పూల మొక్కలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జమ్మికుంట హుజురాబాద్ ప్రధాన రహదారి డివైడర్ల మధ్య గతంలో కోణో కార్పస్ చెట్లు అధికంగా ఉండడంతో వాటి వల్ల శ్వాసకోశ వ్యాధులు సంభవిస్తాయని సమాచారం మేరకు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ వాటిని తీసివేశారు. వాటి స్థానంలో పట్టణము సుందరమయంగా కనిపించేందుకు గత కొద్ది రోజులుగా డివైడర్ల మధ్య పనులు చేయడంతో పాటు ఎర్ర మట్టిని పోసి వివిధ రకాల పూల మొక్కలను నాటుతున్నారు. ప్రధాన రహదారి వెంబడి ఉన్న డివైడర్ల మధ్య పూల మొక్కలు ఉంచినట్లయితే సర్వాంగ సుందరంగా కనబడడంతోపాటు అందరి చూపులను ఆకట్టుకునే విధంగా సుందరమయంగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణాన్ని మిగతా మున్సిపాలిటీల కంటే కూడా ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పట్టణంలోని ప్రజలందరూ సహాయ సహకారాలు అందించి మున్సిపల్ అభివృద్ధికి మరింతగా చేయుతన అందించాలని ఆయన కోరారు. డివైడర్ల మధ్య పూల మొక్కలు నాటడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మిగతా మున్సిపాలిటీల కంటే కూడా జమ్మికుంట మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు పనితీరు బాగా ఉందని ఎక్కడ అపరిశుభ్ర వాతావరణం ఉన్నా తక్షణమే స్పందించి శుభ్రం చేయడం జరుగుతుందని పలువురు కాలనీవాసులు పేర్కొన్నారు.

# దళితబంధు నిధులు ఎక్కడ మంజూరు చేస్తారా లేదా

- ఆర్డర్ కాపీ జారీ చేసి మూడు నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు
- కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు హుజురాబాద్ దళితబంధు బాధితుల ధర్నా



**.కరీంనగర్, మే 12(నినాదం న్యూస్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పైలెట్ ప్రాజెక్ట్ హుజురాబాద్ నియోజకవర్గంలోని 18021 కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఖాతాలలో జమ చేయడం జరిగింది మెదటి విడత 5లక్షలు మంజూరు చేసారు రెండవ విడత ప్రక్రియ మొదలు పెట్టె సమయానికి శాసనసభ ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా నిలిపివేశారు ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారింది నూతన ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి నేటి వరకు దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమలు పోరాటాలు చేసి చివరికి జనవరి 27, 2025 నా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలనీ %ఎ% కార్పొరేషన్ ఈడి నుండి ఆర్డర్ కాపీ జారీ చేసారు జనవరి 29న ఏమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో మళ్ళీ మార్చి 8వ తేదీ వరకు బాధితులు ఇలాంటి కార్యక్రమలు చేయకుండా మార్చి 10 2025 న కరీంనగర్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమనికి వెళ్లి కలెక్టర్ కి వినతిపత్రం అందించడం జరిగింది తొందర్లోనే మెదలుపెడతాం అని కలెక్టర్ చెప్పిన నేటి వరకు దళితబంధు పై ఏలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ఈరోజు సుమారు 200మంది లబ్ధిదారులతో కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగడం జరిగింది అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఒక వరం రోజులలో దళితబంధు గ్రౌండింగ్ మొదలుపెట్టకపోతే 5200 కుటుంబాలతో హైదరాబాద్ సచివాలయం ముట్టిడికి సాధన సమితి లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నారు అని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, కొలుగురీ నరేష్ ఉదయ్ కుమార్, కోమల, సౌజన్య, సమ్మక్క, రజిత, కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన

# సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**.కరీంనగర్, మే 12(నినాదం న్యూస్):** నగరంలోని 11 వ డివిజన్ గౌతమ్ నగర్ లో సుడా నిధులు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న మరియు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నెల్లి నరేష్ స్థానిక ప్రజల కోరిక మేరకు ఈ పనులు చేపట్టడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. పద్మనగర్ బైపాస్ రోడ్డ కు సమీపంలో ఉన్న ఈకాలనీలో వర్షాకాలం వస్తే ముంపుకు గురై బురదమయంగా నడువలేకుండా తయారవు తుందని ఇండ్లలోకి నీరు చేరడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని మా దృష్టికి తీసుకు వచ్చారని వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించామని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్టల లింగన్న, వడ్లకొండ సంపత్, చంద్రయ్య, అంజయ్య, మున్నక్క, విజయ, డీఈ రాజేంద్ర ప్రసాద్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీకి మద్దతుగా ఎంప్లాయిస్ జేఏసీ సంఘీభావ ర్యాలీ

- ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్
- ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి



**.కరీంనగర్, మే 12(నినాదం న్యూస్):** తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీ కి మద్దతుగా జేఏసీ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మందితో భారీ సంఘీభావ ర్యాలీ కలెక్టరేట్ నుండి అమరవీరుల స్థూపం వరకు భారత్ మాతాకీ జై అనే నినాదాలతో మురళి నాయక్ అమర్ రహే అనే నినాదాలతో దద్దరిల్లుతూ,ర్యాలీ నిర్వహించడం జరిగింది దీనికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పత్రికా విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ, అమాయకులైన భారతీయ ప్రజలను పాకిస్తాన్ టెర్రరిస్టులు చంపివేయడం యావత్ భారత దేశ ప్రజలు కన్నీటి పర్యంత మయ్యారని వెంటనే స్పందించిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ, పాకిస్తాన్ టెర్రరిస్టులు పాకిస్తాన్లో వారు పాతాళ లోకంలో ఏ తొర్రలోజాక్కున్న వదిలి పెట్టేది లేదని అన్న మాట ప్రకారం 25 గంటల్లోనే ఆపరేషన్ సింధూరం ఏర్పాటు చేసి వారిని మట్టి కరిపించారని మన భారత దేశ ఆర్మీ పవర్ , సత్తాను చూపించారని భారత దేశఆర్మీ తలుచుకుంటే ప్రపంచ చిత్రపటంలో పాకిస్తాన్ చిత్రపటం లేకుండా చేయగల సత్తా దమ్ము ఉందని, మా భారతదేశంలో ఉన్న ప్రజలందరము భారత ప్రభుత్వానికి భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని అవసరమైతే ప్రత్యక్ష పోరాటంలో కూడా ముందుంటామన్నారు కార్యక్రమం అనంతరము అమరవీర స్తూపానికి అధికారులందరూ నివాళులర్పించడం జరిగింది ఇట్టి ర్యాలీ జిల్లా కలెక్టరేట్ నుండి అమరవీరుల స్థూపం వరకు జరిగిన భారీ సంఘీభావ ర్యాలీలో ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు, పెన్షనర్లు గెజిటెడ్ అధికారులు నాలుగో తరగతి ఉద్యోగులు డ్రైవర్లు మున్సిపల్ ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు డిఫెన్స్ విద్యార్థులు ఎన్ సి సి విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావ ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ జిల్లా అధికారులు లక్ష్మీ కిరణ్ ప్రఫుల్ దేశాయ్ సుప్రియ సరస్వతి రామకృష్ణ పవన్ కుమార్ శ్రీనివాస్ గౌడ్ జనార్ధన్ రావు ఏసిపి వెంకటస్వామి సర్కిల్ ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి కోటేశ్వరరావు కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి అసోసియేట్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగుల నరసింహ స్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మేందర్ సింగ్ కరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ రూరల్ అధ్యక్షులు వాస్తవిగౌడ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు నాగుల అనిల్ కుమార్ సునీత సుస్మితా సబితా లలిత మేరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగానే రేషన్ బియ్యం పంపిణీ

- కక్షపూరిత చర్యలు మానుకోవాలి
- కొడపాక రేషన్ డీలర్ దాట్ల వసంత



**.జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్):** వీణవంక మండలం కొండపాక గ్రామంలో పిడిఎఫ్ బియ్యం 1 తారీఖు నుండి 15వ తారీకు వరకు ప్రతి నెల రెగ్యులర్ గా గ్రామ ప్రజలకు అందిస్తున్నానని రేషన్ డీలర్ వసంత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని మిగతా గ్రామాలలో సరైన సమయంలో బియ్యం పంపిణీ చేసిన చేయకపోయినా కొండపాక గ్రామంలో ప్రతిసారి అందుబాటులో ఉంటూ బియ్యం ప్రజలకు అందజేసే కార్యక్రమంలో, కొండపాక గ్రామం ముందు వరుసలో ఉంటుందని ఆమె అన్నారు. కొంతమంది వ్యక్తులు తనపై బియ్యం పంపిణీ చేయడం లేదని దుష్ప్రచారం చేస్తూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 8 వ తేదీ నాడు పిడిఎఫ్ బియ్యం కొండపాక లో దిగుమతి అయ్యాయని, ఆరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు బియ్యం పంపిణీ చేశానని అన్నారు, అలాగే రేపటి రోజున మా బంధువుల పెళ్లి ఉన్నందున ఉండలేకపోతున్నా అని గ్రామస్తులకు తెలియజేసినది కూడా చెప్పారు, నిన్నటి రోజున మా సొంత కుటుంబంలో మా బంధువుల మ్యారేజ్ ఒకటి ఉంటే, ఆ మ్యారేజ్ కి వెళ్లి రావడం జరిగింది,అన్నారు. మళ్లీ 11 5 25న పొద్దున నుండి సాయంత్రం వరకు పిడిఎఫ్ బియ్యం అందించడం జరిగింది, అని మాట్లాడారు. ఒంటరి మహిళను అని చూడకుండా, కొంతమంది కావలసుకొని, నామీద అసత్యపు ప్రచారాలు చేస్తూ, ఆందోళనలోపు గురి చేస్తున్నారన్నారు. పిడిఎఫ్ బియ్యం మాకున్న సర్క్యులర్ ప్రకారం పోయవలసిన తేదీల్లో పంపిణీ చేయడం మా బాధ్యతగా, ప్రతి నెల అందిస్తున్నాం,అని వివరించారు. మొత్తం పంపిణీ లిస్ట్ కూడా ఇవ్వడం జరుగుతుంది, మీడియా ద్వారా అని మాట్లాడారు.గతంలో గాని, ఇప్పుడు గాని ,ఎవరు ఎలాంటి ఇబ్బంది పడలేదని, కొంతమంది మాత్రమే నామీద కక్షపూరితమైన, విషపు అసత్యపు ఆరోపణలు చేయడం జరుగుతుంది అని ఇది సరికాదని, హెచ్చరించారు. .నా మీద అసత్యపు ఆరోపణలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకునే విధంగా, వారిపై పరువు నష్ట ధావా కైనా వెళ్తానని ఒక్క ప్రకటన లో డీలర్ వసంత తెలియజేశారు.

# ఆకట్టుకున్న ఉమ్మడి జిల్లా చదరంగం పోటీలు



**.కరీంనగర్, మే 12(నినాదం న్యూస్):**కరీంనగర్ లోని జ్యోతి నగర్ జీనియస్ చెస్ అకాడమీ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ మరియు అండర్ 15 విభాగంలో నిర్వహించిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రమణ మూర్తి మాట్లాడుతూ, చదరంగంతో మేధాశక్తి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ, చదరంగం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అందుకే ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని , పాల్గొన్న గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వెంకట్ ,జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ అరుణ్ ఆర్బిటర్స్ రేవిక్ ,నితిన్ ,ప్రభుచంద్ర వరుణ్ ,అభిరామ్ , శ్రీ నిజ ,స్వాతి చదరంగం క్రీడాకారులు తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మను మించిన దైవం లేదు





- వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే వేడుకలు
- మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

**.జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్) :** తల్లిని మించిన దైవం లేదని అమ్మను పూజిస్తే ఆ భగవంతుడిని పూజించినట్లే అని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు స్వామి శెట్టి అఖిలాండం అన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మాతృమూర్తికి పాదపూజ నిర్వహించి ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అఖిలాండం నూక సంధ్యారాణి కోశాధికారి దోమకుంట్ల జ్యోతి మాట్లాడుతూ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పట్టణంలోని పలువురు మహిళలకు అపోలో డయాగ్నిక్ సెంటర్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన అపోలో డయాగ్నొస్టిక్ సెంటర్ యజమాని డాక్టర్ జడల శ్రీనివాస్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాతృ దినోత్సవం సందర్భంగా తల్లులకు పాద పూజ చేసి వారికి సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తల్లిని మించిన దైవం లేదని అలాంటి తల్లులకు సేవలు చేసే అదృష్టం కలగడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. అనంతరం మదర్స్ డే ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తు... యువత చిత్తు

- మీకు అండగా మేమున్నాం
- అపరిచిత వ్యక్తులు కనబడితే 100 కి కాల్ చేయండి
- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి



**.జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్) :** యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి బానిసలుగా మారి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ప్రజలకు సూచించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద ఆటో డ్రైవర్లు కార్మికులు మహిళలతో ఆయన మాట్లాడుతూ, మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని వారు ఏం చేస్తున్నారు? ఎక్కడ ఉంటున్నారు అనే అంశాలపై దృష్టి సారించి వారు సరైన మార్గంలో ఉన్నారా లేదా అని తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన వారి బంధువుల పైన ఉందని ఆయన తెలిపారు. నేటి యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మొదట్లో సరదాగా మారిన అలవాటు చివరికి దానికి బానిసగా మారుస్తుందని దానిని మొదట్లోనే అరికట్టి మీ పిల్లల భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత డబ్బులు లేక దొంగతనాలకు పాల్పడుతున్నారని అంతేకాకుండా దానికి బానిసై ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడా ఉన్నాయని సీఐ తెలిపారు. మీ గ్రామాల్లో కానీ పట్టణంలో కానీ అపరిచిత వ్యక్తులు కనబడితే వెంటనే 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా బయటకు వచ్చినప్పుడు విలువైన వస్తువులను కాపాడుకోవాలని అనుకొని సంఘటనలు జరిగితే భారీ నష్టం జరిగే అవకాశం ఉంటుందని దీనికి అప్రమత్తతే మార్గమని వారు సూచించారు. ఎస్సై శేఖర్ రెడ్డి తోపాటు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈఏపీ సెట్‌లో సత్తా చాటిన అయిత ఆర్యన్



**.జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన అయిత రాజ్ కుమార్ స్వప్న దంపతుల కుమారుడు ఆర్యన్ ఈ ఏపీ సెట్ లో 522 వ ర్యాంకు సాధించి తన సత్తాను చాటాడు. ఆదివారం విడుదలైన ఈ ఏపీ సెట్ ఫలితాలలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అయిత ఆర్యన్ మంచి ర్యాంకు సాధించి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాడు. ఈ సందర్భంగా ఆర్యన్ మాట్లాడుతూ, అమ్మ నాన్నల ఆశయాలను దృష్టిలో పెట్టుకుని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివానని వారి ఆశీర్వాదం తోనే 522వ ర్యాంకు సాధించానని తెలిపారు. ఆర్యన్ తల్లిదండ్రులు రాజ్ కుమార్ స్వప్న దంపతులు తమ సంతోషాన్ని వెలుబుస్తూ చిన్నప్పటినుండి చదువులో చురుకుగా ఉంటాడని మా ఆశయాలకు అనుగుణంగా ఆర్యన్ తన విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలవడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. 522 వ ర్యాంకు సాధించిన ఆర్యన్ ను పట్టణంలోని పలువురు ప్రముఖులు అభినందించారు.

# రాచపల్లిలో అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

- బోనాలతో భారీగా హాజరైన మహిళలు



**.జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ బోనాలు, జలభిషేకం వైభవంగా నిర్వహించారు.రాచపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం పోచమ్మ బోనాలు కార్యక్రమాన్ని గ్రామంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలను తయారు చేసుకొని నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ళు మధ్య ముత్యాలు చేస్తూ గ్రామంలోని అందరూ మహిళలు బోనాలను పోచమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఉత్సవ ప్రతిష్టను గ్రామస్తులందరూ పండగల జరుపుకోన్నారు. సోమవారం ఉత్సవాలలో భాగంగా సాంప్రదాయమైన దుస్తులను ధరించి బిందెలకు పూలమాలవేసి జలంతో నింపిన బిందెలను భక్తిశ్రద్ధలతో తీసుకొని వచ్చి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఆరెల్లి మోహన్, గౌడ సంఘం సభ్యులు ఆరెల్లి సదానందం గౌడ్,తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాల్లపెల్లి కుమార్ గౌడ్, మోత్కూరి గణేష్ గౌడ్,పంజాల రాములు గౌడ్,ఆరేల్లి సంపత్ గౌడ్,ఆరేల్లి సురేష్ గౌడ్, పాణి గౌడ్,తాల్లపెల్లి కుమార్ గౌడ్, శ్రీపతి మొగిలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్, తోపాటు గౌడ యువజన సంఘం నాయకులు, మహిళలు, గౌడ కులస్తులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా పై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి




**.జమ్మికుంట, మే 12 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం లోని మానేరు పరివాహక ప్రాంతం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవా ణా చేస్తున్న వారిపై కరీం నగర్ టాస్కోర్స్ పోలీసు లు మెరుపు దాడి చేసి ఆరు ట్రాక్టర్లను పట్టుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం. మానేరు పరివాహక ప్రాం తమైన వావిలాల విలాసాగర్ తనుగుల పోతిరెడ్డిపల్లి గ్రామాల నుండి ప్రతినిత్యం వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా జరుగు తుండగా విషయం తెలుసుకున్న కరీంనగర్ పోలీసులు సోమవారం ఉదయం మెరుపు దాడులు నిర్వహించి ఆర్ ట్రాక్టర్లను పట్టుకొని చేసిన కు తరలించినట్లు స్థానికులు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని ఈమధ్య ఇసుక ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాన్ని నడిపితే సీజ్ చేసి కోర్టుకు సరెండర్ చేస్తామని సీఐ హెచ్చరించారు.

### నిద్రపోయే ముందు

# కివీలు తింటే !

పండ్లు అనగానే అరటిపండ్లు, ఆపిల్స్, ద్రాక్ష ఇలాంటి పండ్ల గురించే ఎక్కువగా మాట్లాడుకుంటారు. కానీ, మనం ఎక్కువగా తీసుకోని పండ్లు మన ఆరోగ్యానికి ఎంతగానో హెల్ప్ చేస్తాయి. అలాంటివాటిలో కివీ ఒకటి. వీటిని తీసుకుంటే ఏయే లాభాలుంటాయో తెలుసుకోండి.

నిద్రపోయే ముందు రెండంటే రెండు కివీలు తింటే కొలెస్ట్రాల్, బరువు తగ్గడమే కాదు, ఇంకెన్నో సమస్యలు దూరమవుతాయట 2కివి పండ్లు అనగానే ఇది వరకటి రోజుల్లో ఎక్కడోచోట మాత్రమే దొరికేవి. కానీ, ప్రజెంట్ సూపర్ మార్కెట్స్, ఆన్ లైన్ ప్లాట్‌ఫామ్స్ ఇలా ఎక్కడైనా చాలా ఈజీగా దొరుకుతున్నాయి. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. మరీ ముఖ్యంగా రాత్రుళ్లు పడుకునేటప్పుడు తీసుకోవడం అది కూడా 4 వారాల పాటు తీసుకుంటే ఎక్కడలేనన్నీ లాభాలున్నాయని చెబుతున్నారు నిపుణులు. మరి ఆ లాభాలేంటి.. వాటిని మిస్ చేసుకోవద్దంటే ఏం చేయాలో తెలుసుకోండి.




**బ్లడ్ షుగర్**




అంతేకాదు, కివీ పండ్లలో లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీని వల్ల రక్తప్రవాహంలో నెమ్మదిగా చక్కెర విడుదలవుతుంది. ఈ కారణంగా రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్‌గా ఉంటాయి. వీటిని తినడం వల్ల స్వీట్ క్రేవింగ్స్ తగ్గి అతిగా తినడం వంటి సమస్యలు దూరమవుతాయి. ఆకలి తగ్గుతుంది.

**కొలెస్ట్రాల్**



కివీ పండ్లల కెరోటినాయిడ్ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. బాడీలో ఫ్యాట్ పెరిగితే చాలా సమస్యలు వస్తాయి. అయితే, ఈ పండ్లు తినడం వల్ల ఫ్యాట్ వల్ల వచ్చే సమస్యల్ని దూరం చేయొచ్చు. దీంతో పాటు ఇన్‌ఫ్లమేషన్‌ని కూడా తగ్గించొచ్చు.

**జీర్ణ సమస్యలు**



ముందుగా చెప్పుకున్నట్లుగా ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా జీర్ణ సమస్యలైన కడుపు నొప్పి, మలబద్ధకం, అసిడిటీ, గ్యాస్ సమస్యలు రావు. ఇందులో సోల్యూబుల్, ఇన్‌సోల్యూబుల్ ఫైబర్ జీర్ణ సమస్యల్ని దరిచేరనివ్వదు.

**బరువు తగ్గడం**




కివీ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీంతో ఎవరైతే కేలరీలు తగ్గించుకోవాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫ్రూట్. అంతేకాకుండా, దీనిలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండడం వల్ల చాలాసేపటి వరకూ కడుపు నిండుగా ఉంటుంది. దీంతో జంక్ ఫుడ్ తినరు. బరువు కూడా ఈజీగా తగ్గుతారు.

మిరాకిల్ స్లీప్ ఫ్రూట్

కొంతమంది హెల్త్ ఎక్స్‌పర్ట్స్ కివీని మిరాకిల్ స్లీప్ ఫ్రూట్ అని చెబుతుంటారు. ఎందుకంటే, వీటిలో నిద్రకి హెల్ప్ చేసే ఎన్నో గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా సెరోటోనిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లు తినడం వల్ల మానసిక స్థితి మెరుగ్గా మారి రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. అదే విధంగా, ఈ పండు తింటే నిద్రకి హెల్ప్ చేసే మెలటోనిన్ కూడా అందుతుంది. నిద్రలేమితో బాధపడేవారు వీటిని తినడం వల్ల నిద్ర నాణ్యత మెరుగ్గా మారుతుంది. హాయిగా నిద్రపోతారు. కివీలోని విటమిన్ సి, పాలీఫెనాల్స్, ఆక్సీకరణ ఒత్తిడి, వాపుని తగ్గించి నిద్రలేమి సమస్యల్ని దూరం చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల బ్రెయిన్ పనితీరు మెరుగ్గా ఉంటుంది.

# బ్లాక్ కాఫీలో ఇది కలిపి తాగితే చాలు..

### 15 రోజుల్లో బరువు....!



బ్లాక్ కాఫీ ఎంత ఆరోగ్యకరమైనప్పటికీ దాంతో పాటు నెయ్యి కలిపి తీసుకుంటే పదింతల ఆరోగ్యాన్ని పొందవచ్చు అంటున్నారు ఫిట్ నెస్ కోచ్ నితేశ్ సోని. పరగడుపున బ్లాక్ కాఫీ తాగే అలవాటున్న వాళ్లు ఓ చిన్న చిట్కా ఫాలో అయితే బరువు తగ్గడంతో పాటు ఫ్యాటీ లివర్, కాల్షియం సమస్యలూ తగ్గిపోతాయని చెబుతున్నారు.బ్లాక్ కాఫీలో ఒక పదార్థం కలిపి తాగితే చాలు, ఫిట్ నెస్ కోచ్ చెప్పిన చిట్కాతో 15 రోజుల్లో బరువు తగ్గుతారు

చాలా మందికి ఉదయం లేవగానే వేడి వేడి కాఫీ తాగందే రోజు మొదలు కాదు. బెడ్ కాఫీతోనే రోజుని మొదలు పెట్టే వాళ్లూ ఉన్నారు. రోజంతా కనీసం ఐదారు కప్పుల కాఫీ తాగకపోతే ఏదో వెలితిగా అనిపిస్తుంది. అయితే..ఇందులో కూడా రకరకాల కాఫీలు ఉంటాయి. కాస్తంత హెల్త్ కాన్షియస్ గా ఉంటే బ్లాక్ కాఫీ తీసుకోవడానికే ఇష్టపడతారు. అందులో కెఫైన్ తక్కువగా ఉంటుంది. గుండెకీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాస్త చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మంచిది అని బ్లాక్ కాఫీ తాగేస్తుంటారు.

ముఖ్యంగా ఫిట్ నెస్ కోసం చూస్తున్న వాళ్లు ఈ నియమాన్ని కచ్చితంగా పాటిస్తారు. అయితే..బ్లాక్ కాఫీ ఎంత ఆరోగ్యకరమైనప్పటికీ దాంతో పాటు నెయ్యి కలిపి తీసుకుంటే పదింతల ఆరోగ్యాన్ని పొందవచ్చు అంటున్నారు ఫిట్ నెస్ కోచ్ నితేశ్ సోని. పరగడుపున బ్లాక్ కాఫీ తాగే అలవాటున్న వాళ్లు ఓ చిన్న చిట్కా ఫాలో అయితే బరువు తగ్గడంతో పాటు ఫ్యాటీ లివర్, కాల్షియం సమస్యలూ తగ్గిపోతాయని చెబుతున్నారు. ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఈ ఘీ కాఫీ గురించి వివరించారు. ఎలా తయారు చేసుకోవాలి ఎన్ని రోజులు తాగాలన్నదీ చెప్పారు.

### మొటిమలు దూరం చేసే

# చియాసీడ్స్!



మనం ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని ఫుడ్స్ హెల్ప్ చేస్తాయి. అవే మన స్కిన్‌కేర్‌లో కూడా యాడ్ చేసే కొన్ని పదార్థాలు ఉన్నాయి. వీటితో చాలా లాభాలుంటాయి. అలాంటివాటిలో చియాసీడ్స్ కూడా ఒకటి.ఎండాకాలంలో చర్మాన్ని చల్లగా మార్చి మొటిమలు, ముడతల్ని దూరం చేసే చియాసీడ్స్, ఎలా వాడాలంటే ?చియాసీడ్స్.. బరువు తగ్గించడంలో ఇవి కీ రోల్ పోషిస్తాయి. అంతేకాదు, వీటిని వాడడం వల్ల స్కిన్ డీటాక్స్ అవుతాయి. ఈ చియా సీడ్స్‌లో ఎసెన్షియల్ న్యూట్రియెంట్స్, యాంటీ ఆక్సిడెంట్స్, హైడ్రేటింగ్ ప్రాపర్టీస్ గుణాలు ఉన్నాయి. ఇవి చర్మంలోని టాక్సిన్స్‌ని దూరం చేసి స్కిన్ గ్లో అయ్యేలా చేస్తాయి. వీటిని వాడడం వల్ల స్కిన్ ఎలా డీటాక్స్ అయి స్కిన్ హెల్దీగా ఎలా మారుతుందో తెలుసుకోండి.




**ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు**



చియా సీడ్స్‌లో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు ఉంటాయి. ఇవి స్కిన్‌ని డీటాక్సీఫై చేస్తాయి. ఈ చిన్న గింజల్లో పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్‌లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మాన్ని కాపాడతాయి. ఇవి స్కిన్ సెల్స్‌ని డ్యామేజ్ కాకుండా, ముందుగానే వచ్చే వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది. పొల్యూషన్, యూవీ కిరణాలు, సరిలేని డైట్ కారణంగా వచ్చే సమస్యల్ని చియా సీడ్స్ దూరం స్కిన్ తాజాగా కనిపించేలా చేస్తుంది. రెగ్యులర్‌గా చియా సీడ్స్‌ని తీసుకుంటే ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గి బాడీ నేచురల్‌గా డీటాక్స్ అయ్యేలా చేస్తుంది. దీంతో హెల్దీ, రేడియేంట్ స్కిన్ మీ సొంతమవుతుంది.

**ఇన్‌ఫ్లమేషన్ తగ్గేందుకు**



చియా సీడ్స్‌లో ప్లాంట్ బేస్డ్ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇందులో ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. ఇందులోని ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎరుపుదనం, ఇరిటేషన్, యాక్నే సమస్యల్ని తగ్గిస్తాయి. ఇన్‌ఫ్లమేషన్ కారణంగా స్కిన్ ప్రాబ్లమ్స్, ఎగ్జిమా, సోరియాసిస్, యాక్నే సమస్యలకి కారణమవుతుంది. అయితే, చియాసీడ్స్‌ని డైట్‌లో యాడ్ చేస్తే స్కిన్ సాఫ్ట్ అండ్ స్మూత్‌గా మారుతుంది. చియా సీడ్స్‌లో జింక్ ఉంటుంది. ఇది ఆయిల్ ప్రొడక్షన్‌ని రెగ్యులేట్ చేస్తుంది. దీని వల్ల ఎక్స్‌ట్రా సెబమ్‌ని కంట్రోల్ చేస్తుంది. దీంతో యాక్నే, బ్రేకౌట్స్, స్కార్స్‌ని తగ్గిస్తుంది. ఈ గింజల్లో విటమిన్ ఈ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల స్కిన్‌ని కాపాడుకోవచ్చు. స్కిన్ డ్యామేజ్ కాకుండా ఉంటుంది. దీనిని తీసుకోవ డం వల్ల నేచురల్ క్లెన్సర్‌లా పని చేస్తుంది.

**హైడ్రేట్‌గా ఉండేందుకు**

స్కిన్ హైడ్రేట్‌గా ఉంటే టాక్సిన్స్ ఈజీగా బయటికి వెళ్లిపోతాయి. దీని వల్ల స్కిన్ క్లియర్‌గా మారుతుంది. చియా సీడ్స్‌లో నీటిని అబ్జార్బ్ చేసే గుణం ఉంటుంది. వీటిని నీటిలో వేసి నానబెట్టినప్పుడు అవి జెల్‌లా మారతాయి. వీటిని తీసుకున్నప్పుడు స్కిన్ హైడ్రేషన్‌గా మారుతుంది. స్కిన్ కూడా ప్లంపీగా మారుతుంది. సాఫ్ట్ అండ్ డీటాక్స్ అవుతుంది. దీంతో పాటు చియా సీడ్స్ ఇన్ఫ్యూజ్డ్ స్కిన్ కేర్ ప్రోడక్ట్స్ మాయిశ్చర్‌ని లాక్ చేస్తుంది. దీని వల్ల డ్రైనెస్ తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ తగ్గుతుంది. చియా సీడ్స్‌ని తీసుకోవడం వల్ల గట్ హెల్త్ మెరుగ్గా మారుతుంది. ఇందులో డైటరీ ఫైబర్ ఉంటుంది. దీని వల్ల జీర్ణ శక్తి మెరుగ్గా మారుతుంది. దీని వల్ల టాక్సిన్స్ పెరగకుండా ఉంటాయి.



**చియా సీడ్స్ ఫేస్‌మాస్క్**

**చియా సీడ్స్ స్కిన్‌కి ఫేస్‌మాస్క్‌లా కూడా వాడొచ్చు. ?**

## కావాల్సిన పదార్థాలు

2 టేబుల్ స్పూన్స్ చియా సీడ్స్
1 టేబుల్ స్పూన్ తేనె
అరకప్పు పెరుగు
1 టీస్పూన్ నిమ్మరసం

తయారీ విధానం

చియా సీడ్స్‌ని నీటిలో వేసి 10 నిమిషాల పాటు ఉంచి జెల్లీలా అయ్యవరకూ ఉంచండి. ఇందులోనే తేనె, పెరుగు, నిమ్మరసం వేసి కలపాలి. దీనిని ముఖానికి రాసి 15 నిమిషాల పాటు ఉంచి తర్వాత క్లీన్ చేయాలి. దీనిని గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. దీంతో డెడ్ స్కిన్ సెల్స్ పోతాయి, పోర్స్ క్లీన్ అవుతాయి. స్కిన్ హైడ్రేట్ అవుతాయి. స్కిన్ తాజాగా మారుతుంది. డీటాక్సీఫై అవుతుంది.




NINADAM
MARKET

# 10 శాతానికిపైగా దూసుకెళ్లిన రిలయన్స్

**దిగ్గజ పారిశ్రామిక వేత్త, అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ.. క్యూ4లో మంచి లాభాల్ని నమోదు చేసింది. ఈ క్రమంలోనే ఇవాళ భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ఉండగా.. ఈ స్టాక్ కూడా దూసుకెళ్తోంది. ఇన్వెస్టర్లకు మంచి లాభాల్ని అందిస్తోంది. గతేడాది ఈ సంస్థ భారీ నష్టాల్ని ప్రకటించగా.. ఇప్పుడు లాభాల్లోకి మళ్లింది.**




భారతీయ స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం దూకుడు మీదున్నాయి. భారత్-పాకిస్థాన్ చర్చలకు తోడు.. అమెరికా- చైనా ట్రేడ్ డీల్ చేసుకోవడం మార్కెట్లకు కొత్త ఊపు తెచ్చింది. ఈ క్రమంలోనే ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపుతుండగా.. సూచీలు మంచి లాభాల్లో కదలాడుతున్నా యి. సెన్సెక్స్ 2500 పాయిం ట్లకుపైగా పెరగ్గా.. నిఫ్టీ చూస్తే 800 పాయింట్లకుపైగా లాభాల్లో ఉంది. దీంతో చాలా కంపెనీల షేర్లు సోమవారం సెషన్లో.. ఇన్వెస్టర్లకు మంచి లాభాలను అందిస్తున్నాయి. ఇక దిగ్గజ వ్యాపారవేత్త.. రిల యన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అం బానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు ఒక్కసారిగా 10 శాతానికిపైగా పెరిగాయి.ఈ కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరం, నాలుగో త్రైమాసిక ఫలితాల్లో లాభాలు నమోదు చేయడంతో పాటు, దాని అనుబంధ సంస్థ భారీ సోలార్ పవర్ ఆర్డర్‌ను దక్కించుకోవడమే దీనికి ప్రధాన కారణం. రిలయన్స్ పవర్ ఈ జనవరి-మార్చి త్రైమాసికంలో రూ. 126 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ. 397. 56 కోట్ల నష్టం వాటిల్లినప్పటికీ, ఈసారి వ్యయాలు గణనీయంగా తగ్గడంతో కంపెనీ లాభాల బాట పట్టింది. ఈ వార్తల నేపథ్యంలో సోమవా రం ఉదయం ట్రేడింగ్‌లో రిలయన్స్ పవర్ షేర్లు ఒక దశలో 13 శాతానికిపైగా పెరిగి రూ. 43.92 వద్ద గరిష్టాన్ని తాకాయి. ప్రస్తుతం 10 శాతానికిపైగా లాభంతో రూ. 42.78 వద్ద ఉంది.

## మహిళలకు సూపర్ గుడ్ న్యూస్..

### నేడు రూ.88వేలకు పడిపోయిన బంగారం ధరలు



మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటాము. ఇక అందులోనూ పెళ్లి సీజన్ వచ్చిందంటే గోల్డ్‌కి మరింత గిరాకీ పెరిగి కొనుగోలు కూడా పెరుగుతుంది. అయితే ఈ మధ్య కాలంలో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు నిరాశకు గురైతున్నారు. అయితే ఈ రోజు బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.90,450 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధరలపై రూ.1650 తగ్గి రూ.88,800 ఉంది. అలాగే నిన్న రూ.98,680 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధరలపై ఈ రోజు రూ.1800 తగ్గి రూ.96,880 గా ఉంది. ఇక ఇటు వెండి ధరలు రూ.2000 తగ్గి కిలో రూ. 1,09,000గా ఉంది.

**నేటి బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతంటే....**

22 క్యారెట్ల బంగారం ధర - రూ.88,800
24 క్యారెట్ల బంగారం ధర - రూ.96,880
నేటి బంగారం ధర విజయవాడలో ఎంతంటే
22 క్యారెట్ల బంగారం ధర %-% రూ.88,800
24 క్యారెట్ల బంగారం ధర %-% రూ.96,880

# భారత్-పాక్ కాల్పుల విరమణ.. స్టాక్ మార్కెట్లకు ఫుల్ జోష్



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గత వారం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూసిన సంగతి తెలిసిందే. శనివారం ఈ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దీంతో భారత్ స్టాక్ మార్కెట్లు పరుగులు పెడుతునా న్నయి. భారీ లాభాలను ఆర్జిస్తున్నాయి. అన్ని రంగాలూ లాభాల్లో కదలాడుతున్నాయి. సెన్సెక్స్ ఏకంగా 2000 పాయింట్లకు పైగా లాభంలో ఉంది. నిఫ్టీ కూడా అదే బాటలో నడుస్తోంది.గత శుక్రవారం ముగింపు (79, 454)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 800 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరిన్ని లాభాలను ఆర్జించింది. 2000 పాయింట్లకు పైగా లాభంలో కొనసాగుతోంది. ప్రస్తుతం ఉదయం 10:05 గంటల సమయంలో 2223 పాయింట్ల లాభంతో 81,678 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 694 పాయింట్ల లాభంతో 24, 702 వద్ద కొనసాగుతోంది. అమెరికా-చైనా మధ్య కూడా టారిఫ్ చర్చలు సానుకూలంగా ముగిసినట్టు వార్తలు వస్తుండడం కూడా మార్కెట్లకు కలిసి వస్తోంది.

సెన్సెక్స్‌లో హెచ్‌ఎఫ్‌సీఎల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎస్కార్ట్స్ కుబాటా, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. సన్‌ఫార్మా, దివీస్ ల్యాబ్స్, గ్లెన్‌మార్క్, సోలార్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1699 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 1566 పాయింట్ల లాభంతో ఉంది.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలి
- మంగళవారం,శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరణ
- ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా బోర్డులు ఏర్పాటు చేయాలి
- పారిశుధ్య నిర్వహణ పై సంబంధిత అధికారులతో అవగాహన



.పెద్దపల్లి, మే 12 (నినాదం న్యూస్): పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాల యంలో పారిశుద్ధ్య నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెద్దపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను భాగ స్వామ్యం చేయాలని అన్నారు. తడిచెత్త, పొడిచెత్త ప్రజలు వేరువేరుగా సేకరించి మున్సిపల్ వాహ నాలకు అందించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వార్డు పరిధిలో చెత్త అధికంగా ఉండే ప్రాంతాలు,లోతట్టు ప్రాంతాలు, డ్రెయిన్ సమస్యల పై వార్డు అధికారులకు పూర్తి పట్టు ఉండాలని అన్నారు.వార్డు అధికారులు ప్రతిరోజు ఉదయం ఫీల్డ్ లో అందుబాటులో ఉండి చెత్త సేకరణ,డంపింగ్ యార్డ్ తరలింపు వంటి అంశాలను పరిశీలించాలని, ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేయడం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలో కూడా తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు.పట్టణంలో ఎక్కడా డ్రెయిన్ లలో ప్లాస్టిక్ బాటిల్స్,చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. డ్రెయిన్ లలో నీటి ప్రవాహకం ఆటంకం ఉండకుం డా చూసుకోవాలని అన్నారు.పారిశుధ్య వాహనాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి పట్టణ పరిధిలో ఇక నుంచి మంగళవారం శుక్రవారం మాత్రమే పొడి చెత్త సేకరించడం జరుగుతుందని,మిగిలిన రోజులలో తడి చెత్త సేకరిస్తామని,ప్రజలు దీనిని గమనిం చాలని,వేరు వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అం దించాలని కలెక్టర్ తెలిపారు.పారిశుధ్య నిర్వహణలో సహకరించే ప్రజలకు అవార్డులు అందిస్తామని అన్నారు.ప్రతివారం వార్డు అధికారులు వారి పరిధి లో తడి చెత్త,పొడి చెత్త వేర్వేరు చేసి అందిస్తున్న ఇండ్లను ఎంపిక చేసుకుని వారికి బహుమతులు అందించి సన్మానించాలని, మున్సి పాలిటీ సహకరి స్తున్న ఇండ్లకు స్వచ్ఛ హౌస్ స్టిక్కరింగ్ అంటించాలని కలెక్టర్ తెలిపారు.ఒక వార్డులో స్వచ్ఛ హౌస్ ఎన్ని ఉన్నాయనే దాని పై వార్డు అధికారుల పని తీరు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఒక రోజులోనే మార్పు సాధ్యం కాదని,నిర్విరామంగా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి కూడా మార్పు సాధ్యమవుతుందని,రెగ్యులర్ గా ప్రజలను ఫాలో అప్ చేయాలని అన్నారు.పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు,చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. ఖాళీ స్థలాలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని,అక్కడ చెత్త వేయవద్దని బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా పారిశుధ్య నిర్వహణ పై ప్రజల నుంచి మున్సిపాలిటీకి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలే ప్రగతికి బాటలు

## - మండల విద్యాధికారి ప్రభాకర్



.ధర్మారం మే 12 (నినాదం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలో ప్రగతికి బా టలని ఈ సంవత్సరం విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలే అందుకు తార్కానమని మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. ఈరోజు ధర్మారం ఉన్నత పాఠశాలలో కొలుములు దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 98 శాతం ఎస్ఎస్సి ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలు ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మండల వ్యాప్తంగా 36 మంది 500 పైగా మార్కులు సాధించటం గర్వకారణం అని, అలాగే నాణ్యతతో కూడిన విద్యను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందించడం వల్లనే విద్యార్థులు ఈ విధంగా మార్కులు సాధించారని అన్నారు. మండల పరిధిలో నలుగురు విద్యార్థులకు క్యాష్ ప్రైస్ కొలుములదామోదర్ యాదవ్ (ఎన్నారై ) అందించారు వారి తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులకు కూడా శాలువాలతో సన్మానించారు. తర్వాత విజయానికి సంకేతంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పత్తిపాక ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇరవేణి రాజకుమార్ కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, రామన్న సత్యం వసంత మాలతి విటల్ అరుణ నాగరాజు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



.మంచిర్యాల ప్రతినిధి, మే 12 (నినాదం న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన కాసిపాక లక్ష్మి తన పేరు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉందని, తాను ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం రాజీవ్నగర్కు చెందిన బొడ్డు భీమన్న తాను ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపట్టానని, బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం పాతమామిడిపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి సత్తయ్య తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉ oదని, ఆయన మరణానంతరం కొందరు అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇట్టి భూమిని తన తల్లి పేరిట పట్టా మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట, ముల్కల్ల, వేంపల్లి గ్రామాల ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తాము గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నామని, ఈ గ్రామాలు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం అయినందున తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన చల్ల రాజు తాను రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూమి నుండి కొంత భాగం గొల్లవాగు కాలువలో పోయిందని, ఇట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెద్దపల్లి వార్డుకు చెందిన కుసనపల్లి అన్నపూర్ణ తాను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దరఖాస్తు చేసుకున్నానని, కూలీ పని చేసే తన భర్తకు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నట్లుగా చూపించడం జరిగిందని, ఈ విషయమై తనకు న్యాయం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్సెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాలెం భాగ్యలక్ష్మి తమ మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో గతంలో ఉన్న పిల్ల కాలువను కొందరు రైతులు పూడ్చి వేసి భూమి సాగు చేస్తున్నారని, ఉపాధి హామీ పథకం ద్వారా ఈ కాలువను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూరు మండలం వెంకాయిపల్లి గ్రామానికి చెందిన దాగం లక్ష్మి తన మామ పేరిట గ్రామ శివారులో ఉన్న భూమిలో తాము 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని, వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి నూతన పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని గద్దెరాగడి ప్రాంతవాసులు తమ కాలనీలో రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు నిర్మించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన ఇందూరి పవన్సాయి తనకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రుణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల ను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు పట్టివేత

.మంచిర్యాల ప్రతినిధి, మే 12, (నినాదం న్యూస్) శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఉపరితల గనిలో బోర్ మోటార్ కాపర్ కేబుల్ ని దొంగిలించేందుకు వచ్చిన దొంగలను ఎంటిఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు.ఇందారం ఉపరితల గని చెక్ పోస్ట్ కు సమీపంలో గల 350 హెచ్పి బోర్ మోటార్ గత 5 రోజుల క్రితం పాడవడంతో బోర్ లో నుండి మోటర్ ని బయటకు తీశారు.బోర్ మోటార్ తో పాటు దానికి ఎస్డిఎల్ కాపర్ కేబుల్ ఉండడంతో దానిపై దొంగల కన్ను పడింది.ఎలాగైనా కాపర్ కేబుల్ ని దొంగిలించాలనే గత మూడు రోజుల నుండి దొంగలు రెక్కి నిర్వహిస్తున్నారు.దొంగలు రెక్కీ నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి ఎంటీఎఫ్ సిబ్బంది ఐన జమ్మేదార్ నాగమల్లేశ్వరరావు, బట్టు వెంకటేష్,ఒడ్డే తిరుపతి లతో ప్రత్యేకంగా నిఘా పెట్టించడం జరిగింది. ఆదివారం మూడవ షిఫ్ట్ లో ముగ్గురు దొంగలు పులి భరద్వాజ్,బడుగు శ్రీకాంత్, సొత్కు మల్లేష్ లు బోర్ మోటర్ కాపర్ కేబుల్ దగ్గరికి చేరుకోగానే అక్కడే సమీపంలో ఉన్న ఎంటిఎఫ్ సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు.దొంగలు చెట్లపొదల్లో దాచిన బైక్ ని కూడా స్వాధీనం చేసుకున్నారు.గతంలో కూడా నిందితులు స్క్రాప్,కాపర్ ను దొంగిలించినట్లు సమాచారం ఇచ్చారు.రాత్రి వేళలో అప్రమత్తంగా ఉండి దొంగలను పట్టుకున్న ఎంటిఎఫ్ సిబ్బందిని ఏరి యా జిఎం ఎం శ్రీనివాస్,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి లు అభినందించారు.జూనియర్ ఇన్స్పెక్టర్ సిర్ర రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జైపూర్ ఎస్ఐ తెలిపారు.



# జైపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

## -ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి సెంటర్లను క్లోజ్ చేయాలి



.చెన్నూర్ మే 12 (నినాదం న్యూస్): జైపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పర్యటించారు. సోమవారం వివిధ శాఖల అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, ఇందారంలో సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు. శెట్టిపల్లి, నర్సింగాపూర్, కుం దారం, వేలాల,కిష్టాపూర్, పౌనూర్,శివారం అన్ని ఏజెన్సీల ప్యాడి సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే మినులకు తరలించాలని సూచించారు.అమాలి కూలీలు మూడు షిఫ్టులుగా పని చేయాలని తెలిపారు. హమాలి కొరత ఉంటే బయటి ప్రాంతం నుండి కూలీల ఏర్పాట్లు చేసుకోవాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. పాడి సెంటర్లలో ఈనెల 20 వరకు ధాన్యం కొనుగోలు పనులు పూర్తి చేసి త్వరగా సెంటర్లను క్లోజ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వనజా రెడ్డి, విద్యుత్ ఏ ఈ మనోహర్, ఆర్ ఐ తిరుపతి, ఏపీఎం రాజ్ కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఐకెపి సీసీలు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు

- అదనపు కలెక్టర్ డి.వేణు
- ప్రతి రోజు 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



పెద్దపల్లి, మే12(నినాదం):
.నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పెద్ద కల్వల, ములసాల గ్రామాల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు,గన్ని బ్యాగులు,కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి 438 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 304 కోట్ల చెల్లింపులు చేయడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మే 17లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు



.పెద్దపల్లి, మే 12(నినాదం న్యూస్): మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అర్హత ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్కులు,ఐటిఐ డ్రాఫ్ట్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5,000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 2,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

.పెద్దపల్లి, మే12(నినాదం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల జీవితాలను త్యాగం చేస్తేనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఉద్యమకారులు మాట్లాడుతూ జూన్ 2న ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని,రాష్ట్రం వస్తే ప్రజల బతుకులు మారుతాయని, వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి సలం మరియు పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద , మధ్యతరగతి ఉద్యమకారులు ఉన్నారని, రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్రంలోని మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎంపీలు , ప్రజాప్రతినిధులు అందరు ఉద్యమకారుల సంక్షేమం కోసం ఆలోచించాలని ఆ వినతి లో విజ్ఞప్తి చేశారు.జిల్లా ఉద్యమకారులు నూనె రాజేశం, చంద్రకళ,బత్తుల శంకర్,కాల్వల తిరుపతి,దామ సదయ్య,నూనె మల్లీశ్వరి ,డొంకన రవీందర్ , కంకటి శ్రీనివాస్ ,మంద భాస్కర్ రామస్వామి పాల్గొన్నారు...

# ముదిరాజులంతా ఐక్యమై హక్కుల సాధనకోసం కృషి చేయాలి



.సుల్తానాబాద్, మే 12(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజులం తా ఐక్యంగా ఉండి మన యొక్క హక్కుల సాధన కై కలిసికట్టుగా అందరూ కృషి చేయాలని ముది రాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముది రాజ్ అన్నారు.సోమవారం సుల్తానాబాద్ మున్సి పల్ పరిధి పూసాల ముదిరాజ్ సంఘం భవనం, పెద్దమ్మ దేవాలయం, ముదిరాజ్ కార్పొరేషన్ చై ర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ ప్రభుత్వ హైకోర్టు న్యాయవాది డివిల్ పాండు,యూనివర్సి టీ నాయకులు అల్లుడు జగన్ ముదిరాజ్, ఉస్మా నియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు బొక్క శ్రీనివాస్ ముదిరాజ్,లు సందర్శించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం వైస్ ప్రెసిడెంట్చొప్పరిశ్రీనివాస్,ఆధ్వర్యం లో వారికి స్వాగతం పలికి అనంతరం శాలువుల తో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కా ర్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మా ట్లాడుతూ గతంలో చాలా ప్రభుత్వాలు వచ్చా యి కానీ ఏనాడు ముదిరాజు లను పట్టించుకున్న పా పాన పోలేదని అన్నారు. తెలుగుదేశం,కాంగ్రెస్, బి ఆర్ఎస్, ముదిరాజులను బిసి ఏ నుండి బీసీఏ కు మార్చుటకై వాగ్దానంచేసిమరిచారని అన్నారు. నే డు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన కూడ ఇప్పటివరకు అమలు చేయలేదని,మన జా తికి రావలసిన హక్కులు కచ్చితంగా వస్తాయని దాని కోసం ముదిరాజులంతా ఏకతాటిపై రావాలని అ న్నారు.ఇతర సంఘాల మాదిరిగానే మన సంఘం కూడా ఐక్యమత్యంగా ఉండి మన హక్కులను సా ధించుకోవాలని అన్నారు.అనంతరం మాజీ ప్రభు త్వ హైకోర్టు న్యాయవాది డివిల్ పాండు మాట్లా డుతూ మత్స్యకారుల కేసులపై హైకోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు వాదించేందుకు లాయర్ గా త నకు అవకాశాలు వచ్చాయని, రెండు వేల తొమ్మి ది సంవత్సరంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన జీవో, జీవో నెంబర్ పదిహేను ప్రకారం ముదిరాజు లను బిసి-డి నుం డి బీసీ-ఏ కు మార్చుటకు ఎంతో కృషిచేసినప్ప టికీ మన జాతిపై కుట్రతో కొందరు కావాలని ఉ న్నదా న్యాయస్థానంలో కేసు వేశారని తెలిపారు. గుర్రాల మల్లేశం మాట్లాడు తూ పూసాల గ్రామంలో ఐదు వందల ముదిరాజ్ కుటుంబాలు, రెండు వేల జనాభా కలిగి ఉన్న ము దిరాజ్ సంఘం కళ్యాణ మండపమునకు అసం పూర్తిగా నిధులు సరిపడకపోవడంతో నిలిచిపోయిన పనులకు నిర్మాణం చేపట్టుటకు కార్పొరేషన్ నుండి నిధులు ఇప్పించగలరని కోరారు.మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, మ త్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, కార్యదర్శి కంకణాల సతీష్ పాల్గొన్నారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



.పెద్దపల్లి,మే12(నినాదం న్యూస్): అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడికి బోరు వితరణ

## -తన సొంత ఖర్చుతో బోరు వేయించిన మాజీ సర్పంచ్

## -ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



.గోదావరిఖని మే 12 (నినాదం న్యూస్) : పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలం పొట్యాల గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి గుడికి ఒక బోరు కావాలని ముదిరాజులు పొట్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్ ని అడగగా వారు సానుకూలంగా స్పందించి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మాజీ జెడ్పిటిసి అయోధ్య సింగ్ వారి దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశానుసారం తన సొంత ఖర్చులతో సుమారు 40 వేయిలు వెచ్చించి సోమవారం బోరు వేయించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్ హాజరై ముదిరాజు కులస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి బోరు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జవాన్ల సేవలు మరవలేనివి

## -మాజీ సర్పంచ్ ఐల రమేష్

## -మురళి నాయక్‌కు సుల్తానాబాద్ వాకర్స్ ఘన నివాళులు



. సుల్తానాబాద్, మే 12(నినాదం న్యూస్): దేశ రక్షణ కోసం జవాన్ల సేవలు మరవలేనిదని సుల్తా నాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ అయిల రమేష్ అన్నారు. సోమవారం సుల్తానా బాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉగ్రవాదులతో పోరాడి అసువులు బాసిన వీర జ వాన్ మురళి నాయక్ కు వాకర్స్ఆధ్వర్యం లో ని వాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని వాకర్స్ అందరు కలిసి భగవంతుని ప్రార్థిం చారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సాను భూ తి తెలిపారు .ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ మాట్లాడుతూ పాక్ ఉగ్రవా దుల తో పోరాడుతూ, దేశ రక్షణకు సేవలందించి న ఏపీకి చెందిన అగ్ని వీర్ మురళి నాయక్ మృతి చెందడం బాధాకరమన్నారు , దేశం కోసం ప్రతి పౌరుడు సైనికుల పని చేయాలన్నారు, పాక్ ఉగ్ర వాదులను ఎదుర్కోవడంలో దేశ రక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు, ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ , కొమురవెల్లి భాస్కర్ , చొప్పరి సుమన్ పలువురు ఉన్నారు.

## ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు

- నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసిన మంత్రి సీతక్క



**మంగపేట, మే12 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క ) అన్నారు. తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. సోమవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శనగకుంట గ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి యద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరతగతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చొరవ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ చీమలపాటి మహేందర్ జీ, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ బి. భద్రు, ఇంచార్జ్ ఎంపీఓ కే.కిషోర్ కుమార్, నర్సింహసాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పోరిక రూప్ సింగ్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

- 9 వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, మే12(నినాదం న్యూస్) :** నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉండి, ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన సహాయం అందజేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మంత్రి, తిరుమలాయ పాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసారు. తిరుమలాయపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని 64 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను, 57 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మొత్తం 18 లక్షల 65 రూపాయల విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల కష్టాలలో పాలు పంచుకోవాలని కళ్యాణలక్ష్మితో పాటు, ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద గడచిన సంవత్సర కాలంలో 1056 కోట్లు విడుదల చేసిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మే నెలాఖరు వరకు అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతామని, నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 వేల మందికి చేయూత నిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం గోపాయిగూడెంలో ఎస్.డి.ఎఫ్. నిధులు 13.50 లక్షలతో నిర్మించనున్న మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, తరుగు పేరిట కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మేడిదపల్లి గ్రామం ఎస్.సి. కాలనీలో 16 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, తిమ్మక్కపేటలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, ఎర్రగడ్డ ఎస్.సి. కాలనీలో 30 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం ఎంపిడివో ఎస్కె. సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యపు శిశువులకు అండగా ఊయల

- క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ప్రారంబించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 12(నినాదం న్యూస్) :** అప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ష్యంగా రోడ్లపై, కొత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం ఎంసీహెచ్ లో, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా, శిశు, సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయ లను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారని అన్నారు. ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని, ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించిన ప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాల నుకునేవారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. శిశువులను రోడ్ల పైన, చెత్తకుప్పల పైన వదిలేయడం వల్ల మరణించే అవకాశం ఉందని, ఎంతోమంది పిల్లలు లేని దంపతులు దత్తత కోసం ఆశ్రయిస్తున్నారని తెలిపారు. వదిలి వేసిన శిశువులను చట్టప్రకారం దత్తత ఇస్తారని వివ రించారు. ఆపదలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. త్వరలో జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బస్టాండ్ లో రైల్వేస్టేషన్లలోనూ ఊయల ప్రారంభిస్తామని వివరిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ పాల్గొన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఊయలను డీఎంహెచ్వో వెంకటరమణ, డీడబ్ల్యుఓ సరస్వతి ప్రారంభించారు.

NINADAM CINEMA

## నాగార్జునతో ఛాన్స్ మిస్ చేసుకున్న కాజల్




టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.

## ఎన్టీఆర్ -నీల్ సినిమాలో శ్రద్ధా కపూర్



పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు బాలీవుడ్‌తో పాటు ఇటు సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ సినిమాతో భారీ హిట్ అందు కుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగు తుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు చెబుతున్నారు.

## నందమూరి కుటుంబంలో మరో తారకరామారావు



నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ ఇవ్వబో తున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శు భాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.

## బెంజ్ సినిమాలో ప్రియామోహన్



లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు ప్రజెంటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు. తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబో తున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

## పాన్ ఇండియా పేరుతో వంచన

**- అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు**



తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ ÷-టస్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1శాతం మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువ కలెక్షన్ల కోసం ఎక్కువ సినిమాలు తీయడం వల్ల సినిమా నిర్మాణ నాణ్యత దెబ్బతింటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741